

ఆంధ్రసచిత్రవారపత్రిక


బుల్లెమ్మ బుల్లోడు

ఉత్తరాలు

కథలు

కుమారి పద్మజావాణి రచించిన 'కళ్లల్లో పెళ్లి పందిరి' కథ అత్యంత ఆనందదాయకముగా వున్నది. వాసు, హిమ బిందు పాత్ర పోషణలు సరిగా వున్నవి పురుషునికి స్త్రీయొక్క అండ యెంతైనా అవసరమే.

ముఖచిత్రంపై క్రీస్తు జననం బొమ్మ చాలా యింపుగా వున్నది.

సుధాకర్‌గుప్త (గుంటకల్)

* * *

31—12—1971 తేదీ పత్రికలో సి. పద్మజావాణి గారి 'కళ్ళల్లో పెళ్ళిపందిరి' కథలో శ్రీనివాసు 20 ఏళ్ళ వాడనియు, అతను ఫైనలియరు ఇంజనీరింగు చదువుచున్నాడనియు వ్రాసినారు కాని ఇంజనీరింగు ఫైనలియరుకు వచ్చేటప్పటికి ప్రతి విద్యార్థికి కనీసము 22 సంవత్సరములైన నిండవలెను. కాని ఎట్టి పరిస్థితులలోను 20 సంవత్సరములకు ఇంజనీరింగు ఫైనలియరులోనికి రావటానికి ఆస్కారము లేదని నా అభిప్రాయము. ఇటువంటి చిన్న పొరపాట్లను రచయితలు గమనించడం ముఖ్యమని నా మనవి.

వాదెళ్ళశేషగిరిరావు, (బలిమెలడాం)

ముఖచిత్రం

మళ్ళీమళ్ళీ చూడాలని ఆశ పుట్టించే ఆకర్షణీయమైన ముఖచిత్రంతో వెలువడిన 7—1—72 పత్రిక యికముందు కూడా అలాగే అందగలదని ఆశిస్తూ............

సైమన్, (మ్యాడిలీ)

థాంక్స్

జై జవాన్ అందించిన జయదేవ్ గారికి మా థ్యాంక్స్.

—జ్యోతిఆనంద్, రాప్‌కుమార్ (ద్రోణాచలం)

వ్యాసాలు

7—1—72 పత్రికలో బంగ్లా విముక్తి పోరాటంలో అతిరథులు మహారథులను గురించి బాగుగానే వ్రాసినారు. జనరల్ మానెక్‌షాను గురించి వ్రాస్తూ ఆయన 1914 లో జన్మించినారని వ్రాసినారు. కాని మొదటి ప్రపంచ యుద్ధంలో చాలా ఉత్సాహవంతమైన పాత్ర తీసుకున్నారని వ్రాయుట చాలా హాస్యాస్పదముగా వున్నది.

కుమార్, రావు, రాజు, మూర్తి, గోపి, స్వామి, రంగా (బెల్‌గాం.)

* రెండవ ప్రపంచయుద్ధంగా గమనించ గోర్తాము. —సం॥

* * *

17—12—71 తేదీ సంచిక ఉత్తరాల శీర్షికలో శ్రీ గుండారపు ప్రభాకరరావుగారి ఉత్తరం చదివాను. ఆయన వ్రాసింది ఎంతో సమంజసంగా వుంది.! మన ప్రభుత్వం ఎంతసేపు మధ్యతరగతి కుటుంబాల జీవితాలతోనే ఆటలాడుకుంటుంది. జీవితానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల ధరలే మిన్ను ముట్టుతుంటే యింకా యీ అదనపు పన్నుల భారానికి పేద వాళ్ళు ఏం చేయగలరు? లక్షలకు లక్షలు పన్ను కట్టాల్సిన మరానా పెద్ద మనుషులపై సరైన చర్య తీసుకోవడముటుంచి, వారికి రకరకాల బిరుదులు ప్రదానంచేసి గౌరవిస్తున్నారు! అయితే ప్రస్తుతం మనం అత్యవసర పరిస్థితులలో వున్నాము! ఇప్పుడు మనలో మనం దెబ్బపొడుచుకోవడం కాదు! ఏదేలా వున్నా ప్రస్తుతం అందరం ఒక్కటే? మన ప్రభుత్వం లోపమున్నా ప్రస్తుతం మన చేయూత ముఖ్యం! అవన్నులు బకాయిలున్న వారు యిలాంటి తరుణంలోనైనా జమకడితే కొంత సంతోషం.

—కె. పురుషోత్తం పాత్రో, (విశాఖపట్నం)

సినిమా

31—12—71 నాటి ఆంధ్ర సచిత్రవారపత్రిక 'సినిమా'లో జానకికి 'ఉత్తమ గాయని'గా మూడు అవార్డులు లభించాయని తెలిపినందుకు సంతోషిస్తున్నాను. ఎస్. జానకి అనగానే 'స్వీట్ జానకి' అని అనిపించే గాయని ఆమె ముచ్చటగా మూడు అవార్డులు ఒకరికే, ఒకేసారి రావడం ఒక రికార్డేమో.

ఎ. బి. ఆర్. ప్రసాద్‌రెడ్డి, (నెల్లూరు)

* * *

24—12—71 పత్రికలో సినిమా విలేఖరి శ్రీ శ్రీనివాస్ 'తెరవెనుక బంగ్లాదేశ్' శీర్షిక క్రింద తెలియజేసిన ప్రఖ్యాత ఆంధ్ర కళాకారుల అభిప్రాయాలు 'ఎవరైన సహాయం చెయ్యమంటే, ఎవరైనా పూనుకుంటే సహాయం చేస్తాము.' వారి అభిమానులను నిస్పృహపరుస్తున్నవి. వారు కళాసేవ ఎవరు చేయమంటే చేస్తున్నారు? అలాగే దేశసేవ ఎవరు చేయమన నవసరం లేదనుకొంటాను.

ఎంతోమంది ఉద్యోగులు సంస్థలు విరాళాలు ప్రకటిస్తున్న సమయంలో ఆర్థికంగా ఉత్సాహవంతమైన సినిమా పరిశ్రమలోని ముఖ్యులు ఈ విధమైన ప్రకటనలు చెయ్యటంకంటె వారి ఉత్సాహము కొద్ది విరాళాలు ప్రకటిస్తే ఎంతో సంతోషిస్తాము. —జి వి. నాయుడు, (కడప)

అవార్డులు

ఉత్తమదర్శకుడు — ప్రేక్షకులకు అర్థంకాకుండా సినిమాలు తీసేవాడు.

ఉత్తమనటి.— తెరనిండుగా వుండే వ్యక్తి.


ఉత్తమనటుడు — తేలిక పాత్రల్ని బరువుగా నటించువాడు.

ఉత్తమ రచయిత— అనువాదకుడు.

ఉత్తమ సంగీత దర్శకుడు— కాపీకొట్టి పేరు కొట్టేవాడు.

నిమ్మగడ్డ ఉదయ భాస్కర దుర్గాభవానీ ప్రసాద్, (న్యూయార్క్)

ప్రస్తుతం మకాం: తైవాన్.



శ్రీవిశట్ & సేలం రాజ్‌కుమార్ ఫిలింస్ సమర్పించు
సత్యా మూవీస్ వారి
రిక్షా రాముడు
ఈస్ట్‌మన్ కలర్
అన్నపూర్ణా ఫిలింస్
దర్శకత్వం: M. కృష్ణన్
నిర్మాతలు: M.C.K. గోపాల్‌స్వామి. B. విఠలాచార్య
ANNA PURNA

ఉత్తరాలు

వ్యాసాలు

వెంకటరమణగారి వ్యాసం చదివినతరవాత వ్రాయాలనిపించలేని ఉత్తరం, రామచంద్రరాజా మొదలైన వారు పడుతున్న అవస్థలు చూచి వ్రాయాలనిపించింది. మన తెలుగు భాషతో ఆంగ్ల భాషలోని పదాలు విరివిగా వాడబడినంతమాత్రాన మన భాష అంతరించిపోదు. అదికాక ఇతర భాషలలోని పదాలు ఎన్ని మన తెలుగులో చేరుతాయో అంతగా మన భాష అభివృద్ధి నొందుతుంది. అలా చేరినంత మాత్రాన మన భాష అంతరించిపోతుంది అనుకొంటే అది ఎప్పుడో నన్నయ్య కాలంలోనే పోయేది. అప్పుడు అభివృద్ధి నొందిన, బహుళ ప్రచారంలో ఉన్న సంస్కృత భాషలోని పదాలు నన్నయ విరివిగా వాడడం మనకు తెలుసు. అలాగే ఇప్పటి కవులు ఆంగ్ల బాషాపదాలు వాడుతున్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అనిపించుకొన్న కృష్ణదేవరాయలనాటి తెలుగు ఎంతో మార్పు చెందింది. అలా ఒక భాష మార్పు చెందడం సహజమే. పందొమ్మిదవ శతాబ్దం ఆంగ్ల బాషకు నేటి ఆంగ్ల భాషకు ఎంతో తేడా యుంది. ఆంగ్ల భాష కూడ ఒకప్పుడు ఇటువంటి స్థితే అనుభవించింది. తమ భాషలోని ఫ్రెంచి పదాలను చూచి వారు, మనలాగ, తమ భాష అంతరించి పోతుందని దిగులు పడలేదు.

అసలు స్వచ్ఛమైన తెలుగు ఎక్కడుంది? ఉర్దూ కలిసిన హైదరాబాదు వైపుందా? తమిళం కలిసిన మద్రాసు వైపుందా? కన్నడ కలిసిన బెంగళూరు వైపుందా? తెలంగాణాలోని తెలుగు, ఆంధ్రలోని తెలుగు, కోస్తా ప్రాంతంలోని తెలుగు ఒక లాగున్నాయా?

ఇంతకీ నేను చెప్పేదేమంటే ఒక భాష మీద ఇంకో భాష ప్రభావం ఉండడం సహజమే ఇంత మాత్రానికే ఆభాష అంతరించి పోతుందనుకోవడం వట్టి భ్రమ!

—గోనబావి. ఆర్. రాజారావు, (ఆదోని)

*　*　*

'కళారంగములో మార్కెటింగు సమస్య—' శ్రీ క్రొటగడ్డ వరపయ్యగారి వ్యాసము చదివాను. తరువాత దీనిని గూర్చి నే చెప్పదలచుకున్న యీ రెండు ముక్కలు రచయిత గారి దృష్టికి తీసుకరాగోరుతున్నాను.

అత్యున్నతమైన సమస్యను ఎన్నుకుని నామకరణం చేశారు. కాని దానికి ఏ మాత్రము యీ వ్యాసము ద్వారా పరిష్కార మార్గము చూపలేకపోయారు. పైగా అమెరికాలో చిత్రనిర్మాతలు సినిమా సెట్లకు పుస్తకాలు వాడి, పుస్తక విక్రేతలకు సహాయపడినట్లు వ్రాశారు. కాని అవి ఏ విధంగా వుపయోగపడ్డాయో చెప్పలేదు. తరువాత క్లబ్బులవాళ్ళు, హోటళ్ళవారు బహుమతులిచ్చి పోత్సహించాలన్నారు. వ్యాపారస్థులు, యితర సంస్థలవారు అభిలాషచూపాలన్నారు. అసలు కళను పోషిస్తున్నామనే సినిమా ప్రముఖులు, వాటి (సినిమాల) అనుబంధ సంస్థలే నిజమైన ప్రోత్సాహాన్ని యివ్వవలసి వుంది. అలాంటిది అన్నిటికన్న పెద్ద సంస్థ అయిన 'నవయుగ'కు అధినేతలయిన రచయితగారు యీ బాధ్యత ఎవరి మీదనో వుందనటం సమంజసం కాదు.

సరే కేవలం ఆదర్శాలను వల్లిస్తూ వాటి జోలికి పోని మినిష్టర్లల్లాంటి పెద్దమనుషుల ఫోటో వేశారు. ఈ వ్యాసానికి యీ ఫోటో ఏమాత్రం వ్యాయం చేకూర్చదు. కనీసం ప్రదర్శింపబడిన కళాఖండాలను చూసే అవకాశం లేకుండా వాటికి అడ్డంగా నిలబడి వున్నారు.

అసలు శ్రీ యలమంచిలి వెంకటప్పయ్యగారి మాటల్లో చెప్పాలంటే యిలా ఫోటోను వారపత్రికలలో ప్రచురించటము ఆదర్శము కాదేమో! పాపం అలాంటి వ్యక్తుల ఆదర్శాలను నమ్మ చేయడము మంచిది కాదేమో! అయినా రచయితగారు మాత్రం చేసేదేముంది? ఇంట్లో కనుపిస్తూ వుంది కనుక— కేవలం దీనిని ప్రదర్శించటానికే అన్నట్లు—యీ వ్యాసాన్ని సృష్టించినట్లుగా తోస్తుంది కాని అసలు విషయాన్ని మరచిపోయినట్లుగా వుంది వ్యాసం.

శ్రీమతి తల్లపనేని నాగేంద్రమ్మ (సీలేరు).

*　*　*

దీపావళి కథల బొలెట్ పోటీలు వ్యాసాలు చాలా బాగున్నవి. విజేతలకు నా హృదయపూర్వక అభినందనలు. 'పిల్లలతో ప్రేమ యాత్ర' సీరియల్ చాలా సహజంగాను, ఒకే సరదాగాను నడుస్తున్నది. కథలలో 'గొయ్యి' కథ చాలా వాస్తవంగా వున్నది.

—కుమారి బి. హేమలత, (పార్వతీపురం.)



కేంద్రప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూలులో చేర్చుకునేందుకు ఎన్నికైన బందరు హిందూ హైస్కూల్ విద్యార్థి చి॥ ఆర్. వి. చంద్రశేఖర్ (10). ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ ఏడాది ఎన్నికైనవారు ఒక బాలుడు. ఒక బాలిక మాత్రమే.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 21-1-72'
శ్రీ విరోధికృన్నామ సం॥ మాఘ మా॥ శు॥ పంచమి

సంపుటము: 64 సంచిక: 22

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు - 1


విడి ప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31·20
6 మాసముల చందా	15·60
3 మాసముల చందా	7·80

విషయానుక్రమణిక

ముఖచిత్రం
హిందీ నటుడు రాజేష్‌ఖన్నా



కామ్రేడ్ భుట్టో
బెంగాలీ భుట్టో
తీవ్ర మతాభిమానం గల ముస్లిమ్ భుట్టో
అమెరికా మిత్రుడు భుట్టో
చైనా అనుకూలుడు భుట్టో
పేదవారి మిత్రుడు భుట్టో
బహుముఖ వ్యక్తిత్వం
ప్రస్తుత కర్తవ్యం
ఎవరికి వారే సహాయం చేసుకోడం ఉత్తమం
అరబ్-ఇజ్రేల్ ఒప్పందం
భారత్-పాక్ యుద్ధ విరమణ
పొగలు కక్కుతున్న అగ్నిపర్వతాలు
బాధతో కూడిన బంధం
కొత్త కాంగ్రెస్
ద్రా. ము. క.

ఒక వారం విపరీతం — ఫాలాక్షుడు

వార్ న్యూస్:

చాంబ్‌లో మన సిపాయిలకు పాకిస్తాన్ సైనికాధికారికి చెందిన వాలట్ (పర్సువంటిది) దొరికిందట. ఆ వాలట్‌లో రెండు ప్రేమ లేఖలు, ఓ అందాలరాణి ఫోటో వున్నాయట. ఆ పాకిస్తాన్ సైనికాధికారి ప్రేమోద్రేకంతో పశ్చిమపాకిస్తాన్‌కు చెందిన సినీ నటి రాణికి వ్రాసినవట ఆ రెండు లేఖలూ. ఆ లేఖలు చదివితే, ఆయన నవంబరు ఆఖరు వారంలో లాహోరులో జిందగీ అనే సినిమా చూసి, ఆ సినిమాలో నటించిన రాణిమీద ప్రేమ పెంచేసుకున్నట్టు, దరిమిలాను ఆమెను ఆరాధిస్తూ ఆ రెండు ఉత్తరాలూ రాసినట్టు తేలిందట. ఎంత ఘాటు ప్రేమలో పడినా కర్తవ్యం తాపుకు తట్టుకోలేక, చివరికా ఉత్తరాలు పోస్టులో కూడా వెయ్యడానికి టయిము లేకపోయి వుండాలాయనకని మనవారు అభిప్రాయ పడ్డారట.

స్వామీజీ మాయలు!

55 ఏళ్ళ అనంతరామచంద్ర దాతాపదే అనే ఆయన స్వామి ఆనందబాబా అనే పేరుతో స్వామీజీగా చలామణి అవుతూ, తనవద్ద మానవాతీతమైన అత్యద్భుత శక్తులు వున్నాయని అమాయకులైన స్త్రీలను మోసగించి, వారివద్ద నగలూ, నగదూ కైంకర్యం చేస్తూ మైసూరు మహారాష్ట్రాలలో దిగ్విజయ యాత్ర ముగించి, చివర మెట్టుగా బొంబాయిలో విడిది ఏర్పరచి, అక్కడ పట్టుబడిపోయాడట. ఆయన మాయమాటలలో పడి అయిదువేల రూపాయలు సమర్పించిన చంద్రాభాయి అనే ఆమె చేసిన ఫిర్యాదు నాధారంగా చేసుకుని పోలీసులు స్వామీజీ గారిని పట్టేశారట.



వివాహార్హత!

భారత ప్రభుత్వం తన ప్రజలలో పెళ్ళికాని వారు పెళ్ళి చేసుకునే వయస్సును హెచ్చు చేస్తోందట. ఆడవారి వయస్సు 15 నుంచి 18 కూ, మగవారి వయస్సు 18 నుంచి 21 వరకూ పెంచ నున్నదట. అనగా 18 ఏళ్ళలోపు స్త్రీలు, 21 ఏళ్ళ లోపు పురుషులు ప్రభుత్వ దృష్ట్యా వివాహార్హులు కారన్న మాట. వాస్తవానికి ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 30 ఏళ్ళు దాటినా పురుషుడు వివాహార్హుడనే' అని అనుకోడానికే జంకుతున్నాం కదా!

ప్రపంచ వృద్ధుడు!

రష్యాకు చెందిన షిరాలి మెస్లిమోవ్ అనే ఆతని కిప్పుడు 166 ఏళ్ళట. ఇంత కాలం బ్రతికిన వ్యక్తి ప్రపంచంలో యీయనేనట. ఈయన తన జీవిత, జీవన రహస్యం చెపుతూ, 'శాంతం, చక్కని ప్రకృతిచ్ఛేగాలి, వాతావరణం, నియమితమైన ఆహారం, మంచి హృదయం (ట్రబుల్లేని హార్టని కాదు) నిరంతరం పని, యివే నా నియమాలు,' అన్నారట 'నేను ఏ విషయంలోనూ తొందరపడను. చివరికి చావు విషయంలో కూడా తొందర లేదు నాకు' అన్నారట నవ్వుతూ. వచ్చొచ్చి యీయన వయస్సు విషయంలోమాత్రం ప్రపంచ దేశాల్లో కొన్ని దేశాలు ఒప్పుకోటం లేదట— నాచురల్‌హిస్టరీ.

చీరకు నిప్పంటుకొని చనిపోయిన స్త్రీ

మందేలీ గ్రామంలో 24 ఏళ్ళ ఆమె (టాండన్ అనే ఆయన భార్య) వంట చేస్తుండగా పొయ్యి మంటలో చీరపడి అంటుకుని, ఆమె నిలువునా కాలి (23 వ) చనిపోయిందట.

* * *

22 వ తేదీన ఆనంద నగర్‌కు చెందిన నాథన్‌లాల్ అనే ఆయన, ఆయన కొడుకు సైకిళ్ళమీద శాస్త్రినగర్ (ఢిల్లీ) ప్రాంతంలో వెళుతుండగా ఓ ముగ్గురు వ్యక్తులు వారి నాపి, కత్తులు చూపి, భయపెట్టి వారి వద్దనున్న 63 రూపాయలే గాక, ఆ రెండు సైకిళ్ళు కూడా పుడలాక్కుని పారిపోయారట— పట్టుబడకుండా గమ్మున పోడానికే సైకిళ్ళు లాక్కుని వుంటారు పాపం!!

రజ్జుసర్ప భ్రాంతి!

బెంగుళూరు రిచ్‌మండ్ పార్కువద్ద ఓ బాంబు వున్నదని, పోలీసులకు ఫోను వచ్చిందట. పూళ్లో జనంలో వుత్సాహవంతులంతా ప్రేక్షకులై ఆ బాంబు చుట్టూ వీలైనంత దూరంగా నిలబడి వున్నారట. పోలీసులు చిట్టచివరికి ధైర్యంచేసి, ఆ వస్తువును చూసి అట్టే వుండిపోయారట. ఇంతకీ బాంబు అనుకున్న ఆ వస్తువు ఓ పాత మంచం కోడుట— నవ్వకండి. రజ్జుసర్ప భ్రాంతి యననేద్ది?

* * *

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 39 ఏళ్ళ సత్యవతి అనే ఆమె క్వీలన్‌లో నీండకార వంతెన మీద నుంచి తన నాలుగేళ్ళ కొడుకుతో సహా ఉప్పునీరులో దూకేసిందట. అది చూసిన డ్యూటీ కానిస్టేబుల్ తానూ ఆ నీరులో దూకితే అతనికి నాలుగేళ్ళ పిల్లాడే దొరికాడట. ఆ పిల్లాడి ప్రాణాలు రక్షించి ఒడ్డుకు చేరాడట తల్లిశవం కూడా కనబడలేదట.

క్రిస్మస్ కోలాహలంలో 367 మంది మరణం

ఏది ఎక్కువైనా జనానికి నష్టం జరగడమే గాక, జననష్టం కూడా జరుగుతూంటుంది ఎప్పుడూ. క్రిస్టమస్ మహోత్సవ సందర్భంగా జరిగిన ఆనందోత్సాహ కోలాహలంలో అమెరికాలో ఆనాడు 367 మంది చనిపోయారట. ఇది రోజంతా లెక్కవేసి చెప్పిన సంఖ్య కాదని అధికారులన్నారట.

పదవీ విరమణ సందర్భంగా బహుమానం!

బెంగుళూరు మేయర్ లింగయ్య పదవీ విరమణ శుభ సందర్భంలో 'కన్నడ వెలువరిగారు' పార్టీనాయకుడు వట్టాళ్ నాగరాజన్ ఆయనకు ఓ చెత్తతట్ట (ఖాళీదే) ఓ చీపురు కట్టా బహూకరించాడట అదేమంటే బెంగళూరు అపరిశుద్ధానికి రానురానూ మేయరు పేరై పోతోందన్నారట— దానికదా చిట్కా... హస్సీ!.



వడ్డీల కార్లో దారుణహత్య

శికార్కు 60 కిలోమీటర్ల దూరంలో వున్న 'హామ్కా—తావా'లో రామ్‌కుమార్ అనే ఆయన 28(డిసెంబరు)వ తేదీ సాయంత్రం ఓ వర్కుషాపులో తన జీపు బాగుచేయించుకుంటుండగా హఠాత్తుగా ఆగిన ఓ కారులోంచి అయిదుగురు ముసుగు వీరులు దిగి, రామ్‌కుమార్ని కాల్చి, అంతర్థానమై పోయారట అంతరద్ది బజారులోనూ. రామ్‌కుమార్ రక్తపు మడుగులో పడి, విలవిలా తన్నుకుని ప్రాణాలు వదిలేశాడట.

కరాచీ ఖైదీల సమ్మె!

కరాచీ జైలులో వున్న 1500 మంది ఖైదీలు తమ తమ నేరాల విచారణలు త్వరగా జరగాలనికోరుతూ నిర్బంధంగా డిశంబరు 30 నుంచి సమ్మె ప్రారంభించారట. అయినా ఫలితం లేనందువల్లనో ఏమో ఒక ఖైదీ విసవిసగా తన మీద కిరసనాయిలు పోసుకుని, నిప్పంటించుకుంటానని బెదిరించి, అన్నంత పనీ చేశాడట. ఒళ్ళుకాలాక, అతన్ని ఆసుపత్రిలో చేర్చారట. ఇదే రీతిన మేమూ చేయాల్సి వుంటుంది అని మరికొంత మంది ఖైదీలు తమ ఉద్దేశాన్ని జైలు అధికారులకు తెలియజేశారట. అప్పుడూ.... జైల్లో ఖైదీల కందుబాటుగా కిరసనాయిలూ, అగ్గిపెట్టె కూడా పెట్టారేమిటక్కడ? ఏమో! మనకేల!



* * *

తిరువన్నామలై నూరు రూపాయల దొంగనోటు కేసులో షణ్ముగం అనే ఆయనకోసం పోలీసు వెతుకుతోందట. ఆయన శవం 27వ తేదీ రాత్రి విల్లుపురంలోని ఒక హోటలు రూములో దొరికిందట. పోలీసు యీ కేసు దర్యాప్తు ఆరంభించింది— ఏ కేసైనా వారు దర్యాప్తు చేయాల్సిందే కదా పాపం!!

1971వ సంవత్సరం ఫిలింపరిశ్రమ పెంపుదలకు ఒక చిహ్నము

1971 భారత దేశమంతటా ఫిలిం పరిశ్రమ అత్యున్నత స్థాయికి చేరుకున్నది భారతదేశములో 60 కోట్ల రూపాయలు వినోదపు పన్ను ద్వారా మునిసిపాలిటీలకు, పంచాయతీలకు జేరింది ఆంధ్ర ప్రదేశ్‌లో వినోదపు పన్ను 4 కోట్ల 67 వేలు వచ్చింది

ప్రాంతీయ ఫిలిం పరిశ్రమలలో నిర్మాణం అనేక నూతన పద్ధతులపై అభివృద్ధి చెందింది ఒక ప్రక్క వృధా జరుగుచున్నా, ఇంకొక ప్రక్క సంపద కొంతమంది చేతుల్లో ప్రోగుపడినా నిర్మాణంలో ఒక పద్ధతి ఏర్పడింది

1971 లో తెలుగు చిత్ర పరిశ్రమ


1971లో తెలుగులో 65 డైరెక్టు టేక్ చిత్రాలు, 20 డబ్బింగ్ చిత్రాలు అంటే మొత్తం 85 చిత్రాలు విడుదలయ్యాయి 1969లో 64 చిత్రాలు, 1970లో 64 చిత్రాలు, విడుదలయ్యాయి 1971 సం రం ఆఖరుకు 10 చిత్రాలు సెన్సార్ అయి విడుదలకు సిద్ధంగా వున్నాయి 70 చిత్రాలు నిర్మాణంలో వున్నాయి

1971లో మొత్తం 15 కలర్ చిత్రాలు విడుదలయ్యాయి ఇందులో 7 డైరెక్టు టేక్ కలర్ చిత్రాలు, 8 డబ్బింగ్ కలర్ చిత్రాలు ఇంత ఎక్కువ సంఖ్యలో ఇంత ఉధృతంగా ఇంతకుముందు విడుదల కాలేదు

కలర్ చిత్రాలు

ఈ సంవత్సరం విడుదలైన 15 కలర్ చిత్రాలలో 5 డైరెక్టు టేక్ కలర్ చిత్రాలు 1 డబ్బింగు కలర్ చిత్రం విజయవంతమయ్యాయి కలర్ వలన ఆకర్షణ పెంచవచ్చునని, హంగులు చేయగల నిర్మాతలు అధికలాభాలు వస్తాయన్న భావం పటేసటులలో పెరిగింది అందువలననే కలర్‌లో చిత్రాలు తీయాలని నిర్మాతలపై ఒత్తిడి పెరిగింది

తెలుగులో కలర్‌చిత్రాలు 14 వరకు నిర్మాణంలో వున్నాయి హిందీ, తమిళ చిత్రాల పరిశ్రమలలో కూడా యీ కలర్ ఆకర్షణ ప్రభావం వుంది ఆర్థికంగా క విధంగా చితికి పోవడం జరిగింది హిందీ, తమిళ చిత్రాలకు ఎగుమతి మార్కెటు వుంది ఏమీలేని తెలుగు చిత్రాలకు కలర్ ధోరణి ప్రబలడం ఆదాయపు భావాల కంటే ఇతర పత్తిడుల కారణం అన్నది చాలామందిలో వుంది



బంగ్లాదేశ్‌కి విమోచనం కలిగించి ఇంటికి తిరిగి వస్తున్న మన జవాన్లకి వేడి వేడి కాఫీ టీల్ని అందించడానికి బంగ్లాదేశ్—భారత సరిహద్దులలో కల పెట్రాపోల్ చెక్‌పోస్టు దగ్గర ఒక టీ స్టాలుని 1971 డిసెంబరు 15 నుండి బ్రూక్‌బాండ్ లిమిటెడ్‌వారు ఏర్పాటు చేశారు అక్కడ టీ, కాఫీలని తీసుకుంటున్న జవాన్లని చిత్రంలో చూడవచ్చు బ్రూక్‌బాండ్ వారు యింకా యిలాంటి స్టాల్స్‌ని ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న అనేక సంస్థలకి కాఫీ, టీలని సప్లయి చేస్తున్నారు.

నవలల చిత్రీకరణ

ఈ సం రంలో 3 చిత్రాలు నవలలపై ఆధారపడి నిర్మించబడి విజయవంతమయ్యాయి పరిశ్రమలో నవలా స్థానం పెరిగింది నవలలు సినిమాలుగా నిర్మిస్తే మినిమమ్ గారంటీ ఉన్నదన్న, భావం పెరిగింది నవలా చదువరులు ప్రేక్షకులను పెంచగలరని యీ సం రం సూచించింది

వైఫల్యాలు

ఈ సం రం 85 చిత్రాలలో 15 మాత్రమే విజయవంతమయ్యాయి అయితే విజయవంతమయిన చిత్రాలు విపరీతంగా ఆదాయాన్ని పొందాయి ఈ సం రం సినిమా కుక్షన్ను యే ఊహకు అందని పద్ధతిలో అభిరుచులకు, ఆర్థిక విజయానికి, మధ్య వున్న సంబంధం చాలా అనిశ్చయంగా వుంది. అయితే నవలలు నూతనత్వాని ప్రేక్షకుల నుండి కొంత ఆదరణ పెరిగింది

సాంప్రదాయం ఆధునికం

సినిమా సాంప్రదాయ పద్ధతుల నుండి విడివడి ఆధునికభావాలతో కూడిన సంవిధానాలకు ఆదరణ పెరుగుతోందని యీ సంవత్సరం నిరూపించింది

చిత్రాలు—సాంఘిక బాధ్యతల

ఫిలిం పరిశ్రమలో సాంఘిక బాధ్యతలు ఉండాలని, ముఖ్యంగా సెక్స్ విషయంలో, అవి లేకపోతే విమర్శకులకు లోనవుతాము నిర్మాతలు గుర్తించారు. కాని క్రైమ్ చిత్రాలలోను, హోటల్ పరిశ్రమలలోని ఆకర్షణలకు కుమడా లనుకొన్నప్పుడు మాత్రం దీనిని అనుసరించడం లేదని అభివృద్ధి చెందిన ప్రేక్షకులు భావిస్తున్నారు రేడియోలో ద్వంద్వార్థాల పాటలు వేయరాదని శ్రోతలు భావిస్తున్నారు

సాంఘిక బాధ్యతలు-ఫిలిం పరిశ్రమ

వ్యాపార ధోరణిలో వున్నప్పుడు వీలు లేకపోయినా, వ్యక్తిగత దృష్టితోనే గాక సాంఘిక దృష్టి కలిగిన సంవిధానాలు విజయవంతమవడం 1971లో గమనించదగ్గ విషయం హిపోక్రసీతో నిండిన ధోరణి సాంఘిక వాతావరణంలో, జీవితంలో ఎదుర్కోలేక పోయినా చిత్రాలలో, స్త్రీ వ్యక్తిత్వంతో ప్రవర్తించిన ధోరణుల సంవిధానంతో కూడిన చిత్రాలు విజయవంతం కావడం 1971లో చూడవచ్చు అది సమాజంలో పెంపొందుతున్న లక్షణం కావచ్చు లేక లక్ష్యం కావచ్చు

కన్వెన్షన్స్ అండ్ ట్రెడిషన్స్

ఫిలిం పరిశ్రమ తనుగా తను కొన్ని సాంప్రదాయాలు (కన్వెన్షన్స్) పెంచుకొంది దానిని అధిగమించిన చిత్రాలు కూడా ఆర్థికంగా విజయవంతమవుతున్నాయి అంతేగాక సమాజంలో సాంప్రదాయంగా (ట్రెడిషన్‌గా) కొంత వుంటుంది ఆ ట్రెడిషన్స్ స్థానే కొత్త విలువలు పెరుగుతూ వుంటాయి అని నిర్మాతలు గుర్తిస్తున్నారు,

ఇవాళ—జానకి ఇంటి పనంతా ముగించు కొని అమ్మగారింటికి వెళ్ళి వచ్చేటప్పుడు బజారుకు కూడా వెళ్ళి వచ్చింది ఇప్పుడు-కొడుకు రాజన్‌తో ఆడే సమయం.



"ఎన్ని చెప్పండి హార్లిక్స్ పుష్టే పుష్టి"

అంటుంది జానకి,

పూర్తి మీగడగల పాలు మరియు చక్కగా పండిన గోధుమలతో గల మాంసకృత్తుల సారంతో మంచి సత్తువ నిచ్చేది హార్లిక్స్.

హార్లిక్స్ ఏరోజు కారోజు ఆహారంలో లోపించిన సత్తువలను పూరించి అదనపు శక్తిని, బలాన్ని చేకూర్చుతుంది.

తల్లులు హార్లిక్స్‌నే నమ్ముతున్నారు. మరియు డాక్టర్లు 80 సంవత్సరాలకు పైగా దీనిని సిఫారసు చేస్తున్నారు.

హార్లిక్స్ త్రాగండి. అది మంచి పుష్టికరమైనది యథార్థమైన పుష్టిని, అదనపు శక్తిని మీకు చేకూర్చుతుంది.



'హార్లిక్స్'- మంచి పుష్టికరమైనది

రిజిస్టర్ చేయించ బడిన ట్రేడ్ మార్కు

1971-వ సంవత్సరం...

అందువలననే నవలలను అనుసరించి వచ్చినవి, ఎక్స్‌పెన్షన్స్ అధిగమించి ముందుకు పోగలిగిన చిత్రాలు ఆర్థికంగా విజయవంతమవడం 1971లో జరిగింది. ఇది మళయాళ, కన్నడ చిత్రాలలో కూడా చూడవచ్చు.

నటీనటుల ఒత్తిడి

పరిశ్రమలో టెక్నికల్‌గా, స్టూడియోలో మేనేజిమెంటు విషయంలోను క్రమపద్ధతి పెరిగింది. అందువలన చిత్రనిర్మాణంలో వేగం పెరిగిందన్న భావం చాలామంది వెలిబుచ్చుతున్నారు. దీని వలన నటీనటులకు, టెక్నీషియన్లకు ని ఒత్తిడి క్రమబద్ధమైన పద్ధతిలో పెరిగింది. ఈ సం.రం నటీనటుల సంవత్సరం అని చెప్పవచ్చు. ఒకసారి నిర్మాతల షెడ్యూలు మారితే తిరిగి దొరకటం కష్టంగా వుంది.

పూనాలో వున్న పరిశ్రమ హిందీలో ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో ట్రైనింగ్ అయిన వారిని వాడుకొన్నటులుగా, కొత్త నటీనటులను పెంచుకోలేక పోయింది. ఈ బలహీనత కొట్టవచ్చినట్టుగా అగుపడుతోంది.

క్రైమ్ చిత్రాలు

ఈ సంవత్సరం విడుదలైన 85 లో డబ్బింగ్ 20 పోను మిగిలిన డైరెక్ట్ టేక్ చిత్రాలు 65 లోన 16 క్రైమ్ చిత్రాలు. (వివరాలు చివరన యివ్వబడ్డాయి) ఇంకా దాదాపు 16 క్రైమ్ చిత్రాలు నిర్మాణంలో వున్నాయి. ఈ సంవత్సరం క్రైమ్ చిత్రాల బాక్సాఫీసు వద్ద ఆర్థికంగా విజయవంతం గాకపోయినా ఇతర సాంఘిక చిత్రాలలాగా దెబ్బతినలేదు. అందువలననే చాలా చిత్రాలు నిర్మాణంలో వున్నాయి. ఈ చిత్రాలన్నీ ఒక రకపు ప్రేక్షకులనే ఆకర్షించ గలుగుతున్నాయి. సెక్సును అతిగాను, మాటలలో పాటలలో ద్వంద్వార్థాల వాడడంతో యీ పై చిత్రాలకు స్త్రీ ప్రేక్షకులు తక్కువగా అగుపడుతున్నారు. అయితే కొంతమంది ప్రేక్షకులను తయారు చేసుకొన్నందుకు (కల్టివేట్ చేసుకొన్నందుకు) యీ చిత్రాల ధీమును పునర్నిర్మాణం (రికన్‌స్ట్రక్షన్) చేసుకుంటే దెబ్బతినక పోవచ్చు. కాని ఒకే మూసలో తయారు చేసుకొంటే అవి కాలదోషంపట్టి పోయినట్లే నన్నభావం చాలా మందిలో అగుపడుతోంది.

పెరుగుతున్న ధరలు-కలక్షన్లు

జీవితావసర ధరల పెరుగుదల కారణంగా సామాన్యుడి ఆర్థిక పరిస్థితులలో మార్పుల కారణంగా యీ సంవత్సరం చివరలో కలక్షన్లు తగ్గాయి. గ్రామప్రాంతాలలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన పాల పరిశ్రమలు, మాంస పరిశ్రమలు పెరగాల్సినంతగా అభివృద్ధి కానందున, ఫిలిం పరిశ్రమ పెరగలేదనిపిస్తోంది. అందువలననే పట్టణ ప్రాంతాలలో హాలులు నిర్మాణం చేయాలన్న భావానికి ఎక్కువ ప్రోత్సాహం అగుపడుతోంది.

అత్యాయిక పరిస్థితి

ఫిలిం పరిశ్రమ కూడా ఉదారభక్తిగా కృషి సల్పింది. కాందిశీకుల సెస్సు క్రింద 10 పైసలు వేశారు. దీనివలన ఫిలిం పరిశ్రమ నుండి 6 కోట్లు వస్తాయని అంచనా (భారతదేశంలో)

పంపిణీ రంగం

ఈ రంగంలో అభివృద్ధి అగుపడుతోంది. ఒక రకంగా చిత్రాల విడుదల విషయములో వత్తిడులు పెరిగాయి. దానిని మొనాపలిగా కొంతమంది భావిస్తున్నారు.

అయినప్పటికీ యీ సంవత్సరం చాలామంది రంగంలోకి వచ్చారు. ముఖ్యముగా హిందీ చిత్రాలు కొనుగోలు చేయడంలోను, కొత్త చిత్రాలు విడుదల చేయడంలోను, పాతచిత్రాలు కొనుగోలు చేయడంలోను, హాలులలో ప్రదర్శన కాలాన్ని వాడుకోవడములోను, వారి సంస్థల వ్యాపార వ్యూహాన్ని రచించుకుంటున్నారు. అంతేగాక, ప్రదర్శన శాఖలోనికి వచ్చి వారపు అద్దె (వీక్లీరెంట్) పద్ధతిని వీరు అమలులోకి తీసుకువచ్చారు. (వారి చిత్రాలను విడుదల చేసుకోవడం కొరకు).

ఏమయినప్పటికీ యీ శాఖలో, నిర్మాణశాఖలో, నటీనటుల ఒత్తిడి లాగానే చిత్రాల విడుదల విషయంలో వత్తిడి పెరిగింది.

ప్రదర్శన రంగం

ఈ సంవత్సరం చాలా హాలులు నిర్మించబడ్డాయి. ఎయిర్ కండిషన్డ్ చేయబడిన ధియేటర్లు బ్యాంకు పెట్టుబడులతో నిర్మింపబడ్డాయి. పెద్ద కేంద్రాలలో ధియేటరు ప్రక్కన చిన్న ధియేటరు (మినీ ధియేటరు) నిర్మించాలన్న కోరిక పెరిగింది.

చట్టంలో ఎన్నిలోట్లు ఉన్నా, చిన్న కేంద్రాలలో సెమీ పర్మనెంటు ధియేటర్లు నిర్మించబడ్డాయి. సుమారు 100 ధియేటర్లు నిర్మించబడ్డాయి. సుమారు కోటిన్నర రూపాయలు పెట్టుబడులు ధియేటర్ల నిర్మాణంలోనికి వచ్చింది. ప్రస్తుతం ధియేటర్ల సంఖ్య 1000 వరకు పెరిగింది పంపిణీ శాఖలలోనికి కూడా 50 లక్షల వరకు పెట్టుబడులు వచ్చాయి. పంపిణీ మాత్రమే గాక ధియేటర్లు వారాల పద్ధతిలో అద్దెకు తీసుకొనే పోరణి పెరిగింది. అంటే ఒకవైపు హాలు నిర్మాతలకు, ఇటు పంపిణీ శాఖలమధ్య దళారీ పద్ధతి పెరిగింది దీనివల్ల అనేక దుష్ఫలితాలు వచ్చాయి అని నిర్మాతలు, సినీవారలు భావిస్తున్నారు. ఈ విషయము మీద చర్చించబడుతోంది

ఇతర సర్వీసు పరిశ్రమలు.

ఒకప్రక్క గ్రామప్రాంతాలలో బ్యాంకు ఫైనాన్స్ జరగకపోయినా బ్యాంకులకు పెట్టుబడులు వచ్చాయి. రవాణా శాఖలోనికి చాలాఖరీదు అయిన టూరిస్టు బస్సులు వచ్చాయి. హోటల్స్ ఆదాయం తగ్గింది. అయినా స్థాయి కలిగిన హోటల్స్ పెరిగాయి. ఫిలిం పరిశ్రమలోనికి కూడా అదే విధంగా ఫైనాన్స్ వచ్చింది. చాలావరకు వారపత్రికలు మూసివేయబడ్డాయి. దిన పత్రికలకు ప్రకటనల ద్వారా ఆదాయం పెరిగింది ఒక విధంగా ఒక ప్రక్క కష్టపడుతున్నవారు పెరుగుతున్నా, మరొకప్రక్క సంపద ప్రోగుపడుతూనే వుంది.

ప్రచార రంగం

సుమారు 12 కోట్లు రూ.లు ప్రేక్షకుల

నుండి పొందిన పరిశ్రమ యీ సంవత్సరం సుమారు 40 లక్షలు పత్రికా ప్రచారానికి 85 చిత్రాల కోసం ఖర్చు పెట్టిందని అంచనా వేయవచ్చు. అదీ గాక, స్థానికస్థాయిలో పబ్లిసిటీ 60 లక్షలు వుండ వచ్చు. ఈ సంవత్సరం పబ్లిసిటీలో అవగాహన లేనం దున చాలా ఎక్కువ వృధా అయిందన్న భావం చాలా మందిలో వుంది. క్వాలిటీ కంటే క్వాంటిటీ మీద ఎక్కువ ఖర్చు అయింది. ఈ ప్రకటనల సైజు లోను, స్థాయిలోను ప్రచారధోరణి గాక, ఇతర పత్రికలు కూడా పని చేసాయన్న భావము కొంద రిలో వుంది. ప్రచార శాఖలు పెరిగాయి. ప్రచారం

1971-వ సంవత్సరం...

రేడియో ద్వారాను, సమావేశాలు ద్వారాను, వార్త లను ఇతోధికంగా సప్లయి చేయడం ద్వారాను, పాటలపోటీలు వ్యాసరచన పోటీలద్వారాను, శాస్త్రీయ డాన్సుల ద్వారాను కూడా జరిగింది. అంటే ప్రచా రము విస్తృతమార్గాలలో జరిగింది.

పెట్టుబడులు

ఈ సంవత్సరంలో ఫిలిం పరిశ్రమ అన్ని శాఖల లోను పెట్టుబడులు పెరిగాయి. ముఖ్యంగా నిర్మాణ శాఖలో పరిశీలిస్తే, యీ సంవత్సరం మద్రాసు నిర్మాణ శాఖలోకి తరలింపబడినంత డబ్బు ఇదివరకు ఎప్పుడు జరగలేదు. సుమారు 3 కోట్లు ఆంధ్ర ప్రదేశ్ నుండి వెళ్ళింది. అనేక థియేటర్లు నిర్మించ బడ్డాయి. కోటిన్నర రూపాయలు యీ కొత్త థియేటర్ల నిర్మాణానికి వెచ్చింపబడింది.

సంపద ప్రోగుపడటం

ఈ సంవత్సరం ఎక్కువ సంపద నటీనటులు, నిర్మాణశాఖలోని ఒకొక్కరి వద్ద ప్రోగుపడింది.

ఫైనాన్సు కదలిక

ఫైనాన్సు ఎక్కువగా స్థిరపెట్టుబడులుగా థియేటర్లలోనికి పోయినప్పటికీ కొత్తవారి వద్ద నుండి ఎక్కువవచ్చింది. కొత్తగా చాలామంది నిర్మా తలు వచ్చారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు, మధ్యతరహా పరిశ్రమలు 1971లో స్తంభించి పోవడం తోను, ఆంధ్రదేశంలో సంపద సృష్టించే పరిశ్రమల కంటే సర్వీసు పరిశ్రమలలోనికి పెట్టుబడులు వచ్చాయి. ఈ పరిశ్రమలలో పన్నుభారం పెరుగు తోంది. ఆ విధంగా ఆదాయం తరుగుతోంది.

కార్మిక రంగం

ఈ సంవత్సరంలో జీవిత పరిమాణం విపరీతంగా మార్పులకు లోనయింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫామిలీ పెన్షన్ స్కీము 100 రు.లు లోపు జీతం వాళ్ళకే లాభసాటిగా భావించారు. ధరలు పెరగటంతో జీవిత పరిమాణం ఇండెక్సు పాయింట్ల ప్రకారం డి.ఎ. లాంటిది, ఇతర సర్వీసు పరిశ్రమలు అంటే పత్రి కలు, బ్యాంకుల ఉద్యోగులలో లాగా, అమలు జరపా లన్న కోర్కె వెలిబుచ్చారు.

1961 సం.రంతో పోల్చిచూస్తే పనివారలలో 1971లో విద్యావంతుల సంఖ్య పెరిగింది. కుటుంబా లలో చదివించాలన్న ఆసక్తి పెరిగింది. 1961 లో నివాస సమస్యకు ప్రాముఖ్యత లేదు. 1971లో నివాస సమస్య పెరిగింది. వారి కుటుంబాలలో అనారోగ్యం ముఖ్యంగా స్త్రీలలో అగుపడుతోంది.

ముగింపు

పరిశ్రమలో 1971 లో ఒక క్రమబద్ధమైన సూత్రాల ద్వారా నడవడం అగుపడుతోంది. అయితే పెద్ద బడ్జెటుతో చిత్రాలు నిర్మించినపుడు పరి శ్రమకు ఒడుదుడుకులు ఎక్కువ అవుతాయి. పరి శ్రమలో పరిశోధన అవసరం పెరుగుతోంది. ప్రేక్ష కులు విపరీతంగా నూతనత్వాన్ని కోరుతున్నారు.

70 చిత్రాలు నిర్మాణంలో వున్న పరిశ్రమ 1971లాగా, 1972లో ఉన్నా, 1973లో వుండడానికి అవకాశం లేదు.

1971 లో 37 సాంఘికాలు, 16 క్రైమ్ చిత్రాలు విడుదలయ్యాయి. నవలల ఆధారంగా వస్తున్నందున సాంఘికాలు పెరగవచ్చు. కాని క్రైమ్ చిత్రాల సంఖ్య తగ్గిపోవచ్చు. శతదినోత్సవాలు జరుపుసకున్న 8 చిత్రాలు పరిశీలించితే సంవిధా నాలలో వైవిధ్యం వలననే విజయవంతమయ్యా యని చెప్పవచ్చు.

—కాట్రగడ్డ నరసయ్య ●





సంభాషణ - అందులోని ఆనందం

'బాగా మాట్లాడాలంటే
బాగా ఆలోచించాలి'

సంభాషణ ఒకకళ. చిత్రలేఖనంవలె సంభాషణ కూడా మన నేర్పరితనాన్ని బట్టి రంగులు దిద్దుకొని రంజింప జేయ గలదు.

సంభాషణ సరియైన ధోరణిలోనడిస్తే అందులో పాల్గొనేవారికి, వినేవారికి కూడ అత్యంతమైన ఆనందాన్ని చేకూరుస్తుంది. ప్రతివిషయానికి వున్నట్లే, సంభాషణకు కూడ పాటించవలసిన కొన్ని సూత్రాలు (రూల్సు) వున్నాయి లేకపోతే—సంభాషణ అవధులూ, మర్యాదలూ దాటి వివాదం గానో, విరోధంగానో తయారై ఎత్తి పొడువులుగా, అనవసర అనుమానాస్పద విమర్శగా పరిణమించు అవకాశముగలదు సంతోషరంగం సంగ్రామరంగంగా మారవచ్చు కూడ

సంభాషణ ఉభయత్రా ఆనందకరం కావాలంటే — మాట్లాడే వారు తమ ఆరోగ్యం, ఇంటిపోరు. ఇతర స్వంతబాధలు (గొప్పలు!), గృహసమస్యలు, తమ పిల్లల గూర్చి, భార్యను (లేక భర్తను) గూర్చిన గొడవలు—ఇలాంటివి మొదలుపెడితే—అది సంభాషణకు గొడ్డలిపెట్టే అవుతుంది. వీటిని సంభాషణలోకి చొరనివ్వకూడదు. మాటల్లో అపార్థాలు రాకుండా, అవతలి వారి మనస్సును నొప్పించకుండా తలనొప్పి కలిగించే నిస్సారపు మాటలను దొర్లించకుండా జాగ్రత్తపడాలి సంభాషణలోని సౌజన్యత, వ్యక్తి సౌశల్యానికి పునాదిరాయి.

చాలామంది మాటలు మొదలుపెడితే—


'మావారు ఎప్పుడగా కష్టపడి పని చేస్తారు, అబద్ధం ఆడనే ఆడరు, వారు అమెరికా వెళ్లేరు. రష్యావెళ్ళారు. వారికంతా తెలుసు· వారు వ్రాస్తారు కోస్తారు, వారినిమించినవారు లేరు'అనో—

'మా ఆవిడ ఎంతో అందమైంది. ఆవిడ తలచుకుంటే సింహాన్నైనా కోతిని చేసి ఆడిస్తుంది. ఆవిడ, వంటచేస్తే ఊరంతా ఘుమ ఘుమలాడి పోతుంది. మంచిచీరలు కొంటుంది అనో—

'మాపిల్లలు అల్లరిచేయరు. ఫస్టులో పాస్ అవుతారు. చెడ్డవాండ్లతో స్నేహితం చెయ్యరు, అనో—'మొన్న బంధువు లొచ్చారు. వచ్చినా తిరిగి వెళ్ళరు, ఒకటే రొద, వాండ్లు అక్షాధికార్లు, నాలుగు కార్లు వేసికొని వచ్చారు అనో—

'నాకు నాలుగురోజుల నుండి దగ్గు, జలుబు, బుల్లోడికి జ్వరం, చిట్టికి అమ్మవారు పోసింది, నానాబాధల్లో వున్నాము, అప్పులవాళ్ళు చంపుకు తింటున్నారు, ఏ పనికీ టైం చాలడంలేదు, పొద్దున్నలేచి నప్పటినుండీ సాయంత్రంవరకూ ఒక్కటే వళ్ళువిరిగే చాకిరి—అనో, 'వూళ్లో ఎవరికి ఏసలహా కావాలన్నా నన్నే వేపుకుతింటారు' అనో—

ఈ ధోరణిలో సాగుతుంటాయి చాల సంభాషణలు—వినేవారికి విసుగు పుట్టినా, మన స్వంత విషయాలు వినేవాళ్ళకు ఏహ్యం కల్గించినా, చీమ కుట్టినంతైనా పట్టించుకోకుండా!



కలుసుకొన్న సమయమంతా ఎవరో ఒకరే స్వంతం చేసుకుంటే, రెండోవారికి ఏమాత్రం అవకాశం వుండక వారు నిరుత్సాహంతోను, విసుగుతోను తప్పుకుంటారు. సంభాషణలో పట్టువుండి, అందు పాల్గొనే అందరికీ సంతృప్తికరంగా వుండి, సాఫీగా కొనసాగాలంటే—అందరికి తగు అవకాశమిచ్చి, సంభాషణను ఆనందదాయకం చెయ్యాలి ఒక్కరే సమయాన్నంతా గుత్తకు తీసుకుంటే—అది వట్టి వాగుడు అవుతుంది అందరికీ తలనొప్పి (బోరింగు), విసుగు (డిస్‌గస్టు) అవుతుంది.

మరో ముఖ్యవిషయం ఏమిటంటే—ఇతరులు మాట్లాడేటప్పుడు మధ్యలో కల్పించుకొని, వాక్యాన్ని, వాక్‌ధాటిని ఆప కూడదు. అట్టి అడ్డుగట్లవల్ల సంభాషణ ప్రవాహం ఆగిపోయి, ఇంకిపోవచ్చు

లేక—గట్టిగా తెగి, ఆనందప్రవాహం తప్పు దారిబట్టి నీరసత్వాన్నిపొంది, సౌజన్యతకు భంగం కలిగించవచ్చు.

సంభాషణ అంశాన్ని అకస్మాత్తుగా మార్చగూడదు. అలా మార్చడం వినేవారికి వింతగాను, విసుగ్గాను వుండవచ్చు. మార్పు చమత్కారహేతువైతే—ఫర్వాలేదు.

చెప్పేదానిలో శ్రద్ధ చూపించాలి. చెప్పే వారికే శ్రద్ధలేదని తెలిసినప్పుడు, వినే వారికి ఇంపుగా వుండదు. మధ్యలో సామెతలో, పిట్టకథలో వినోదానికి చొప్పించి నప్పుడు, త్వరలో అసలు అంశాన్ని తిరిగి తీసుకురావాలి.

చెప్పే విషయాలపై తమ గాఢ వుద్వేగాలు, మూఢనమ్మకాలు వెలిబుచ్చరాదు. అప్పుడు వినేవారికి తమకేదో బోధిస్తున్నారనే వుద్దేశం కలుగుతుంది. అప్పుడు సంభాషణ ప్రయోజనమేపోతుంది. మాట్లాడే మాటలు స్వచ్ఛంగా పలికి వినే వారికి స్పష్టంగా వినబడేటట్లు, అర్థమయ్యేటట్లు చెప్పాలి. ఇతరులకు బాధ కలిగించే విషయాలు, విమర్శలు సంభాషణనుంచి తప్పించడం చాల ముఖ్యం.

'ఏ సందర్భంలోనైనా మాట్లాడాలనే ఉద్వేగం నీలో అమితంగా పొంగిరానీయకు. చక్కగా ఆలోచించినమీదటగాని ఏమాటా మాట్లాడబోకు. ఏది మాట్లాడినా అవసరమైనంత మేరకే, చర్చకు సహాయవంతంగా మాత్రమే మాట్లాడు' అన్నాడు శ్రీ అరవిందుడు.

ఆలోచించి మాట్లాడితే, ఎన్నో అవకతవకలు అనర్థాలు ఆనందానికి అడ్డు రాకుండా చేసుకోవచ్చు.

కొంచెం ఉచితజ్ఞతను, సమయజ్ఞతను పాటించి సంభాషణను కొనసాగిస్తే దాన్నొక కళగా తయారుచేయవచ్చు. అప్పుడు సంభాషణలో వుండే ఆనందాన్ని అందరూ ఆస్వాదించి, అనుభవించవచ్చు. అర్థరహితమైన వ్యర్థప్రలాపాల కారడవిని హద్దుల్లో ఉంచి మెరుగులుదిద్ది పర్యజనులకు సంతోషాన్నిచ్చే పూలమొక్కల వుద్యానవనంగా సంభాషణను మార్చవచ్చు.

—ఎల్. మాలకొండయ్య ●

బ్రిటిష్ నటీమణి క్లియోసిల్ వెస్ట్రీ– నల్లజాతివారిని నటీనటులుగా గుర్తించాలి

క్లియోసిల్ వెస్ట్రె నల్లజాతి అమ్మాయి. అయినప్పటికీ బ్రిటిష్ రంగస్థలం మీద, చలనచిత్ర రంగంలోను వెన్నెకు రాగల్గుతున్నది. బ్రిటన్‌లో శ్వేతజాతికి అవకాశాలు లభించినట్టే నల్లజాతివారికి కూడా లభించాలి అనేది ఆమె కోరిక. విలేఖరి మురోసా కజెంబె ఆమెని ఇంటర్‌వ్యూ చేసినప్పుడు నల్లజాతి మనుషులు కూడా బ్రిటన్ జనసంఖ్యలో పాలుపంచుకుంటున్నారన్న విషయం నటీనటుల ఎన్నిక చేస్తున్నప్పుడు నిర్మాతలు గుమనించి తీరాలి అని ఆమె చెప్పింది.

నట జీవితం చాలా క్లిష్టమైంది. అందరికీ ఆ విషయం తెలుసు. శ్వేతజాతితో నిండిన బ్రిటన్‌లో ఒక నల్లమ్మాయి నటిగా విల్రదొక్కుకోవడం ఎంత దుర్లభమో వూహాతీతం. కాని, క్లియోసిల్ వెస్ట్రె తను అదృష్టవంతురాలిననే అంటుంది.

నీలమేఘ వర్ణంతో నిగనిగలాడే అందమైన క్లియో ఇరవైనాలుగేళ్ల క్రితం ఆంగ్ల భూమిలో జన్మించింది. క్లియో నాలుగేళ్ల వయసున్నప్పుడు ఆమె తల్లిదండ్రులతో పాటు లండన్ వచ్చింది. అక్కడ ఆమె ఇంగ్లీషు పడికట్లు బాగా నేర్చుకున్నది. బాగా చదువుకున్నది. తల్లి ఇష్టానుసారం జరిగివుంటే ఈపాటికి క్లియో స్కూలుటీచర్ అయ్యి వుండేది! కాని, క్లియోకి ఆపనిమీద అంత మక్కువ లేదు. నటి అవ్వాలి అనుకుంది. చదువుకుంటు న్నప్పుడే ఒక డ్రామా స్కూల్లో శిక్షణ పొందింది. 'ఈ విషయం తెలిసి మా అమ్మ కూకలేసింది. నాకు నటిగా అక్కడక్కడా పని లభించడం ఆరంభించాక ఆమె శాంతించింది' అన్నదామె తన గత జీవితాన్ని తలచుకుంటూ.



క్లియోప్యాత్రా సిల్ వెస్ట్రె' నలుపయినా వన్నెమైన నటీమణి!

1967లో క్లియో డ్రామా కోర్సు పూర్తి చేసింది. సర్ అలెక్‌గినెస్‌తో 'వైజ చైల్డ్' అన్న నాటకంలో నటించి ఆమె మంచిపేరు తెచ్చుకున్నది. 'అలెక్‌గినెస్‌తో నటించి నేను చాలా నేర్చుకున్నాను'—అందామె.

ఆ తర్వాత రెండుచిత్రాల్లో వేషాలు వేసింది. టెలివిజన్‌లో పాల్గొన్నది. వాటిద్వారా ఆమెకి జీవనాధారం లభించినా— రంగస్థలాన్ని మాత్రం ఆమె వదిలిపెట్టలేదు. లండన్‌లో అనేక ప్రయోగాత్మక నాటకాల్లో పాల్గొన్నది. ఎడింబర్గ్‌లో కూడా ఆమె మంచినటిగా గుర్తింపబడింది.

'రంగస్థలం మీద నటించడం అంత తేలిక కాదు. కాని, నాకు అందులో ఆనందం వుంది. తగిన ప్రతిఫలం లేక పోయినా పరవాలేదు. సినిమాల్లోను టెలివిజన్లమీదా సరిసమంగా ఆర్జిస్తున్నాను' అన్నారామె.

'మరి మీ రంగు మీ భవిష్యత్తుకి అడ్డుగోడగా నిలవలేదా?' అని అడిగినప్పుడు 'అటువంటి దుర్భరమైన క్షణాలు కూడా వున్నాయి. నా రంగువల్ల కొన్ని లాభాలూ వున్నాయి. కొన్ని పాత్రలకి నేను తప్పకుండా కావలసి వస్తుంది' అన్నదామె నవ్వుతూ.

ఒకవిధంగా ఆమె అదృష్టవంతురాలే. సాటిజాతి వాళ్లు అనేకమంది వేషాలకోసం ప్రయత్నిస్తూ వుంటారు. కాని, వారికి ఎక్కువగా నిరాశే ఎదురవుతుంది. 'ఈ దేశంలో ఎంతో మంది నల్లజాతి వారున్నారు. తెలుపూ— నలుపూ కలిసివున్న ఈ దేశంలో నల్లజాతి వాళ్లని కేవలం కొన్ని ప్రత్యేకమైన పాత్రలకి మాత్రమే వినియోగించుకోవడం అన్యాయం. వాళ్లకి కూడా సరిసమానమైన వేషాలు సిచ్చి ప్రోత్సహించాలి' అంటుందామె.

నల్లజాతి హక్కులగురించి క్లియో ఉద్రేకంగా మాట్లాడుతుంది. దక్షిణాఫ్రికాలో టెలివిజన్‌లు రాగానే తమ జాతి నటీనటులకి ఎక్కువ అవకాశాలు లభిస్తాయనే ఆశాభావం ప్రకటించింది. నవ్వే

(61వ పేజీ చూడండి)

ప్రశ్నోత్తరం

...కె.రామలక్ష్మి...

[illegible]

ఏమంటి జీవితంలో ఒకానొ వోటి వోయాక, గెలుపు అనేది ఉంటుందా ?

ఎందుకుండదు? వోటమి సోపానా లెక్కి ఎక్కి— విజయరథం సారథ్యానికి దారి.

టి. వి. ఆర్, చినగొల్లపాలెం

పూర్తి చిరునామా రాయమంటారు. వెందుకో చెప్తారా ?

ఎందుకేమిటి? ఎవరు ఎక్కడినుంచి రాశారో తెలుసుకుందుకు! పూర్తిపేరు చిరునామా లేని ఉత్తరాలు చూడ్డం పడదు.

ఎస్. ఎ. ఏ, ఇల్లెందుకాలరీస్

దుఃఖాన్ని చూసి మనకు దుఃఖం ఎక్కువ అవుతుంది ఎందుకు ?

మనకి దుఃఖం ఎక్కువ అవదు. ఆ పరిస్థితుల్లో మనని మనం వూహించుకోవడం వల్ల దు.ఖం అతిశయించినట్టు అనిపిస్తుంది. మీకు తెలియదా. 'ఏడుస్తే, ఒక్కడివే ఏడుస్తావు. నవ్వితే—నీతోపాటు పలుగురూ నవ్వుతారు' అన్న సామెత.

కె. జె. ఎమ్, అనంతపురం

ఆడది అర్థం కాదంటా రెందుకు ?

మీ మగవాళ్ల రొమాంటిక్ ఊహాలే ఆడదాన్ని మిస్టరీగా చేస్తాయంతే.

ఎఫ్, నెల్లూరు

అందమైన స్త్రీకి, మంచుకి తేడా ఏమిటి ?

స్పందన.

బిహెచ్. వి. కె, వెంకటగిరి

ఆరాధన ప్రేమ వీటి సమన్వయం? రెంటికీ ఆంతర్యం ఏమిటి ?

ఆరాధన కొంచెమేనా లేకపోతే ప్రేమ పెరగదు.

కె. ఎస్. ఆర్, గుడివాడ

నా బతుకు మూడు ముక్కలైంది. గీతాన్ని తల్చుకుంటే ఆరు చెక్కలవుతుంది .

ఆరుచెక్కలైన గతకాలం కంటె మూడు చెక్కలైన వర్తమానం సరిదిద్దుకోవడం సులభమేమో—ఆలోచించి దారి చూడు తమ్ముడూ.

వి. ఎస్. ఆర్, వి ఖపట్నం

కోటీశ్వరునికైనా ధనకాంక్ష పోదు. వెందుచేత ?

కోటీశ్వరుడికే బాగా తెలుస్తుంది—డబ్బు ఎంత త్వరగా తరిగి పోతుందో! అందుకే యింకా సంపాదిస్తూనే ఉండాలని తాపత్రయపడుతాడు.

మురా శర్మ, కడప

సరిగా జ్ఞాపకం లేదుగాని...54—55 ల్లో. అప్పుడు చూశాను మిమ్మల్ని... గోరాశాస్త్రితో నవ్వుతూనే పట్టుబట్టి ఏదో వాదిస్తున్నారు, మీరు చెప్ప తల్చుకొన్నది సున్నితంగాను, సూటిగాను చెబుతున్నారు. మీరెంత చెప్తున్నా గోరాశాస్త్రిగారు యాహ్యాఖాన్‌లాగా కొట్టిపారేస్తున్నారు. మీరు స్టూడెంట్‌లా ఉన్నారు. రెండుజడలు, నవ్వితే సొట్టలు పడే బుగ్గలు స్ఫార్కులు వస్తూ కళ్లు ఉరకలు వేస్తూ ఉత్సాహం...నేను మొదట గోరాశాస్త్రిగారి కిస్తే మీకివ్వమన్నారు ... తెలుగు స్వతంత్రలో నా రచనలు మూడోనాల్గో పడ్డాయిలెండి...అలాంటిమీరు గ్రాండ్ మదర్ ఇన్‌లా అయారంటే ఆశ్చర్యంగా ఉంది. ఆర్ద్ర రామలక్ష్మి మొన్నమొన్నటి పసివాళ్లేకదా !

మీ ఉత్తరం నన్ను నిజంగా చిన్న పిల్లని చేసింది శర్మగారు. మీకు తెలుసో తెలియదో. యిప్పటికీ ఆ గోరాశాస్త్రి అలాగే ఉన్నాడు — తల బద్దలు కొట్టుకువాదిస్తే తప్పించి ఆడదాని మాట వినడు! నా షష్టి పూర్తికి నా కూతురు పెళ్లి నా కిష్టం లేదు సార్, నేనూ వయస్సులో ఉండగానే పిల్లల సరదాలు గుర్తించ కల్గుతానని నా నమ్మకం. రియల్లీ అత్తగారైనందుకు గర్వంగా వుంది. బాధ్యతల బరువులు మోయడానికి పిరికితనం కాదు గాని సకాలంలో వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం కూడా తెలివి తేటలకు నిదర్శనం. ఏమంటారు?!

ఐ. పి. ఎస్. ఆర్, గుంటకల్

నా జీవితం దేవదాసులా వుంది. దాన్ని కళ్యాణ్‌గా (ప్రేమనగర్) మార్చదలిచాను. ఎలా మార్చాలి ?

ఇదిగో డైరక్టర్ ప్రకాశరావుగారికి కబురు పంపుతున్నాను సిద్ధంగా ఉండండి— షూటింగుకి!

వి. ఎస్. ఆర్, [illegible]

సహనానికి ప్రతిరూపం స్త్రీ అంటారు? మీరేమంటారు?

రోజులు మారాయంటాను.

ఎల్. ఆర్. యి. ఎల్, అనకాపల్లి

స్వార్థంలేని మానవుడు ఉన్నాడా ఏ కాలంలో ?

ఏ కాలంలోనూ లేడు.

ఎస్. ఏ. ఆర్, జెంషెడ్‌పూరు

మీ అమ్మాయికి మీలాగే కోర్టు సాక్షిగా పెళ్లి చేస్తారా ? అగ్నిసాక్షిగానా ?

కోర్టుసాక్షిగా, హితుల సాక్షిగా.

మీ జవాబులు చదువుతుంటే ముప్పాళ రంగనాయికమ్మగారి విమల జ్ఞాపకం వస్తుంది.

నన్నంత పరిశీలించిందనుకోను—రంగ!

కె. ఎ. డి, నెల్లూరు

ప్రేమలేని హృదయం ఎలాంటిది ?

ప్రేమానురాగాలు లేని హృదయం—ఊబ్బు లేని పర్సు లాంటిది!

కె. కె, ఇల్లెందు

నేను చాలాకాలం స్త్రీలు అబలలని నమ్మాను...కాని ఆమె చాటుగా దాచిన నిజస్వరూపం రాక్షసి.

అలా ఆమెగారి నిజస్వరూపం చూపించ వలసిన అవసరం ఎందుకు కల్గించావు తమ్ముడూ?!

పి. ఎ. ఎమ్, మునగపాక

ఎందుకో నాకు మీమీద విపరీతమైన కోపం వచ్చేస్తుందండీ !

పది దాకా లెక్కెట్టు తమ్ముడూ — కోపం తగ్గిపోతుంది.

ఎన్. ఎస్. ఎమ్, తుమ్మలపాలెం

ఈ కాలములో బొజ్జలు ఎక్కువగా వస్తున్నాయి దాని నివారణోపాయం ?

వారు —త్రాగు బీరు!! తగ్గిస్తే సరి!

జె. ఎర్, టిటాగర్

నేను తెలుసుకోవచ్చునా మీకు ఎంత మంది సంతానం ?

ముగ్గురు.

ఎన్. ఎస్. ఎల్, కాకినాడ

ఆడదాన్ని ఏమిటి సంతృప్తి పడేలా చేస్తుంది ?

కొంచెం ప్రేమా, కొంచెం సహకారం ఆడదాన్ని ఎంతగానో మెప్పిస్తాయి.

ఫిజిక్సు మేష్టారు



పరంధామయ్య ఎమ్. ఎ, ఎల్‌టి ఫస్టు క్లాసుగారి జీవితమంతా పరులకే అంకితమై పోయింది. ఆయన పాతికేళ్ళు హైస్కూల్లో ఫిజిక్సు పాఠాలు బోధించి 'రిటైయిర్' అయి, ట్యుటోరియల్ కాలేజీలోచేరి అక్కడ పదేళ్ళుగా అదే పని చేస్తున్నారు. ఎమ్. ఎ. ఎల్‌టి ఫస్టుక్లాసుగదా హైస్కూల్లో ఎందుకు చేరారంటారేమో, అది అంతే. ఆయన హైస్కూల్లోనే చేరాలనుకున్నారు. చేరారు. ఆయనకి చిన్న పిల్లల్లో చిన్నవాడిగా కలిసిపోవడం, వాళ్ళని పిక్నిక్కులు ఎక్స్‌కర్షన్‌లకి పట్టుకెళ్ళడం కబుర్ల మధ్యనే విజ్ఞాన విషయాలు చెప్పడం, మనస్సు లేతగా వున్నప్పుడే విశాల దృక్పథాల వైపు మళ్ళించాలని ఆయన తాపత్రయ పడతారు. ఫిజిక్సు మేష్టారవ్వా ఫిజిక్సు క్లాసన్నా పిల్లలకు సరదా. మేష్టారుక్లాసు లవ్‌లీగా వుంచుతారని, ఒకసారివింటే యింటి దగ్గర పుస్తకం తెరవకపోయినా అర్థమై పోతుందని ఫిజిక్సు తేలికని చాలా ఇంటరెస్టింగ్ సబ్జక్టని అనుకుంటారు, అంత కొరకరాని సబ్జక్టుని తేలిగ్గా బోధించడం పరంధామయ్యగారి ప్రత్యేకత మరి. 'పిల్లలు చదవరా? మేష్టారే చదువుతారా?' అని అప్పుడప్పుడు ఆయన భార్య రుక్మిణమ్మగారు విస్తుపోతూ వుంటుంది, ఆయన మర్నాటి పాఠం ప్రిపేరు చెయ్యంది క్లాసుకి వెళ్ళరు, రాత్రి 11 గంటలవరకు వుదయం ఆరునుండి ఎనిమిదిన్నర అయ్యే వరకు ఆయన కూర్చున్న బాసినపట్టు విడవరు. మర్నాటి పాఠం ప్రిపేరు చెయ్యడం, ప్రశ్నాపత్రాలు రాయడం జవాబులు దిద్దడం మంత్లీ టెస్టులు, మళ్ళీ టెస్టులతో ఆయనకి క్షణం తీరికవుండదు. సెలవ రోజుల్లో స్పెషల్ క్లాసులు. ఉపాధ్యాయుల యెడల గవర్నమెంటువారు వుదాసీనంగా వున్నా చాలీ చాలని జీతాలు యిచ్చినా వారిచ్చే జీతానికి రెండింతలుగా కష్టపడే ఈ భర్తగార్నిచూసి భార్య వుస్సు

రంటుంది. 'రోజుకి ముప్పయిగంటలున్నా మీకు పని వుంటూనే వుంటుంది. మీకు విశ్రాంతి ఎప్పుడ'ని భార్య విసుక్కుంటుంది అందరు ఓవర్‌టైంచేసి డబ్బు పుచ్చుకుంటారు. స్ట్రైకులుచేసి జీతాలు బోనస్సులు పెంచుకుంటున్నారు. మేష్టర్లు స్ట్రయికు చెయ్యరు. ఒకనెల స్ట్రయికునుండి జీతం రాకపోతే వస్తుండాలి ఒక నెలేమిటి? రెండు రోజులు జీతం రావడం ఆలస్యం అయినా కటకటలాడిపోవాలి గదా. యిహ వీళ్ళు స్ట్రయికులేం జేస్తారు. వీరు భావి పౌరులకు అణుకువ విధేయత నేర్పవలసిన వారుగదా! స్ట్రయికంటేనే అదోరకం అల్లరి అవిధేయతగా తోచికూడా అందులో చొరబడలేరు. పైగా గవర్నమెంటుకూడా జాతికి వెన్నెముకైన ఉపాధ్యాయుల్ని గుర్తించామని మనదేశంలో వుపాధ్యాయులు 'పూర్లీ పెయిడ్' అని చెప్పకోడం సిగ్గుచేటని వారి జీతాలు పెంచడానికీ, ముసలితనపు పెన్షన్‌ను గ్రాట్యుయిటీల గురించి ఆలోచిస్తూనే వున్నామని వొకేరకం క్వాలిఫికేషన్ వారికందరికి జీతాలు వొకేలా వుండేలా చేస్తామని వీరి వెన్ను రాస్తూనే కాలాయాపన చేస్తున్నారు గదా అనుకుంటూ భార్య తలపోసింది. రమణమ్మగారు ఆధునీకమనే చెప్పాలి. ఆవిడ ప్రభ, పత్రిక చదువుతుంది. వంటా వార్పులకు ఫలాని వస్తువు తయారీకి ఫలాని వారు యిచ్చినకొలతలు సరియైనవికావని ఖండిస్తుంది ఆవిడ 'శుచి—రుచి' అని వంటింటి కళమీద హస్తపాకంమీద మూడొందల పేజీలు పుస్తకం రాసారు. యే యే దేముళ్లకు యేయేరకం పిండివంటలు పెట్టి ప్రసన్నులని చేసుకోవాచ్చో రాసారు. అన్నిరకాల వూరగాయలు డీల్ చేసారు. ఆ పుస్తకం హోంసైన్సుకి టెక్స్టుబుక్‌గా పెట్టించాలని అభిలాష పడుతోంది. ఎవరి ప్రాపకమేనా లభిస్తే అదెంతపని? ఆవిడ క్లబ్బులో పావలా మెంబరు. క్లబ్బు యాక్టివిటీస్‌లో పాల్గొంటుంది. అనగా శ్రీరామనవమి వినాయక చవితి వరలక్ష్మీవ్రతం యిత్యాదులకు అటుకుల పులిహోరకిసోపు, ఆవిడే దగ్గిరుండి చెప్పాలి. అప్పుడే దానిరుచి. స్వాతంత్ర్య దినంముందు రూపాయి మెంబర్లు, లైఫ్ మెంబర్లు, లైఫ్‌మెంబరు ప్లస్ లైఫ్

ఖరీదైన మేష్టారు

ప్రెసిడెంటుగార్లతో కలెక్టరు గారింటికి వెళ్తుంది, ఆయన భార్యని జెండా ఆవిష్కరణకి ఆహ్వానించేందుకు మెంబర్లందరికి రమణమ్మగారంటే చాలా గౌరవం. చాలా చమత్కారంగా మాట్లాడుతూ అందర్నీ నవ్విస్తుంది. అందరితాలూకూ కాకపోయినా చాలామంది తాలూకు పిల్లలు మేష్టారిగారివద్ద చదువుతున్నవారే స్వల్పకాలంలో ప్రైవేటుగా మెట్రిక్‌ప్యాస్ అయిపోతారని చాలామంది పిల్లల్ని ట్యుటోరియల్ కాలేజీలో చేరుస్తారు. కొందరు మెంబర్లు ఈవిణ్ణి పేరుపెట్టికాక మేష్టరమ్మగారనే పిలుస్తారు.

మేష్టారు పద్మాసనంలో కూర్చొని రాసుకుంటుంటే రమణమ్మగారు చూసి 'ఈయన పూర్వజన్మలో ఋషికాదు గదా! పాపం తపోభంగమై వుంటుంది. యేస్త్రీని కన్నెత్తి చూడరే? తపోభంగం ఎల్లా అయి వుంటుందో? చూడకపోవడమే ఎవర్తికో కినుక గల్పించి శపించివుంటుంది. ఆస్త్రీనే నేమొ! ఆయన్ని ఈ భూలోకంలోకి లాక్కొచ్చి ఆయన సహధర్మ చారిణి నయాను!!'

మేష్టరుగారు తన్ని రంభఅన్న రోజులు జ్ఞాపకం వచ్చాయి. మేష్టారికి దగ్గరగా జరిగి ఎందుకండి రాత్రి పగలుఅంత కష్టపడతారు? అర్ధశతాబ్దమై చెప్తున్న పాఠమేయైనా రోజూ తయారు చేసుకోవాలా? పోనీ ఆ రాసే నోట్సుయినా అచ్చు

> ## తూర్పు ప్రసవించిన మార్పు
>
> మతోన్మాద కాష్మీర్లో
> నిర్మించిన పంజరాన
> మానవతకు నిర్బంధం
> ఎన్నాళ్లిక సాగుతుంది?
>
> పాకిస్తాన్ రాబందుకు
> తెగిపోయిందొక్క రెక్క
> నిరంకుశుల రాజ్య చక్ర
> మిక విరిగిందొక్క పక్క
>
> — మిరియాల రామకృష్ణ

వేయించరాదు డబ్బేనా వస్తుందీ?

'ఇదిగో నేను యేభై యేళ్ళ బట్టి చెప్తున్న పాఠమేయైనా వొక్కరికే చెప్పడం లేదు చూడూ! ప్రతియేడు పిల్లలు మారుతూ వుంటారు. అందరి గ్రహణ శక్తి వొక్కలాగవుండదు. అందరికీ బోధపడేట్టు చెప్పడానికి నేను రోజూ నేర్చుకుంటూనే వుండాలి. ప్రతివొక్కడి విషయం నేను జాగ్రత్తగా కనుక్కుంటాను. వీళ్ళకి పరీక్షలో ఆఖరిమార్కు అరవైయేనా రాకపోతే ముందు ముందు ఎల్లా బాగుపడ్తారు?'

మేష్టారు రోజూ యింత దీర్ఘోపన్యాసం యివ్వరు. ఇది నోవారెప్పుడో అన్నవిషయం. రోజూ అయితే ఆయనచెప్పే జవాబు 'దయచేసి నన్ను మాటల్లోకి దింపకు' అంటారు. అది ఆయన భార్యనుద్దేశించి మాట్లాడే మొదటి మాటైతే రెండోది 'వంటయిందా?' అని, మూడోది 'తలుపేసుకో' ముత్యం ఈ మూడు మాటలే ఆయన రోజూ భార్యతో మాట్లాడేవి. ఆవిడ 'వంటయింది రండి. గోరు చిక్కుడు ఆవపెట్టాను. కాస్త ముందుగావచ్చి తృప్తిగా భోంచెయ్యండి ఈపూటయినా' అని పిలుస్తుంది. ఆయన అదిగో యిదిగోనని వచ్చేప్పటికి ఆలస్యమై ఆదరాబాదరా భోంచేసి వెళ్ళిపోతారు. పాపం ఆ యిల్లాలు 'ఈయనకి కూరవుడకేసి పడేసినా ఆవాముక్క గుండలు పెట్టినా వొకటే'నని చింతిస్తుంది.

* * *

'నమస్కారం మేష్టారూ! నేను నరసింహారావుని. మీకు థర్డ్‌పీరియడ్ లీజర్ అని మా రామం చెప్తే కలుసుకుందామని వచ్చాను. మానెవ్వూ రామం ప్రీమెట్రిక్‌లో వున్నాడు. నేను...చీఫ్ యింజనీరుగా వుంటున్నాను. మిమ్మల్ని చూస్తే నేను చదువుకునేరోజులు జ్ఞాపకం వస్తున్నాయి. మీరేం మారలేదు మేష్టారూ' అన్నాడు వోల్డ్ స్టూడెంటు నరసింహారావు.

'...అల్లాగా ప్రయోజకుడవైనావు. నాకది గర్వంగావుంది. నాకు మీరెవరో సరిగా గుర్తురావడంలేదు సుమా, ఎంత ప్రయత్నించినా' అన్నారు, మేష్టారు.'

'జానుసార్ పిల్లలకి మేష్టర్లు గుర్తున్నట్టు మేష్టర్లకి ఎల్లా వుంటారులెండి,

రోజు కొక చెంచా- శక్తిని వృద్ధి చేస్తుంది



మంచి కను దృష్టికి

సిరప్ మినాడెక్స్‌లో విటమిన్ ఏ కలదు. కంటి యొక్క దివ్యమైన దృష్టి కొఱకై రోజుకు 1 చిన్న చెంచాడు సిరప్ మినాడెక్స్ చాలును.

ఆరోగ్యకరమైన రక్తం:

సిరప్ మినాడెక్స్‌లో ఐరన్ కూడ గలదు. భారతదేశంలో అత్యధికులు (80%) ఐరన్ లోపించిన ఆహారం భుజిస్తున్నారు. కావున 1 చిన్న చెంచాడు సిరప్ మినాడెక్స్ అతి త్వరగా ఆ లోపాన్ని నింప గల్గుతుంది.

దృఢమైన ఎముకలు:

సిరప్ మినాడెక్స్‌లో విటమిన్ డి కూడ గలదు. ప్రతి రోజూ 1 చిన్న చెంచాడు సిరప్ మినాడెక్స్ తీసుకొన్నచో ఎముకలకు మంచి దృఢత్వమును కలుగజేస్తుంది. గుర్తుంచుకోండి. రోజూ 1 చిన్న చెంచాడు నారింజ రుచిగల మినాడెక్స్ బిడ్డకు మూడంతలు ఆరోగ్యరక్షణ నిస్తుంది.

సిరప్

మినాడెక్స్®

ఒకే చెంచాలో మూడు గుణములుగల టానిక్

గ్లాక్సో

CMGM-4,244 Te

ఒకరా పదిమందా వింతమందినని జ్ఞాపకం వుంచుకోగలరు. నాతో మరో యిద్దరు కుర్రాళ్ళు రెడ్డి, సూర్యనారాయణ, ముగ్గురం కలిసి తిరిగేవాళ్ళం. నాచేతిలో ఒరో మీటర్ వోసారి విరిగిపోయింది...'

'ఔనౌను జ్ఞాపకం వచ్చింది. అప్పుడు మీరు సన్నగా వుండేవారు' అన్నారు మేష్టారు. మేష్టారికి ఎవర్ని నువ్వనాలో ఎవర్ని మీరనాలో ఎప్పుడూ ఆలోచించరు. చాకల్ని మంగల్ని కూడా 'మీరు' అండం కద్దు. భార్య నాట్య భంగిమలో నోటిమీద వాయించుకుని ముక్కుమీద వేలేసుకుని మేష్టార్ని వారిస్తూ వుంటుంది.

'ఆ సీతారామిరెడ్డేగదా యిప్పుడు మీ విద్యామంత్రి. సూర్యం కూడా కలకత్తా...'

'యేమిటీ! నా స్టూడెంటేనా విద్యా మంత్రి బాగా జ్ఞాపకం చేసావు. నేను యిప్పటి సెకండరీ ఎద్యుకేషన్‌లో తేవలసిన మార్పుల గురించి టెక్స్టు బుక్కుల లోపాల గురించి ఆయనకి వో కాగితం పంపాలనుకుంటున్నాను. ఈ వూరు చాలా సార్లు వస్తూనే వుంటాడు. వచ్చేనెల్లో రావాలి కూడా. సీతారామస్వామి కల్యాణం యేటా చేయిస్తాడు. నాకాగితం స్వయం గానే యిస్తాను.'

వోల్డు స్టూడెంటు అవి ఇవి చెప్పాడి మేనల్లుడి చదువు ఎల్లా వున్నది కను క్కొని సంతృప్తి పడి వెళ్ళిపోయాడు.

ఫిజిక్సు మేష్టారు

'నేను రామారావుని...మీరు అప్పటికీ యిప్పటికి మారలేదు మాష్టారు...'

'నమస్కారం మేష్టారూ, నేను వెంకట రమణని...మీరు అప్పటికి యిప్పటికి మార లేదు...'

నేను నేనంటూ చాలామంది మేష్టరు గారి వద్ద చదువుకున్న వాళ్ళు పెళ్లి పందిట్లోనో, స్టేషన్‌లోనో, హాస్పటల్ లోనో రోడ్డు మీదో కనిపిస్తూ వుంటారు ఫలాని చోట పనిలో వున్నామని సెలవమీద వచ్చామని పలకరిస్తారు.

నాకు జ్ఞాపకం రాలేదనో, కొద్దిగా జ్ఞాపకం వస్తోందనో 'ఆరి భడవా నువ్వు జ్ఞాపకం లేకేమి'? అనో ఆయా వ్యక్తు లికి సమాధానం యిచ్చి పైకి వచ్చినం దుకు అభినందించి పంపుతారు.


వో సారి మేష్టారు చెవిపోటని హాస్ప టల్‌కి వెళ్ళారు. అక్కడ డాక్టరు 'మీరా మేష్టారూ! యింతసేపు అవతల క్యూలో కూర్చోపోతే తిన్నగా లోపలికి వచ్చేలేక పోయారా? నేను తెలవదూ? ప్రకాశాన్ని. యిరవై ఎనిమిది నుండి ముప్పయివొకటి సంవత్సరం వరకు మీ దగ్గర చదివాను.' అని కబుర్లుచెప్తూ చెవి కడిగి చిన్న సీసాలో చెవికి చుక్కల మందు వేసి యిచ్చారు. 'ఈమాటు యే అవసరం వచ్చినా రండి మేష్టారు, ఫలాన చోట వుంటున్నాను. మీరు అప్పటికీ యిప్పటికీ యేమీ మారలేదు' అని మేష్టార్ని పంపిం చాడు. వో రోజున మేష్టారు యింటికి వస్తుంటే త్రోవలో ఆయన ముందు వో కారు ఆగింది. అందులోని వ్యక్తి 'ఎక్కండి మేష్టారూ' అన్నాడు. 'మీ యింటి దగ్గర దించుతాను. మీ యిల్లు కనుక్కోవాలని మీరు యిక్కడ వున్నారా లేదా అని ఆలో చిస్తున్నాను. నేను మీ స్టూడెంటు సుబ్బా రావుని ఈ వూరు స్టేట్‌బ్యాంకు యేజెం టుగా ట్రాన్స్‌ఫరై వచ్చాను. నా సన్‌ని మీ స్కూల్లో చేర్చాలనుకుంటున్నాను' అని చెప్తూ కావలసిన భోగట్టా స్వీకరించి ఆయన్ని యింటి దగ్గర దిగబెట్టాడు.

భార్యామణి ఎదురొచ్చి 'ఎవరిదండీ కారూ' అంటూ ప్రశ్నించింది.

'నా వోల్డు స్టూడెంటుట నాకు జ్ఞాపకం రాలేదు. ఈవూరు స్టేట్‌బ్యాంకు యేజంటుగా ట్రాన్‌ఫరై వచ్చాట్ట. కొడు కుని మా స్కూల్లో చేరుస్తానంటున్నాడు.

'మీరు ఎవర్నీ జ్ఞాపకం పెట్టుకోరండీ మరీనూ. పోనీ సమయంలో సమయం మన శేషగిరి మాట చెప్పలేక పోయారా? పైకి ప్రొమోషన్ యిప్పించగలడేమో? ఒక బ్యాంకి కాకపోతేనేం వాళ్ళకీ వీళ్ళకీ యేవో వుంటూనే వుంటాయి. ఎక్కడికీ తిరగక్కా ర్లేదు తగు మనుష్యులు మీ వద్దకే వస్తు న్నారు. కాని మీకు యిల్లని పిల్లలని యేమీ జ్ఞాపకం వుండదేమో. మీరు బాగుపడ లేదు సరే సరి. కాస్త అబ్బాయినేనా పైకి లాగండి. పెద్దపిల్లలిద్దరికీ మా అన్నయ్యే సంబంధాలు తెచ్చి పెళ్లిళ్ళు చేసాడు. అప్పుడూ నామాట వినలేదు. యిప్పుడేనా చిన్నమ్మడిమాట జ్ఞాపకం పెట్టుకొని మీ స్టూడెంట్లల్లో చురుకైన వాడిమీద వో కన్నేసి వుంచండి.'

రమణమ్మగారి ఆలోచనలన్నీ ఈవాళ చాలా హుషారుగా సాగుతున్నాయి. ఆవిడకి నాలుగు లక్షలొచ్చి చేతిలో పడ్డట్టే వుంది. యిప్పుడే అరగంట క్రింద తనూ రుక్మిణమ్మగారు, సూర్యకాంతం, రాంబాయి గార్లు నలుగురుకూడి నాలుగు పావలాలు వేసుకొని వుమ్మడిగా పదిహేడు లక్షల లాటరీ టికెట్టు కొన్నారు. ప్రైజు డబ్బు నలుగురూ సమానంగా పంచుకుంటారు.



రమణమ్మగారు డబ్బు రాగానే ముందు చెయ్యవలసిన కార్యక్రమాల్లో ముందుది రెండు గదుల వాటాలోకి మార్చారు, ఐదుగదుల యిల్లు కట్టడం పూర్తి అయే దాకా ముందు యిల్లు మారాలి, మేష్టారికని ప్రత్యేకం వో గది వుండాలి. ఆయన మంచం క్రిందే పప్పుడబ్బాలు, కూరలకట్టలు వుండవలసిన అవసరంగాని రాత్రి పూట ఎలకలు మా మీదనుండి పరుగులెట్టవల సిన అగత్యంగాని వుండకూడదు వంటిల్లు కాస్త పెద్దదుండాలి. అప్పుడందులోనే డబ్బాలు, తట్టలు మంచినీళ్ల బిందె యిమిడిపోతాయి. పాపం శేషగిరి ఆ చిన్న కొట్లో స్నేహితుడొస్తే కూర్చోమనడానికి కూడా లేకుండా తంటాలు పడుతున్నాడు తీసుకునే యింటికి నూరురూపాయలు అద్దె అవుతే అవుగాక. తన మనసులో మాట దాచుకోలేక భర్తగారితో చెప్పింది. 'మీకు యిల్లు కట్టించాలని కార్లో తిప్పాలని నేను ఆలోచిస్తూ వుండగా మీరు కార్లో దిగారు! అది చాలా శుభసూచనగా నా కనిపిస్తోంది' అంది.

'చూడూ! నీ దగ్గర బంగారం యేమైనా మిగిలించేవా అమ్మాయి. కాసు ధర బాగుంది బ్యాంకిలో వేసుకుంటే వడ్డీయేనా వస్తుంది. మెళ్లో ఆ మూడుపేటల గొలుసెందుకూ? ఆనక యే సినిమాహాల్లో ఎవడేనా వస్తువు తెంపుకుపోతే ప్రాణం వుసూరుమంటుంది.'

'నేను సినిమాకి వెళ్లి ఎన్నేళ్లయిం దండీ? పోనీ ఈవాళ తీసుకువెళ్లి అమా టనండి!'

'అబ్బో నాకు రావడానికి కుదర్దు. ఇరవైమూడో తారీఖునుంచి పిల్లలకి పరీ క్షలు, ప్రశ్నలు స్పెస్లు చెయ్యాలి బస్సులో తిరుగుతూనే వున్నావుగా అందు లోనే గొలుసు తెంపుకోగలరు జాగ్రత్త' అన్నారు.

'ఘరానాగా దొంగ యింటికే రావొచ్చుగా? 'తే బంగారం' అని కత్తి చూపిస్తే యేంచేసేది? నాదగ్గర బంగారం లేదంటే 'ఎక్కడ దాచావ్' అని కొడ్తా డని ముందు జాగ్రత్తకి కొంచెం చిలకల పూడి బంగారం వుంచాను.'

మేష్టారు భార్యమెళ్లో గొలుసు తాకి చూస్తూ 'యిది బంగారంకాదూ?' అన్న ప్పుడు ఆయన మొహంలో విచారరేఖ స్పష్టంగా కన్పించింది.

ఆవిడ మాట మారుస్తూ 'మీరు యేడాదికి ఎనభైమందికేనా విద్యాదానం చేసివుండరా? ఈ ముప్పైఐదేళ్ళల్లో ముప్పైఐదు ఎనభైలు రెండువేల ఎని మిది వందలమందిని విద్యావంతుల్ని చేసి పైకి పంపారు. వోల్డ్‌బాయిస్ అంతా తలో పదీ ఐదూ వేసుకుని మీకు సన్మానంచేస్తే అధమపక్షం యిరవైవేలు. అవి మీ చేతిలో పోస్తే ఎంత బాగుం టుంది?'

'సన్మానం నా వొక్కడికేనా మిగతా సబ్జెక్టులు చెప్పిన పదిమందికీ కూడానా' అన్నారు మేష్టారు.

'నవ్విస్తూనే పాఠం చెప్తారు మేష్టారు' అనుకుంది యిల్లాలు.

• * *

నిరుటికంటే సీతారాముల కళ్యాణం బాగా జరిగిందని చెప్పుకున్నారు. పందిరికే పదివేలు ఖర్చయిందని చెప్పుకున్నారు మంత్రిగారి చేతికి ఎముక్క లేదన్నారు. పంచరత్నాలు రాసిన ఐదుగురు

[..]రత్నాల్ని సన్మానించి శాలువలు నూట పదహార్లు యిచ్చారుట. ఇంకా పురోహితులని పూజార్నికూడా సత్కరించారుట.

'వందరికి పదివేలు తగలేస్తాడా? దేముడికి యివ్వడు పెళ్ళాందుకు? యింతమంది బిడ్డలకి తిండిలేకుండా చేసాడే? మళ్లీ పెళ్ళాంతో కులుకుతాడా' అంటు మంత్రి గారి ప్రత్యర్థులు తిట్టారు. రోడ్ల ప్రక్కని ... మీద పడుకునే అలగా జనంఅంతా ఆరాత్రి వందిట్ల విద్యుత్ దీపాలూ చూస్తూ మేల్కొనే వున్నారుట!

మేష్టరుగారు మంత్రిగార్ని కలుసుకున్నారు. ఆయన ఎదురొచ్చి సాదరంగా తీసుకువెళ్లి తన కెదురుగా సోఫాలో కూర్చోబెట్టారు. ఆయన యిచ్చిన కాగితం తప్పకుండా పరిశీలిస్తా నన్నారు. ఉపాధ్యాయుల జీతం, గ్రేట్యుయిటీల విషయం చాలా పట్టుదలగా వున్నారుట. ఉపాధ్యాయుల విశిష్ట సేవకి కూడా సాలీనా రెండు వేలు రొక్కం అవార్డు ఏర్పాటు చేస్తారుట. 'మీ మాటముందుగా నాకు జ్ఞాపకమే' అంటూ చెప్పి 'మీరు అప్పటికీ యిప్పటికీ యేమీ మారలేదు మేష్టరూ' అన్నారు. మంత్రిగారు మల్లెపువ్వులాంటి తెల్లని ఖద్దరుకోటు, ఎక్కడా నలగలేదు, వేసుకునున్నారు. మేష్టారు తన కోటువైపు వొకసారి చూసుకున్నారు. 'నేను వుద్యోగంలో చేరాకా యిది మూడో కోటు. కుట్టించి మూడేళ్లయింది. రంగు వెలిసింది. క్రొత్తగా వుండగా ఎవరూ చూడ్డం పడలేదు. అందుకే నాలోమార్పు ఎవరికీ కనిపించడం లేదు' అనుకున్నారు మనసులో. మంత్రిగారి మాటలు అబద్ధాలేమొ అనిపించినా తియ్యగా వున్నాయి. యేమో! వొకవేళ నిజం, కాకూడదూ అనుకున్నారు. సంతోషంగా వుంది. అతి సంతోషంవల్ల కూడా మేష్టరికి నీర్సం వచ్చినట్లయింది. కొంతసేపు మాటలయ్యాకా మంత్రిగారిచ్చిన కాఫీ బిస్కట్లు తిని 'వెళ్లొస్తా'నని లేచారు.

మంత్రిగార్కి తన మేష్టారిమీద వున్న గౌరవానికి నిదర్శనంగా, కూడా వెళ్ళి కారెక్కించి యింటికి పంపేరు.

'యేమండీ మంత్రిగారి కబుర్లేమిటి? నా 'శుచి—రుచి' మాట చెప్పారా? అదేమండీ అల్లా వున్నారేం?' అంది భార్య వాలుకుర్చీలో జేర్లబడ్డ భర్తని చూసి.

'యేం లేదులే. యేదో కొద్దిగా నీర్సంగా వుంది.'

'అబ్బ! ఇహ ఆ స్కూలు మానేద్దురూ బాబూ' అంది భార్య.

'అబ్బే! మధ్యలో మానేస్తే పిల్లలు 'సఫర్' అవుతారు. వాళ్లకి అన్యాయం కాదూ? ఈ మార్చికి ఈ బాచ్ వెళ్లిపోయాక చూద్దాంలే' అన్నారు మేష్టారు. ●

వారఫలం

21-1-1972 శుక్రవారం మొదలు
27-1-1972 గురువారం వరకు

మేషం: మీరు శ్రమ పడినా, ప్రయోజనం ఉండదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో అనుకూలత లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి

స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృషభం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు తిరిగి బాగుంటాయి

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మిథునం: వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు

స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

కర్కాటకం: ఆస్తి వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి ప్రయాణాలు ఫలిస్తాయి స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—బంధుమిత్రులను కల్సుకొంటారు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది వారం మధ్యలో అనుకూల వార్తలను వింటారు విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

కన్య: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. పోటీవారితో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

తుల: వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయోజనం గల పరిచయాలు కలుగుతాయి, ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో ప్రయాణ మీది ప్రయోజనం మరొకరిది కావచ్చును.

స్త్రీలకు— ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. బంధుమిత్రులను కల్సుకొంటారు

వృశ్చికం. వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. వారం మధ్యలో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాహిత్యకళారంగాలలో ఖ్యాతి లభిస్తుంది.

కుంభం: సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి సజ్జనసాంగత్యం లభిస్తుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం మీ వాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సాధించగలదు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలోచనలు చేస్తారు.



జరిగిన కథ

లక్షాధికారి గారాలు ముద్దుబిడ్డ శశిరేఖ తండ్రి ఆదరంతో తనతోపాటే మెడిసిన్ చదువుతున్న ప్రసాదును ప్రేమిస్తుంది. యుద్ధరంగంలో సైనికుల చికిత్సకోసం ప్రసాదు వెళ్తాడు. విరహంతో తల్లడిల్లుతున్న శశిరేఖను స్నేహితురాలు వాణి అనునయిస్తుంది. వాణికి శశిరేఖ రహస్యమంతా తెలుసు. అందుకే ఆమెని ఎగతాళి పట్టించింది. రేఖ గురించి ఆలోచించుకుంటూంటే ఆమె పెళ్లిచూపుల తతంగం జ్ఞాపకం వచ్చింది. తలుచుకుని బాధపడ్డాడు ప్రసాద్. ఏక్సిడెంటూ రక్తదానం జ్ఞాపకం వచ్చి సంతోషించాడు.

6

నా విచారానికి అంతులేదు. చక్కని చంద్రబింబంలాంటి రేఖాదేవి. ముఖం యిప్పుడు ఎంతో అందవికారంగా తయారైంది. రేఖాదేవి బాధను చూడలేకపోయాను. ఎంతో చలాకీగా తను నవ్వుతూ యితరులను నవ్వించే ఆమె యిప్పుడు తన ముఖాన్ని యితరులకు చూపించడానికి ఎంతగానో బిడియపడుతూ ఉంది. తన గది వదిలిపెట్టి బయటికి రావడమేలేదు.

ఒకరోజు నేనే వారి గదికి వెళ్ళాను. నన్ను చూడగానే ఆమె తనచేతుల్ని ముఖానికి అడ్డుపెట్టుకొని వెక్కి, వెక్కి ఏడవనారంభించింది. ఆమెను ఆ పరిస్థితిలో చూసిన నా మనసు కరిగి నీరై పోయింది.

'అ...మ్మా...యి...గా...రూ...!' నెమ్మదిగా పిలిచాను.

'ప్రసాద్ నీకు నా ముఖం చూపించలేను. ఇక్కడికెందుకు వచ్చావ్? వెళ్లిపో... ఈ కురూపి నీకు ఎటువంటి సుఖసంతోషాలనూ ప్రసాదించలేదు.' దీనంగా నా కళ్ళల్లోకి చూస్తూ కన్నీరు కార్చింది.

'ఈ విధంగా దుఃఖించడం ఏ మాత్రం బాగాలేదు. నాకు కావలసింది మీ చల్లని మనసుగాని మీ రూపం కాదు. మీరు ఎప్పటికైనా, ఎలా ఉన్నా నా జీవనజ్యోతే!' కన్నీరు కొలకులనుండి జారుతూ ఉండగా అన్నాను.

'ప్రసాద్! ఏమిటి నీవంటున్నది? నాయీ వికృతరూపాన్ని చూస్తూ కూడా యింకా నన్ను ప్రేమిస్తూనే ఉన్నావా? నీవు నన్ను యింకా ప్రేమిస్తూనే ఉన్నా నేను మాత్రం నీ జీవితంలో ప్రవేశించి నీకు తీరని అన్యాయం చేయతలచుకోలేదు. వలుగురిలో నీకు అగౌరవమౌతుంది. ఏ జన్మలోనో చేసుకున్న పాపానికి నేను ఈ జన్మలో శిక్షను అనుభవిస్తున్నాను. నాకు రక్తదానంచేసి ఎందుకు బ్రతికించావ్...? ఆ ప్రమాదంలో చనిపోయినా బాగుండేది; ఇప్పుడు చూడు...నాకోసం ఎంతమంది బాధపడుతున్నారు? నీవు, నాన్నగారు, సీతమ్మ మిగతావారంతా— ఈ కొద్ది రోజులలోనే నాన్నగారు చిక్కి సగమయ్యారు. సీతమ్మ నన్ను చూస్తూ దుఃఖపడని రోజంటూ లేదు. నేనెవరిని సంతోషపెట్టడానికి జీవించాలి ప్రసాద్...? మరణిస్తే ఒకసారి ఏడ్చి ఊరుకుంటారు. నేను జీవించి జీవితాంతం మిమ్మలను బాధపెట్టడం నా కిష్టంలేదు' కన్నీటిచారలతో, ఉబ్బిన కళ్ళతో ఆమె ముఖం చూడడానికి ఎంతో దీనంగా కనుపించింది.

'అమ్మాయిగారూ...! మీరు అంత కఠినమైన మాటలు మాట్లాడి నా హృదయాన్ని రంపపు కోత కోస్తారా...? ఈ శరీరాలు అశాశ్వతమైనవి. మనసు లే ప్రధానం. రేపు నాకు మాత్రం ఏదైనా జరుగకూడదని...'

నా మాటలు పూర్తికానివ్వకుండా సున్నితంగా నా నోరు మూస్తూ 'ప్రసాద్! నీ ఈ మాటలు నీ మంచితనానికి నిదర్శనాలు. అటువంటి మాటలనుకొని నన్ను మరింత దుఃఖపెట్టకు. నీకు తగిన అందాల రాశిని, చక్కని చుక్కను పెండ్లాడి కలకాలం సుఖసంతోషాలతో కాపురం చెయ్యి. నిజమైన ప్రేమ త్యాగాన్ని కోరుతుంది... స్వార్థాన్నికాదు...నా మాట వినవూ' కన్నీరు జాలువారుతూన్న ఆ కండ్లలోని ఆవేదనను గుర్తించాను.

'మీరు ధైర్యం తెచ్చుకొని ఊరట చెందాలి. రాత్రి నేను ఒక నిర్ణయానికి వచ్చాను. మీ ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ చేస్తాను. మళ్ళీ మీ ముఖంలో చంద్రుని తలదన్నే కళా, కాంతులను చూడలేని నా

'ఈ జీవితమే వృథా..! ప్లాస్టిక్ సర్జరీని గురించిన థీయరీ అంతా స్టడీ చేశాను. కొంతకాలం ప్రాక్టికల్‌గా కూడా పనిచేసి ఆ తర్వాత మీకు ప్లాస్టిక్ సర్జరీ జరుపుతాను. మీరు ధైర్యంగా ఉంటే నాకు వేయి ఏనుగుల బలం వస్తుంది. మీ సంతోషాన్ని చూస్తూ నేను ఏదైనా చేయగలుగుతాను. మీరిలా దిగులుపడుతూ ఉంటే నాలో పెల్లుబుకుతూన్న ఉత్సాహమంతా నీరు కారిపోతుంది. మీ మాటలు నాకు భయాన్ని కలిగిస్తూ ఉన్నాయి. ఇటువంటి అఘాయిత్యమూ తలపెట్టనని మీరు నాకు మాట యివ్వాలి. మీ ముఖంలో సంతోష రేఖలు చూడడానికి నే చేయబోయే ప్రయత్నంలో నేనేమైనా ఫర్వాలేదు.' చేయి ఆమె ముందుకు చాస్తూ అన్నాను.

'ప్రసాద్! నీదెంత మంచి హృదయం?' నా ఒడిలో తల ఉంచి వెక్కి వెక్కి ఏడ్చింది.

'మీరిక నిశ్చింతగా ఉండండీ, ఈ క్షణం నుండి తిరిగి మీకు మీ పూర్వ రూపాన్ని ప్రసాదించే ప్రయత్నంలోనే ఉంటాను. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. పట్టుదలతో పనిచేస్తే సాధించలేనిదంటూ ఏదీ ఉండదు. మీరు మాత్రం ధైర్యం చెడవద్దు.' లాలిస్తున్నట్లుగా అన్నాను.

'ప్రసాద్! నీ మాటలు నిజమేనా...? మళ్ళీ నా మామూలు రూపం నాకు తేగలవా?' అని ఒక్క క్షణం సంతోషించి మళ్ళీ 'వద్దు ప్రసాద్...! నాకోసం నీవు అంత బాధ పడవద్దు. ఒకవేళ నీ కృషి ఫలించి నాకు మళ్ళీ మామూలు రూపం వస్తే నాన్నగారు నన్ను సుధాకర్ కిచ్చి వివాహం జరిపిస్తారో ఏమో? నాకు ఎంతో భయంగ ఉంది.' అనుమానపడుతూ అంది ఆమె.

ఆమె మాటలు అంటూ ఉండగానే పెదబాబుగారు గది లోపలికి వచ్చారు—

'లేదు తల్లీ! అలా ఎప్పటికీ జరగనివ్వను. మీ సంభాషణంతా విన్నాను. నా కళ్ళు తెరిపిళ్ళు పడ్డాయి. త్వరపడి నిర్ణయం చేశాను. మీ యిద్దరినీ యిక నా బొందిలో ప్రాణముండగా విడతీయను.' అని నా వైపు తిరిగి 'నాయనా ప్రసాద్! నీ ఋణం ఎలా తీర్చుకోగలనయ్యా? ప్లాస్టిక్ సర్జరీ గురించి ప్రాక్టికల్ స్టడీస్ [illegible] అక్కడ ప్లాస్టిక్ సర్జరీ యిన్‌స్టిట్యూట్‌లో నాకు బాగా తెలిసిన ఛీఫ్ సర్జను ఒకతను ఉన్నాడు. అతనికి లెటరు యిస్తాను.' అన్నారు పెదబాబుగారు.

'అలాగేనండీ...!' అని ఆ రోజే నాగ్‌పూరుకు ప్రయాణమయ్యాను. నా సర్వం ధ్యేయాలనూ ప్లాస్టిక్ సర్జరీపై కేంద్రీక [illegible] అక్కడ రెండు మాసాలు ఉండి ప్లాస్టిక్ సర్జరీలో మంచి నేర్పు సంపాదించుకోగలిగి పెదబాబుగారి మిత్రులైన డాక్టర్ భట్‌గారి ప్రశంసల నందుకొని వారినుండి మళ్ళీ పెదబాబుగారికి ఉత్తరాన్ని తీసుకొని యింటికి బయలుదేరాను.

హైదరాబాదు చేరగానే రేఖాదేవి ముఖా



[illegible] నా కృషి ఫలించింది. ముఖం స్కిగల మచ్చలన్నీ కన్పించకుండా మాయమయ్యాయి. పెదబాబుగారి ఆనందానికి, రేఖాదేవి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. [illegible]

ఈ సందర్భంగా పెదబాబుగారు [illegible] పెద్దఎత్తున ఏర్పాటుచేశారు. ఏర్పాట్లన్నీ చురుకుగా జరిగిపోయాయి. ఆ విందుకు అతిముఖ్యులైన బంధువులు స్నేహితులు మాత్రమే పిలువబడ్డారు. అందులో రవి, వాణికూడా ఉన్నారు. విందు చక్కగా ముగిసింది.

పెదబాబుగారు విందుకువచ్చిన అతిథుల నుద్దేశించి 'ఈరోజు నాకు పండుగ. అమ్మాయి రేఖకు పునర్జన్మ, ఆమె కోల్పోయినరూపం ఈ రెండూ తిరిగి ఆమెకు లభించాయి. జన్మదాత, రూపప్రదాత మరెవరోకాదు. మన ప్రసాదే! ప్రసాద్ రత్నంలాంటివాడు... ఆ విషయం ఎంతో కాలంనుండీ నే నెరుగుదును. అన్నిరంగాలలో ఆరితేరినవాడు. ఇతని నడవడినిగురించి శీలాన్నిగురించి ఎప్పటికప్పుడు నా క్లాసు మేట్సు అతని ప్రొఫెసర్సు తెలియపరుస్తూ ఉండేవారు. వారినుండి ఆ విషయాలు తెలుసుకుంటూ ఎంతగానో పొంగిపోతూ ఉండేవాడిని. అతనిని ఒక చక్కని డాక్టరుగా...నా నర్సింగుహోంకు భావినేతగా మాత్రమే ఊహించగలిగాను. అంతకుమించి మరోకదృష్టితో చూడలేకపోయాను. అదొక్కటే నావల్ల జరిగిన పొరపాటు. ఆ పొరపాటుకు కారణం కూడా ఉంది. నన్నాశ్రయించి బ్రతుకుతున్నాడు కదా అనే ధీమా...! నా అంతస్తుకు తూగలేడనే స్వార్థ చింతన ఈ రెండూ నా కళ్ళకు పొరలుగా ఏర్పడ్డాయ్... ఆ పొరలలోనుండి నా అంతస్తుకు సరితూగగల యువకులు తప్ప వేరే ఇంకెవ్వరూ కనుపించలేదు అందుకు భగవంతుడు నాకు ఈ విధంగా తగిన శాస్తి జరిపించాడు. నా పొరలను తొలిగించాడు... మరొక ముఖ్యమైన విషయం ... మా అమ్మాయి రేఖ...ప్రసాదు అంతకుముందే యిద్దరూ ఒకరిని మరొకరు గాఢంగా ప్రేమించుకున్నారు ఒకరిని విడిచి, మరొకరు ఉండలేని స్థితికి కూడా వచ్చారు అయినా ప్రసాద్ గాన్ని, రేఖ గాని నా అభి

గూడుచేరిన పక్షులు

ప్రాయాన్ని ఖండించలేదు. ఇద్దరూ వారిలో వారే కుమిలిపోయారు...బాధ పడ్డారు. చివరకు సుధాకర్‌తో వివాహ నిర్ణయం జరిగిన తర్వాత కూడా ఒకరికోసం మరొకరు ఆత్మత్యాగం చేసుకోనేందుకు సిద్ధపడ్డారే కాని ఆ విషయాన్ని నావరకు రానివ్వలేదు. వారిద్దరూ ఆ విధంగా నా నిర్ణయాన్ని గౌరవించారు. నా మాటకు విలువ నిచ్చారు. ఈ రోజులలో చదువుకుంటూన్న అమ్మాయిలతో పోలిస్తే...మా అమ్మాయి అలా నా నిర్ణయాన్ని ఖండించకపోవడం నాకు గర్వకారణమే! ఇక ప్రసాదు ... అవును...ఆ పొరలు కమ్మిన సమయంలో నేనేమైనా మాట జారితే జీవితాంతం బాధపడవలసి వస్తుందని ఊహించి

నేస్తం...!

రాష్ట్రాని కందని రహస్యాలెన్నో
రచ్చబండ రంగంలో రంగరించబడు
తున్నాయ్
వాటా నోటా నాని
వాటి ఆకారాన్నే కోల్పోతున్నాయ్!

నేస్తం — కాస్త
ఓర్పు వహించు
అదిలేకపోతే 'సమస్య'
నిలువునా దహించు—

అడిగేవాడికి చెప్పే వాడెపుడూ
లోకువే
పరిస్థితులకు ప్రశాంతతసిద్ధించాలంటే
సమయం 'వేకువే!'

కొన్ని వ్రణాలు శస్త్ర చికిత్సకుగాని
అంతు చిక్కవు
అనుకూలంగా వున్నా కాలం కలిసిరాక
పోతే
కొన్ని అనుకున్న వీ దక్కవు.....
విషయాన్ని రంగరింపు వల్ల
తీసుకు రావచ్చు కొసకు
వచ్చిన దాన్తో తృప్తి జెందు
వెళ్లకు పేరాశకు—

నేస్తం
కాస్త ఓర్చుకో
ఓర్పుతో నేర్పు
కూర్చుకో ....

—కొప్పర్తి రామారావు

[illegible] గలవాడే! రేఖ తనకు దక్కబోవడం లేదని తెలిసినప్పటికీ, తనకు ప్రాణాపాయం జరుగుతుందనికూడా సందేహించక ముందంజ వేశాడు...రక్తదానం చేశాడు... రేఖను రక్షించాడు. ప్లాస్టిక్ సర్జరీ నేర్చుకొని ఆమె ముఖంలోని వికార రూపాన్ని దూరం చేశాడు...నిజంగా ప్రసాద్‌వంటి యువకులు చాలా అరుదుగా ఉంటారు. నిస్వార్థ త్యాగానికి ఉదాహరణ ప్రసాద్! మా అమ్మాయి రేఖను ప్రసాదుకిచ్చి వివాహం జరిపించాలని నిశ్చయించుకున్నాను.' అని ఒక్కక్షణం విశ్రాంతిగా కూర్చున్నారు.

వారి మాటలు విన్న నలుగురూ నన్ను పొగడసాగారు. నేను సిగ్గుతో కుంచించుకు పోయాను...ఇబ్బంది ఫీలవసాగాను...


'పెదబాబుగారు నన్ను చాలా, చాలా పొగిడారు. అందుకు నేను అనర్హుణ్ణి నేను ఏదిచేసినా నా స్వార్థంకోసమే చేశాను. ఇందులో నన్ను గొప్పగా పొగడవలసినదేమీ లేదు. వారి కష్టాలలో భాగం పంచుకోవడం నా కనీస ధర్మం. దానినే వారు విలువలుపలువలుగా అల్లి ఎంతో గొప్పగా పొగిడారు. వాంటూ తనువు వారి ఉప్పు తిని పెరిగినది. నా ఈ ఉన్నతికి కారకులు వారు... అటువంటప్పుడు వారు నాకు చేసినదానిలో నేను వారికి చేసింది చాలా చిన్నసాయం వారి అమ్మాయి రేఖను నేను హృదయ పూర్వకంగా, సంతోషంగా స్వీకరిస్తాను' అని కూర్చున్నాను.

'నీ మాటలు నీ మంచితనానికి నిదర్శనం...ఇంకా ఆలస్యం చేయకు. ఈ ఉంగరాన్ని వీరందరి ఎదుట అమ్మాయికి తొడుగు. ఈ శుభఘడియకోసం ఎంతో కాలంనుండి ఎదురుచూస్తున్నాను త్వరగా కానివ్వు బాబూ!' అన్నారు పెదబాబుగారు ఉంగరాన్ని నాచేతిలో ఉంచుతూ.

ఆనందంతో వణుకుతూన్న చేతులతో ఉంగరాన్ని రేఖాదేవి వ్రేలికి ఉంచాను. చప్పట్లతో ప్రదేశమంతా ఒక్కక్షణం మారుమ్రోగింది. రేఖాదేవి, నేను పెదబాబుగారికి నమస్కారాలు చేశాం వారు మమ్ములిద్దరినీ నిండుమనస్సుతో ఆశీర్వదించారు ఈ విధంగా మా వివాహ నిర్ణయం జరిగిపోయింది

ఆరోజు రేఖాదేవి నా గదికి వచ్చింది.

కలిసి పయనించటం లాభదాయకం!



మీరు ఒక గుంపుగా ప్రయాణం చేస్తే ఎయిర్-ఇండియా వారి ఎఫినిటీ గ్రూప్ స్కీము క్రింద తక్కువ, చాలా తక్కువ ఛార్జీలు చెల్లించవలసి ఉండును.

ఎటువంటి గుంపులు ఇందుకు అర్హులు ?

మీ గుంపులో కనీసం 15 మంది సభ్యులైనా ఉండాలి. మీరంతా కనీసం 6 మాసాల పాటైనా ఒకే స్కూలు/కాలేజి, ఇన్‌స్టిట్యూట్, ఫర్మ్, క్లబ్, సొసైటీ, కార్పొరేషన్, అసోసియేషన్ లేక సమాఖ్యకు చెందినవారై ఉండాలి.

ఎటువంటి ప్రయోజనానికి ?

ఒక కాన్ఫరెన్స్ లేక కన్వెన్షన్‌కు హాజరవ్వటానికి గాని లేక కులాసా కోసం గాని మీరు ప్రయాణం చెయ్యదలచినట్లైతే మీకా తగ్గింపు సదుపాయం లభించగలదు. ఎయిర్—ఇండియా మీ గుంపులో భాగముగా మీ భార్య/భర్త మరియు పిల్లలను కూడా చేర్చటానికి అంగీకరించగలదు. నిజంగా మీరు ఎంతో డబ్బు—కొన్ని సెక్టర్లలో ఒక్కొక్క ఛార్జీ మీద రు. 2000 లకు పైగా—ఆదా చేసుకోగల్గుతారు.

జిఐటిని గురించి మీ ట్రావెల్ ఏజెంటును సంప్రదించండి. గ్రూప్ ఇంక్లూజివ్ టూర్ స్కీము క్రింద కలిసి ప్రయాణం చేసే 10 మంది గల గుంపుకు విమాన ఛార్జీలలో, హోటల్ బుక్కింగులలో, వివిధ ప్రదేశాలను చూడటానికి ఏర్పాటుచేసిన టూర్లలో తక్కువ రేట్ల ప్రయోజనం మీకు లభిస్తుంది. మీ ట్రావెల్ ఏజెంటు 21-రోజుల యూరపు పర్యటనను కేవలం రు. 5,800లకు మాత్రమే ఏర్పాటుచేయగలడు.

మీ స్థానిక ఎయిర్-ఇండియా ఆఫీసు లేక మీ ట్రావెల్ ఏజెంటును పూర్తి వివరాలకై సంప్రదించండి. కలిసి ప్రయాణం చేయటం ఎంతో లాభదాయకమని మీరు తెలుసుకోగల్గుతారు.

ఎయిర్-ఇండియా

మిమ్మల్ని ప్రేమించే ఎయిర్‌లైన్

ప్రసాద్ మీరు నన్ను రక్షించి మీదాన్నిగా చేసుకున్నారు...ధన్యురాలనయ్యాను...నా ఈ జీవితాన్ని మీ కర్పించి నిశ్చింతగా గడుపు తాను నాకు పునర్జన్మ ప్రసాదించిన మిమ్మలను ఆజన్మాంతం సేవిస్తాను' అంటూ వంగి నా పాదాలకు నమస్కరించ బోయింది.

'రేఖా...నీ స్థానం...అదికాదు' అని లేవ నెత్తి 'ఇది' అని కౌగిలిలో చేర్చుకున్నాను. చిరునవ్వుతో నా హృదయంపై ఒదిగి పోయింది ఆమె

ఇద్దరమూ కలిసి నర్సింగ్ హోం బాధ్యత పూర్తిగా స్వీకరించాము. రెండు మూడు మాసాలు ప్రశాంతంగా గడిచి పోయాయి, ఆ రెండు మూడు మాసాలలో ఇరువురమూ ఎంతో సన్నిహితంగా గడిపాము.

మా వివాహ ముహూర్తం నిర్ణయించ బోతున్న సమయంలో పాక్ సైనికులు చిన్న చిన్న దాడులు మన దేశంపై జరిపారు ఆ దాడులు పెరిగి పెద్దవై భయంకర రణంగా పరిణమించాయి.

ప్రభుత్వం అత్యేక పరిస్థితిని ప్రకటించింది డాక్టర్లను...ఇంజనీర్లను... యువకులను సిపాయీల రూపంలో యుద్ధ ప్రాంతాలకు ఆహ్వానించింది

సరిహద్దులను కాపాడుతూన్న సైనికులకు డాక్టరుగా వెళ్ళడం నా విద్యుక్త

గూడుచేరిన పక్షులు

ధర్మంగా భావించి, ఆ బాధ్యత స్వీకరించాను. ఆనాడు అమ్మను ... నాన్నను ఈనాడు రేఖను .. పెదబాబుగారిని వదిలిపెట్టవలసి వచ్చింది ... నా ఆత్మీయులనుండి నాకు వియోగమే వ్రాసిపెట్టి ఉందేమో...? సరిహద్దు ప్రాంతాలకు వచ్చాను.

పై ఆలోచనలతో సతమతమౌతూన్న నాకు హాస్పిటలునుండి 'మెసేజ్' వచ్చింది. 'అర్జంటు కేసు వెంటనే రావాలి' మెసేజ్ అందుకున్న మరుక్షణంలో బయలుదేరాను... కర్తవ్య నిర్వహణ నిమిత్తం...భరతమాత వీరపుత్రుల సేవకోసం......

సూర్యం

'అబ్బ...బాధ......డాక్టర్...ఈ చిత్ర హింస భరించలేను. నాకు విషమిప్పించండి...'

బాధతో విలవిలలాడుతూ, మెలికలు తిరుగుతూ కేకలు వేయసాగాను—ఒక్క నా అరుపులుతప్ప వార్డంతా నిశ్శబ్దంగా ఉంది. బయటి వాతావరణంకూడా ఎంతో ప్రశాంతంగాఉంది...కాని ఆ నిశ్శబ్దత...ప్రశాంతత ఎవరికి? నాకుమాత్రంకాదు. అబ్బ . శరీరమంతా తెలియని నరకబాధ అనుభవిస్తూ ఉంది. ఏదో ఆవేదన...ఆరాటం...నాకంతా అయోమయంగా ఉంది. ఎన్ని జన్మల పాప ఫలమో? ఉహుఁ...కాదు...ఈ జన్మ పాప ఫలమే.

'నర్స్ డాక్టర్ ... భరించలేను ఈ బాధ భరించలేను'

'ఛ...ఛ...వెధవ రోగులు...ఒక్కక్షణం విశ్రాంతిగా ఉండనివ్వరు...ఏమైంది?'

రుసరుసలాడుతూ వచ్చింది; ఒక నర్సు ముఖం చిట్లించుతూ—

'నర్స్ ..నీకు యిబ్బంది కలిగిస్తున్నానని తెలుసు కాని ఏంచెయ్యను? బాధ .. అబ్బా! భరించలేని బాధ. దయచేసి ఈ విషయం డాక్టరుగారికి తెలియజేస్తావూ..?'

'నీ ముఖానికి తోడు డాక్టరు కావాలా? ఒక్కక్షణం అరవకుండా ఉండు...మందు తెస్తాను.'

ఎలా వచ్చిందో అలా వెళ్ళిపోయింది. క్షణంలో ఒకబొన్ను గ్లాసులో ఏదో మందు తీసుకువచ్చింది

'ఊఁ...నోరు తెరువు'


నా నోటిలో పోసిందా మందు విషం .. కటికచేదు ... ఊరుకోలేక ఆమాపే పైకన్నాను.

'ఛీ...సిగ్గు లేదూ...? నీ ఈ రోగానికి తోడు బియ్యాటి మందులు కావాలేం?'

తెల్లని యిస్త్రీ మడతలను సర్దుకొంటూ, వయ్యారం వలికిస్తూ వెళ్ళింది. డ్యూటీ డాక్టరు గదిలోపలికి

ఒక నిముషం తర్వాత పకపకలు, కికకికలు వినిపించాయి; డాక్టరుగారి గది నుండి — అప్పుడూహించాను. నా ఈ కేకలు ..బాధ భరించలేక మూల్గిన మూల్గులు...వారిద్దరి ఏకాంతాన్ని ఏ విధంగా భంగపరచాయో? ఛీ...ఏ విధంగా తయారయ్యాయి ఈ ప్రభుత్వ ఆస్పత్రులు! నీతి నిజాయితీ మచ్చుకుకూడా లేకుండా పోయింది. తోటిమానవుడు బాధపడుతూ... బాధలో కేకలువేస్తూ ఉంటే.. పకపకలూ ... సల్లాపాలూ ... ఛీ . ఎవరి ఆనందం వారిది. ఎవరు కాదనగలరు...? కాదన్నా ఫలితం .?

ఒకరిని తక్కెంచడానికి నాకే మధికారముంది? నేనుమాత్రం ..క్రూరంగా, అతి క్రూరంగా ప్రవర్తించలేదూ? నా ప్రవర్తనతో ఎంతమంది నిరాశయులయ్యారు? అప్పటి నా పైశాచిక ప్రవర్తనకు బలి



మైన ఆ సహృదయుల ఆక్రందన...ఆవేదన బహుశా నన్నిలా చిత్రహింస పెడుతూ ఉండవచ్చు. అబ్బ! బాధ తగ్గడంలేదు. కాని ఏదో తెలియని మత్తు నన్ను ఆవరిస్తూ ఉంది. కళ్ళు మూతలుపడుతూ ఉన్నాయి. బహుశా ఆ నర్సు నాకు మత్తు మందు యిచ్చి ఉంటుంది. నిద్రవస్తూ ఉంది...

* * *

కళ్ళు తెరిపిళ్ళు పడడంలేదు...నిద్రలాగా లేదు...పూర్తిగా మెలుకువ రావడం లేదు. మళ్ళీ శరీరంలోని బాధలు రెచ్చిపోతున్నాయి...నా ఈ బాధలకు అంత మెప్పుడు? నరాలన్ని ఉండుట్టుకుపోతున్నాయి.

'మిస్టర్...'

'ఊఁ...'

'ఈ మాత్ర వేసుకొని, మందు త్రాగు. చూడు ఎంత పొద్దుపోయిందో? ఎండ కిటికీనుండి ఎలా చొచ్చుకు వస్తూ ఉందో? ఇంతవరకూ లేవనే లేదు. పొరలు...బేవార్స్ రకమంతా చేరేది యిక్కడేగా...! అత్తవారింటోలాగా ఏవేళ కది అమరుతూ ఉంటుంది...'

పూర్తిగా మెలుకువ వచ్చింది...నా హృదయాన్ని శూలాలు గ్రుచ్చినట్టయింది ...అవును...ఎటువంటి అవమానాన్నైనా భరించాలి...తప్పదు మరి! చివరకు ఈ పరిస్థితికి దిగజారాను.

'సిస్టర్...నా ముఖంచూస్తే ప్రతివారికీ అలాగే అనాలని అనిపిస్తూ ఉంటుందా...? నీవూ నాపై కాఠిన్యం చూపిస్తున్నావు. మీ వృత్తి ధర్మానికిది విరుద్ధంకదూ...? నిస్సహాయస్థితిలో... మనః స్థిమితంలేక...శరీరంలోని అణువణువూ నరకయాతన అనుభవిస్తూ, అనుక్షణం విపరీతంగా బాధపడుతూ ఉండే నాలాంటి అభాగ్యులకు అవసరమనిపించే ఓదార్పు చేకూర్చడం న్యాయంగా మీ ధర్మం కదూ...? రాత్రి యిలాగే బాధపడుతూన్న సమయంలో...విసుగుపడుతూ...రుసరుసలాడుతూ ఒక నర్సు మత్తుమందు యిచ్చి వెళ్ళింది; నా గోల భరించలేక. ఆ మత్తు వదిలి మళ్ళీ ఈ లోకంలో పడేసరికి పాత బాధలన్నీ ఆవరించాయి. సిస్టర్! మీరిస్తూన్న ఈ మందులు రోగాన్ని అణిచి

రసపర్థాలూ - గుణాలూ :

ఇంగువ

ఇంగువను మనవాళ్ళు కొన్ని పప్పుళ్ళలోను కూరలలోను, చారులోను తగుమాత్రం వాడుతూంటారు. ఇది పదార్థాలకు మనోహర మైన సువాసనను, రుచిని కలుగజేస్తుంది.

ఇంగువ మిక్కిలి వేడి చేసి ఆర్పుతుంది. మలమూత్ర ద్వారాల యందు పుట్టే నొప్పి, వాతం, సూతికావాతం, గుల్మం, శూల, క్రిమిరోగం, జలుబు, హృద్రోగం, మేధో రోగం, మహోదరం, కఫరోగం, పార్శ్వవాతం వీనిని హరిస్తుంది.

జీర్ణశక్తిని పెంపొదిస్తుంది. వీర్యపుష్టి నిస్తుంది.

ప్రసవ స్త్రీల దుష్టరక్తాన్ని వెడలి స్తుంది. ప్రసవానంతరం స్త్రీల పిండోత్పత్తి స్థానానికి మేలు చేస్తుంది. ప్రసవించిన స్త్రీలకు ఇంగువ పూటకు 15 మొదలు 30 గోధుమ గింజల ఎత్తు వరకూ యివ్వవచ్చును. ఇంగువ, అరఖు 30 మొదలు 60 చుక్కల వరకూ యివ్వవచ్చును.

ఆగిఆగి వచ్చు కడుపునొప్పిని,అజీర్ణపు కడుపు నొప్పిని, స్మృతితప్పడాన్ని, హిస్టీరియా ఫిట్సును చిన్నపిల్లల కన్వల్షన్సును, పిల్లల దగ్గుల్ని, హూపింగ్ కాఫ్ని, పెద్దవాళ్ళ పురాణ వగర్పు దగ్గుని పోగొట్టును. ఇంగువ కడుపులోని ఏలిక పాముల్ని చంపుతుంది. నుదురు పైన పూసిన నుదురునొప్పి తగ్గుతుంది నరముల అదురు నయమవుతుంది. నాసికురుపులోని పురుగును చంపుతుంది.

నల్లమందు మొదలగు విషవస్తువుల్ని అమితంగా తిన్నచో వానిని కక్కించడానికి యింగువను కొంతమంది ఉపయోగిస్తూం టారు.

ఇంగువను నీళ్ళలో కలిపి—ఆ ఇంగువ నీళ్ళను పార్శ్వ నొప్పి ఎటువైపు ఉంటే, అటువైపు గల ముక్కురంధ్రంలో మూడు నాల్గు చుక్కలు పోస్తే ఆనొప్పి తగ్గుతుంది.

చిన్న పెసరగింజంత నల్లమందులో మూమారు అంతే పరిమాణం గల ఇంగువను బాగా కలిపి ఆ ముద్దను పుప్పిపంటిలో పెట్టినా— లేదా ఆరెంటిని నీళ్ళలో కలిపి— ఆ నీటిని పుప్పిపంటి రంధ్రములో పోసినా పుప్పిపంటి నొప్పి తగ్గుతుంది.

తగుమాత్రం ఇంగువ, నల్లమందు, హారతికర్పూరం, మిరియాలు మెత్తగా నూరి మాత్రలు కట్టి యిస్తే ప్రారంభ దశలో ఉన్న కలరా వ్యాధి తగ్గుతుంది.

పప్పుజాతులు తినడం వల్ల సంభవించే అజీర్ణాన్ని పోగొట్టడానికి—పప్పులతో చేసే పచ్చళ్ళు మొదలగు వానితో కొంచెం ఇంగువ వెయ్యడం శ్రేష్టం.

గాయమవడం వల్ల రక్తప్రవాహం అధి కంగా వుండి — అది అరికట్టకపోయినట్ల యితే కొంచెం ఇంగువ అరఖుని గాయం పైన వేస్తే అది అరికట్టబడుతుంది.

3 తులముల ఎత్తుగల పరిశుభ్రమగా వేడినీళ్ళలో 1 2/3 తులముల ఎత్తు యింగువ వేసి కలిపిన ఇంగువ అరఖు తయారవుతుంది. దీని మోతాదు సుమారు ఒక టీస్పూన్ ఫుల్ యివ్వనగును.

ఇంగువ శ్లేష్మం, పైత్యం, వేడి చేస్తుంది. గర్భిణిస్త్రీలు తింటే గర్భస్రావమయే అవ కాశముంది.

దీనియొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. మంచిగంధం, 2. దానిమ్మ కాయ, 3. బాదం జిగురు.

గసగసాలు

గరమసాలాలో గసగసాలు కూడా పడతాయి నల్లమందు చెట్టు గింజల్ని గసగసాలంటారు.

ఇవి చలవ చేసి నీరు పెడతాయి. ఉష్ణ తత్వం గలవారి పొట్టకు బలమిస్తాయి. వేడిని అణచివేస్తాయి. నీళ్ళ విరేచనాలు కడతాయి. గ్రహణి కడుతుంది మలబద్ధం చేస్తాయి.

కొంచెం మత్తు కల్గిస్తాయి. నిద్ర తెస్తాయి. వీర్యపుష్టినిస్తాయి. ఏనుగుకాలు రోగం కలవారికి మేలు చేస్తాయి.

పంచదారతో 10 గ్రాముల గసగసాలను కొన్నాళ్ళ పాటు తిన్నట్లయితే గుండె శుభ్ర పడుతుంది. పొడిదగ్గు, క్షయదగ్గు గలవారికి మేలు చేకూరుతుంది.

వీనిని బాదంపప్పుతో తగు మోతాదులో తిన్నట్లయితే శరీరంలో మంచిరక్తం ఉత్పత్తి అవుతుంది. వీనిని కొంచెం వెచ్చచేసి తగు మోతాదులో పుచ్చుకుంటే ధాతుపుష్టి చేకూరుతుంది.

వీనిని కొద్దిగా వెచ్చచేసి గుడ్డలో మూట కట్టి కొంత సేపు వాసన చూస్తే నిద్ర వస్తుంది.

ఇవి వేగం జీర్ణంకావు అమితంగా తింటే యింద్రియం చెడుతుంది. వాతాన్ని పుట్టి స్తాయి.

వీని దుర్గుణాలకు విరుగుళ్ళు:—1. తేనె, 2. రుమిమస్తకి, 3. పంచదార.

సేకరణ ఆకుంది నారాయణమూర్తి

గూడుచేరిన పక్షులు

పెట్టడానికా లేక నయం చేయడానికా?.. రాత్రి యిప్పటి సంఘటనలకు విసిగిపోయి ఆవేశంతో వెనుక ముందులు ఆలోచించ కుండా అనేశాను.

'మిస్టర్...! నా పదేళ్ల సర్వీసులో నీలాంటివారి నెందరినో చూశాను. నీతులు చెప్పడం తేలికే! ఆచరించడమే కష్టం..! నీమట్టుకు నీవు ఒక్కడివే కావచ్చు. నీలా బాధపడుతూన్నవారు మా కెంతమంది? ఊం...త్వరగా కానీ...వాష్ బేసిన్‌లో ముఖం కడుక్కొని ఈ మందు త్రాగి గోలీ వేసుకో...!'

'ఒక్కడితో యింత ఆలస్యమౌతే మిగతా వారి కిక పొద్దుచాలినట్లే' నసుగుతూ కాళ్ళుచేతులు తిప్పుకుంటూ అందరినీ తనే ఉద్ధరిస్తున్నట్లు వెళ్ళిపోయింది.

ముఖం కడుక్కొని, మందులు తీసు కున్నాను; నిస్పృహతో. ఆ విధంగా పది రాత్రులు పదిపగళ్లు గడిచిపోయాయి; ఎటు వంటి మార్పులులేకుండా. విచిత్ర మేమి టంటే...నా శరీరపరిస్థితిలోకూడా ఎటు వంటి మార్పు రాలేదు. విసుగెత్తిపోయాను బాధలు భరించలేక...కాని వినేదెవ్వరు? ఆదుకొనే దెవ్వరు? మొండికెత్తాను. అటో యిటో తేల్చుకోవాలనుకున్నాను. ఎలాగూ జీవితంపై నా కిక ఆశలేదు. ఇదే పరి స్థితిలో ఉంటే మరొక పదిరోజాలుజీవిం చడంకూడా సాధ్యపడదు'. అయినా ఎవరి కోసం జీవించాలి? అమాయకుడైన అన్నను దూరం చేసుకున్నాను; అమ్మ చెప్పిన చెడు మాటలు విని. అమ్మను, నాన్నను క్రూరంగా హింసించాను. అన్నిటిని మించిన ఘోరం మరొకటి చేశాను...ఎవరు క్షమిం చినా ఆమె క్షమించదు ఎలా క్షమించ గలరు? క్షమించరానటువంటి ఘోరం... ఇప్పుడు తలుచుకుంటే భయంతో ఒళ్ళు జలదరించిపోతూ ఉంది. ఆ ఘోరాలు ఎలా చేయగలిగానో...? అబ్బ...! అప్పటి నా ప్రవర్తన...యిప్పుడు యిలా చింతించి

ఏంలాభం...? నావల్ల జరగకూడని అనర్థాలన్నీ జరిగిపోయాయి.

'డ్యూటీ డాక్టరు వస్తున్నారు. నెమ్మదిగా మాట్లాడండి' గట్టిగా మాట్లాడుతూన్న యిద్దరు, పేషెంట్లను హెచ్చరిస్తూ మళ్లీ డాక్టరుగారిని అనుసరించేందుకు వెళ్ళింది సిస్టరు.

'మిస్టర్...నీ కెలా ఉంది?'

చార్ట్‌ను పరిశీలిస్తూ 'ఈ పాటికి నీరోగం తగ్గి ఉండాలే...!' అనే భావం స్ఫురించేలా నా ముఖంలోకి చూస్తూ అన్నాడు డాక్టరు. ఈ ప్రశ్న ప్రతిరోజూ వేస్తూనే ఉన్నాడు... 'అలాగే ఉంది' అని నా సమాధానాన్ని అందుకుంటూనే ఉన్నాడు. మందులలో మార్పులేదు... ఆహారంలో మార్పులేదు. ఏవిధమైన మార్పు లేకుండా నా ఆరోగ్య పరిస్థితి మారుతుందని ఎలా ఊహిస్తారో ఈ డాక్టర్లు...? నేను ఆవేశంతో...కోపంతో వణికిపోయాను. పైగా శరీరంలో ఓపికలేక యిక ఆగలేకపోయాను.

'నా శ్రాద్ధంలా ఉంది ... అవే నీళ్ళ మందులు...అదేమిటంటే స్టాకు అయిపోయిందంటారు. ఈ వార్డులో ఎంతమంది పేషెంట్లున్నారు...? ఇందులో ఎంతమందికి మీరు యింజక్షన్లు యిస్తున్నారు డాక్టర్...? ఒక్కరికీ యివ్వడంలేదు... పైగా ఈ 'ఎలా ఉంది' అనే ప్రశ్న ప్రతిరోజూ రెండుసార్లు వింటున్నాం. ఏం సమాధానం చెప్పమంటారు? మమ్మల్ని చూస్తే తెలియడంలా...? మా కెలా ఉందో...? ఈ రంగునీళ్ళతో మమ్మల నెంతకాలం మోసగిస్తారు డాక్టర్...' ఆయాసంవల్ల యిక మాట్లాడలేకపోయాను. అలసట...ఆవేదన డాక్టరు ముఖం చిన్నబోయింది. ఒక్కసారి గుడ్లురిమి చూశాడు నన్ను! అమాంతం మింగేసే విధంగా. 'కమాన్ సిస్టర్' అని వెనుదిరిగి చూడకుండా వేగంగా వెళ్ళిపోయాడు ఏమేమో గొణుగుతూ. డాక్టరు వెళ్ళిన వైపే చూస్తూ ఆలోచనలో పడ్డాను. ఇక లాభంలేదు. అటు డాక్టర్లతో యిటు నర్సులతో పోట్లాడుతూ ఎంతకాలం యిక్కడ ఉండగలను? రెండు వారాలు గడుస్తూన్నా నా పరిస్థితిలో మార్పు రాలేదు. ఇకముందు అటువంటి మార్పు వచ్చే ఆశకూడా కనుపించడంలేదు. అసలు ...ఏవిధమైన ఆకర్షణలేని నా గురించి ఎవరాలోచిస్తారు? చిరునవ్వు చిందించలేను... ఉల్లాసమైన కబుర్లు చెబుతూ ఎవరినీ లోబరుచుకోలేను... పోని పీటలన్నింటిని మించిన ఆయుధం డబ్బు కుమ్మరించడం...అదీ ఈ పరిస్థితిలో సాధ్యం కాదు. ఒకరిని వేధించి ఏమీ ప్రయోజనం లేదు. నిందించే ఓపిక కూడాలేదు. ఆవేశంలో ఆ డాక్టరు ముందు అలా పరుషంగా మాట్లాడాను ... పరిస్థితి అటువంటిది ... నిజం ఆలోచిస్తే ... అతని స్థానంలో నేనే ఉన్నట్లయితే అంతకన్న హీనంగా ప్రవర్తించి ఉండేవాడినేమో...? అనుమానం అక్కర్లేదు...అలా ప్రవర్తించే ఈ స్థితికి వచ్చాను. ఇక యిక్కడ ఉండలేను.

(ఇంకా ఉంది)

మర్దించవలసినవేవి?



బులుసు వేంకటరమణయ్య — ధర్మపథం

ఏదయినా వస్తుతత్వం తెలియాలంటే దాన్ని బాగా విమర్శించాలి. అలాగే ఆహారపదార్థాల రుచి తెలియాలంటే వాటిని నమలాలి. అలా చెయ్యకుండా పండ్లు మొదలైన వాటిని ఆపాళంగా మింగివేస్తే రుచి తెలియదు. ఉదాహరణకు చెరుకు ముక్కను తీసుకుందాం. దాన్ని నమిలితేనేగాని తియ్యని రసం రాదు.

ఒక్క ఆహారపదార్థాలనే కాదు. తదితరాలను కొన్నింటిని మర్దిస్తేనేగాని గుణం కానరాదు. దుర్మార్గుడున్నాడనుకోండి. వాడిని నయాన బుజ్జగిస్తే దారికి రాడు. దేహశుద్ధి అయినప్పుడే వాని చెడ్డగుణం మంచిగా మారుతుంది. దొంగను హింసిస్తేనేగాని యదార్థాన్ని చెప్పడు ఈ విషయం అందరికీ తెలుసును.

బంగారం లోహాల్లో అత్యుత్తమం. దాన్ని ఆభరణాలుగా తయారు చెయ్యాలంటే నిప్పులో పెట్టి కాల్చి సాగగొట్టాలి. సుత్తిదెబ్బలు లేకుండా ఏ నగా తయారు కాదు.

డోలు, భేరి మొదలయిన వాద్యాలను— వాటికితగిన కర్రలతో బజాయించినప్పుడే ధ్వనిని కలుగజేస్తాయి. ఒకమూలను పడవేసి ఉంచితే ప్రయోజనం లేదు. అప్పుడవి నిద్రపోతున్నట్లే ఉంటాయి.

దుర్మార్గాన్నవలంబించిన స్త్రీనికూడా మంచి దారిలోకి తేవడానికి — మాటలు కాకుండా మర్దనమే మంచిపని చేస్తుంది.

పెంకెగుర్రం మొదలయిన వాహనాలను చావగొట్టినప్పుడే అవి లొంగుబాటులోకి వస్తాయి.

నువ్వులు మొదలైన నూనెగింజలనుండి నూనె రావాలంటే గానుగాడి తీరాలి.

బాలురు చపల స్వభావం కలవారు. మంచిగాచెప్తే వినేపిల్లవాళ్లు చాలాతక్కువ. కాని, మర్దించినట్లయితే లొంగని వాళ్లుండరు. ఈ విషయాలను—ఈ శ్లోకంవల్ల బాగా తెలుసుకోవచ్చును—

'దుర్జనం కాంచనం భేరీం
దుష్టస్త్రీం దుష్టవాహనమ్,
ఇక్షుఖండాన్ తిలాన్ బాలాన్
మర్దయేత్ గుణవృద్ధయే' ●

త్యాగం

'శివాని'



తలకొట్టేసినంత వన్నైంది నాకు, వనజ అన్నమాటలకు. ఎవరిచేతనూ, ఏ సమయంలోనూ మాట పడని నేను — ఈ రోజున వనజచేత జీవితంలో మొదటిసారిగా అన్పించుకున్నాను. మరో క్షణం అక్కడ నిలువ బుద్ధిట్టపులేదు. విసురుగా రెండేసి మెట్లుకొక అంగ చొప్పున వేసుకుంటూ మేడ మీది నా గదిలోకి చేరి, తలుపులు బిడాయించి, ఫాన్ ఆన్ చేసి మంచం మీద వాలాను. కానీ అక్కడా స్థిరంగా పడుకో లేక పోయాను. కాసేపు అటూ ఇటూ దొర్లాను. మనసంతా అల్లకల్లోలంగా అయింది. కొంచెంసేపు ఎక్కైనా తిరిగి వస్తే బాగుంటుందేమో నన్పించింది. ఆ ఆలోచన రావటంఆలస్యంగా నిముషాల మీద తయారై జోళ్ళు వేసుకుని బయల్దే రాను.

అప్పుడు సాయంత్రం ఆరు న్నర అయింది. వేసవికాలపు ఎండ తగ్గినా, వేడిగాడ్పులు ఇంకా తగ్గలేదు. గాలి వెచ్చగా చెంపలను తాకింది. వీధి మలుపులో సీటుమీద కాళ్ళేసుకుని దర్జాగా పడుకున్న రిక్షావాడు నన్ను చూస్తూనే, గబగబా రిక్షాదిగి 'రిక్షా కావాలామ్మా?' అని అడిగాడు సవినయంగా.

— 'అక్కర్లేదయ్యా! కావాలంటే నేను పిలవనిదో?' విసుగ్గా అన్నాను. అసలే నా మనసు వనజ అన్నమాటలకు కుతకుతలాడి పోతూంది అవమానంతో. రిక్షావాడు క్షణ కాలం తెల్లబోయి, సర్దుకొని, యథా స్థానంలో ప్రవేశించాడు.

ఏదైనా పార్కులోకి వెళ్ళి కూచుందా మని ఆలోచన. ఆ ఉద్దేశ్యంతోనే పార్కు కేసి నడక సాగించాను. పార్కు రకరకాల జంటలతో అనేక విధాలుగా అలంకరించు కున్న స్త్రీ పురుషులతో సందడిగా ఉంది. రేడియోలో ప్రసారం అయే సినిమా పాటలు మైక్ ద్వారా పెద్ద ధ్వనితో వినవస్తు న్నాయి. ఎవరూ లేని చోట కూచొని సేద తీర్చుకుందామని అన్పించింది. ఎంత దూరం నడిచినా జనసమూహం లేని చోటు కన్పించ లేదు. ఫామిలీలతో వచ్చినవారు కొందరైతే, కేవలం జంటగా వచ్చిన వారు కొందరు. అత్యాధునికంగా ఆడవాళ్ళను మించి షోకులు చేసుకున్న స్టూడెంట్స్ ఫ్రెండ్స్‌తో ముచ్చటలాడుతూ ఒకచోట అంటూ కూర్చోకుండా పార్కు అంతా తమదే నన్నంత స్వేచ్ఛగా విహారం చేస్తున్నారు.

చాలా చివరగా ఎవరూ లేని చోట ఒక చెట్టు క్రింద కూర్చున్నాను. వనజ అన్న మాటలు తల్చుకుంటే నా కడుపులో దేవి నంత బాధ కల్గుతూంది. అసలు దానికి నేను అక్క నన్న గౌరవం ఏ మాత్రమైనా కన్పరిచిందా? మాటకి మాట చెప్తుందా? ఎంత త్యాగం చేసి ... ఎంత కష్టపడీ...అదంతా వీళ్లకోసంగాదూ?

జరిగిన సంఘటన అంతా కళ్ళముందు మెదిలింది.

ఈరోజు పేపర్లో పి యు.సి. రిజల్ట్సు వచ్చాయని తెల్సింది. రామూన్ని హడావుడిగా పంపాను సైకిల్‌మీద, పేపర్ కోసం నా ఆత్రుతని అణుచుకోలేక వరండాలో ఈజీ చైర్ వేసుకుని కూర్చున్నాను రాము రాక కోసం ఎదురుచూస్తూ. అరగంట తర్వాత చెమటలు నురుగులు కక్కుకుంటూ సైకిల్ దిగి, పేపర్ నా చేతికి అందించి లోపలికి వెళ్ళిపోయాడు మౌనంగా.

వెంటనే పేపర్ నేలమీద పరచి నా అంచనా ప్రకారం ఫస్ట్ క్లాస్ లో చూశాను కుతూహలంగా. లేదు! వనజ నా ప్రక్కకు చేరి తన శక్తిని లెక్కవేసి థర్డుక్లాస్‌లో లెక్కవేసి థర్డుక్లాస్‌లో

చూస్తూంది. నేనూ చూశాను. అందులోనూ లేదు. ఇద్దరం కల్సి సెకండు క్లాస్‌లో వెతికాం. కానీ ఫలితం శూన్యం. లోపలినుండి వస్తూన్న కోపాన్ని అదిమిపెట్టి ఉంచుకుని పార్టు(న)చూశాను, దాన్ని ప్రక్కకుతోసేసి. ఒక్కతెలుగు తప్ప అన్నింటిలోనూ తప్పింది. అణచుకుంటున్న కోపం ఒక్కసారిగా పైకి ఎగిసిపోయింది.

'మొదటి సారయితే అనుకోవచ్చు పాపం అని. రెండోసారి తప్పటమేం రోగం? కుదురుగా కూర్చోని ఏ ఒక్కనాడైనా చదివిన పాపాన పోయావా? ఎంతసేపూ ఊళ్ళో ఏసినిమాలు ఆడుతున్నాయి? ఏ అమ్మాయి ఏవిధంగా అలంకరణ చేసుకుంది? ఏవేం నవలలు చదవటానికి మిగిలిపోయాయి? ఏఏ డిటెక్టివ్‌లు ఇంకా చదవాల్సి ఉన్నాయి? ఇవేగా ఆలోచనలు ఫస్ట్‌క్లాస్‌కోసం ట్రైచేస్తున్నప్పుడు అటువంటి పుస్తకాలు చదవవద్దని కేకలేశానా? నాకన్నుగప్పి మళ్ళీ మొదలుపెట్టి ఉంటావ్! లేకపోతే ఎందుకు తప్పాల్సి వచ్చింది?

'అయ్యో! అక్కయ్య ఎంతో త్యాగంచేసి మనకోసం కష్టపడి సంపాదిస్తూందే. బాగా చదివి పాసవుదాం అన్న భావం నీలో ఏకోశానైనా కల్గిందా? ఏపూట లోటు చెయ్యకుండా ఉండేసరికి బాగా వడి తింటం అలవాటు చేసుకున్నారు. నాకష్టం శ్రమ ఏనాడైనా అర్థం చేసుకుంటేగా?

మార్కులు బాగా వస్తున్నయ్యా అంటే అన్నిటికి తలూపావు. పాఠాలు అర్థమౌతున్నాయా అంటే 'ఆ' అన్నావు అయినా నా ఆశకోసం, ఆశయంకోసం, ఎంలెంతో తగలేసి ట్యూషన్లు పెట్టించాను కానీ లాభం ఏమిటి? అన్నింటిలోనూ తప్పి కూర్చున్నావ్. ఈడబ్బు ఇంకెవడికైనా పోసిఉంటే హాయిగా కళ్ళకద్దుకు తీసుకుని ఫస్ట్‌క్లాసులో పాసయ్యేవాడు...'

తల భూమివైపు వాల్చేసి ఏదేదో ఆలోచిస్తున్న వనజను చూసి కమాండింగ్ వాయిస్‌లో అన్నాను. 'సరే! జరిగి పోయిందేదో జరిగిపోయింది ఈసారైనా జాగ్రత్తగా చదివి పాసవ్వాలి. నీకోసమని మెడికల్ కాలేజీలో ఒకసీటు రిజర్వ్ చేయించి ఉంచాను. కాన్సిల్ చేసెయ్యమని ప్రిన్సిపాల్‌తో చెప్తాను. తప్పకుండా వచ్చే ఏడాదైనా నువ్వు మెడిసిన్‌లో చేరాలి.'

చటుక్కున తలఎత్తి 'నేనింక చదవనక్కా!' అంది నాకళ్ళల్లోకి సూటిగా చూస్తూ. కంఠం దాని స్థిరనిశ్చయాన్ని వెల్లడి చేస్తూంది.

ఉలిక్కిపడ్డాను. 'ఇంక చదవవా? ఏం?' ఆశ్చర్యంగా ప్రశ్నించాను. చేతిలో పేపర్ని మడతలు పెడ్తూ.

అది సమాధానం చెప్పకుండా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది. అయిదు నిమిషాలు గడిచిపోయినా జవాబు రాకపోయేసరికి విసుగ్గా రెట్టించాను.

'ఎందుకు చదవవ్? ఏం చేద్దామని చదవటం మానేస్తావే? ఇంట్లో కూచుని అంట్లు తోముదామనా?' నాకు తెలియకుండానే హేళన నాస్వరంలో పలికింది. అది తరచు నాకు అలవాటే. నేను ఏం మాట్లాడినా అధికార పూర్వకంగానూ, హేళనా పూర్వకంగానూ ఉంటుంది.

'కాదు పెళ్ళి చేసుకుందామని' అతి నిదానంగా జవాబిచ్చింది వనజ.

'పెళ్ళా ?' కొయ్యబారి పోయాను.

పందొమ్మిదేళ్ళు నిండని వనజ అప్పుడే పెళ్ళి ఆలోచనలు చేస్తూందా? ఇప్పుడేమంత వయసుమించి పోయిందని ? ఎక్కడెక్కడి వాళ్ళు గ్రాడ్యుయేట్సుకాకుండా పెళ్ళిచేసికోవటంలేదు. మరి దీనికి పెళ్ళి పిచ్చి ఏమిటి ? ఏ ఆడదైనా సిగ్గువిడిచి నేను పెళ్ళిచేసుకుంటాను అని అడుగుతుందా ? నామటుకు నేను ఈనాటివరకు పెళ్ళిమాట తలపెట్టానా ?

నేను థర్డ్‌ఫారం చదివేరోజుల్లోనే అమ్మపోరు మొదలు పెట్టింది నాన్నని సంబంధాలు చూడమని. అప్పుడే పెళ్ళి ఏమిటని నాన్న అమ్మమాట కొట్టిపారేశారు. ఎస్సెల్సీ స్కూల్ ఫస్ట్‌న పాసయ్యాను. 'ఇంకా ఆలస్యం దీనికి పెళ్ళిచేద్దామ'ని తొందర పెట్టింది.

'ఏమ్మా పెళ్ళి చేసికుంటావా ?' అన్నారు నాన్న నవ్వుతూ.

'నాకు కాలేజీలో చేరాలని ఉంది నాన్నా!' అన్నాను తలవంచుకొని

'కాలేజీయా? సింగినాదమా ? చాల్లే. ఆపు. ఆపు.' అమ్మ అంతెత్తున ఎగిరి పడింది.

ఏదేం చిత్రమోకాని అమ్మా, నేను ఏఏ నక్షత్రాల్లో పుట్టామోగానీ, షష్టాష్టకాలులా ఇద్దరికి అసలు పడేదికాదు. ముఖ్యంగా చదువు విషయంలో. నేను రణపెంకెనని అమ్మకు నామీద బోలెడు కోపం. తనమాట లక్ష్యం చెయ్యనని అయిష్టం. ఏనాడూ వనజని, రామాన్ని ట్రీట్ చేసినట్లుగా నన్ను చెయ్యలేదు. అయినా నేను ఏమీ బాధపడలేదు. నా లక్ష్యానికి తను అడ్డురాకుండా ఉంటే అంతే చాలు అనుకునేదాన్ని. నామాట తప్పకుండా మన్నిస్తారని నాన్నమీద సైతం అమ్మకి కోపంలేక పోలేదు.

'నా కభ్యంతరం ఏదీలేదమ్మా ! నువ్వు ఏం చదువుతానన్నా నేను అడ్డుపెట్టను. పైగా ప్రోత్సహిస్తాను. చదువు అందరికీ లభ్యం అయే వరం కాదమ్మా! ఆ చదువులతల్లి నిన్ను వరించింది. ఇల్లు తాకట్టు పెట్టి అయినా నిన్ను చదివిస్తాను.' అన్నారు నాన్న నిండుమనసుతో.

'ఆ. ఆ. అలాగే. ఇల్లు... ఆ తర్వాత వస్తువులు అన్నీ తాకట్టుపెట్టి చదివించండి. మిగతా పిల్లలు ఏమైపోతారు అన్నధ్యాస ఉంటేగా ?' అన్నది అమ్మ ఈసడింపుగా.

నాన్న దాన్ని లెక్కచెయ్యలేదు.

నాన్న అండ వుండగా నాకు భయం ఏమిటి? పి. యు సి. కాలేజీ ఫస్ట్‌న పాసయ్యాను. బి. ఎస్సీలో చేరాను.

ఎంతసేపూ నా పుస్తకాలు, నేను తప్పితే, మరో మనిషితో మాట్లాడి ఎరగను. స్నేహం అనేది తెలియదు. నాకు ఫ్రెండ్స్ ఉండాలి అన్న ఆలోచనగాని, వారితో అవసరంగాని రెండూ లేవు. స్నేహం ఏర్పరుచుకుంటే అనవసరంగా కాలయాపన అవుతుందేమో? చదువుకోవాల్సిన టైం సరిపోదేమో?

ఖాళీటైమ్‌లో లైబ్రరీలో కూర్చుని అక్కడ పుస్తకాలు పరిశీలించి, నా కవసరమైన విషయాలు నోట్‌బుక్‌లో రాసుకునేదాన్ని. అందరూ నన్ను 'ఒంటి పిల్లి రాకాసి' 'పుస్తకాల పురుగు' అని పేర్లు పెట్టినా, నేను అవేం పట్టించుకోలేదు. నేను బాగా చదువుతానని మంచి మార్కులు సంపాదించుకుంటానని వాళ్ళఏడుపు, అని నన్ను నేనే సమాధాన పరచుకున్నాను.

గ్రాడ్యుయేట్ అయ్యాక అమ్మ నా పెళ్లిపురాణం మొదలు పెట్టింది. 'ఇంకా పెద్దచదువులు చదివిస్తే మరీ ఎక్కువ కట్నాలు పోసి పెళ్లి చెయ్యలేం' అని.

ఈసారి నాన్నకంటే ముందు నేను విసుక్కున్నాను.

'ఏమిటమ్మా! అస్తమానూ పెళ్ళిపెళ్ళి అంటావ్? ఇప్పుడేం ముంచుకుపోయిందని ఇరవై ఏళ్ళు నిండకుండా పెళ్ళి చేసికోవాలి? నేను ఎమ్మెస్సీ పాసై, రీసెర్చి చేసి, విదేశాలకు వెళ్ళి...' తన్మయత్వంతో చెప్పుకుపోతున్న నా మాటలకు అపశకునంలా అమ్మ అడ్డువడింది. 'చాలు చాల్లే. నిర్వాకం. పెళ్లిచేసుకోకుండా ఏవేవో చేస్తుందిట. చూస్తా. అదీ ఎంతవరకూ జరుగుతుందో?'

'ఏం? ఎందుకు జరగదు? నా కన్నతల్లి విషయంలో అది అనుకున్నవన్నీ జరుగుతాయి. అందుకు అండగా నేను ఎప్పుడూ ఉంటాను. దానికున్నపాటి తెలివితేటలు అందరికీ ఉంటాయా? ఏదీ నీ కొడుకు విషయం చూడు. నీకూతురు సంగతి ఆలోచించు. ఒకొక్క క్లాసూ రెండేళ్ళు చదువుతూ. ఏనాటికైనా గ్రాడ్యుయేట్లు అవుతారా అన్న అనుమానం కలుగుతూంది' అన్నారు నాన్న ప్రేమగా నా తలని నిమురుతూ.

వనజని, రామాన్ని ఏమన్నా అమ్మ సహించదు. అందుకే విసురుగా వంటింట్లోకి వెళ్లిపోయింది, సణుగుతూ.

ఆ సణుగుడు అంతా నా గురించేనని నాకు బాగా తెల్సు. పెద్దకూతుర్నైనా ఏ ఒక్కనాడూ తన మాటకు విలువ నివ్వలేదని, నా మాట నాదే తప్ప మరో విషయాన్ని ఆలోచించని పెంకె ఘటాన్ని అని, మిగతా ఇద్దరు పిల్లలకు లేని గారాబం నాకు దక్కిందని, దాన్ని అలుసు తీసుకుని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నానని ఇంకా ఏమేమో విషయాల మీద ఉన్నవీ, లేనివి ఊహించుకుని బాధపడ్తుంది. 'అనవసరంగా బాధపడ్తున్నావమ్మా ఈనాడు చీదరించుకుంటున్న నువ్వే, రేనాడు నా చదువు ప్రతిష్టలను చూసి మురిసిపోతావ్' అని ఏనాడూ నేను అమ్మని సమాధాన పర్చలేదు. అందుకు ప్రయత్నించలేదు. అసలు అందుకు నా మనసు ఒప్పుకోదు

త్యాగం

కూడ. ఒకర్ని చూసి జాలిపడటం, సానుభూతి చూపటం, ఓదార్చటం అనేవి నాకిష్టంలేని పనులు. ఏనాడూ తను ప్రేమగా పిలిచి, ఆప్యాయంగా తల నిమిరిన గుర్తులేదు. నేనూ ఎన్నడూ తనకి అమ్మ అనే గౌరవం ఇవ్వలేదు. కేవలం ఆవిడనే కాదు. తోబుట్టువులైన వనజని, రామాన్ని కూడ సరిగా చూసుకోలేదు. వాళ్ళ బాగా చదవరనే తేలిక భావం, ఏ విషయంలోను స్వంత అభిప్రాయాలు లేకుండా అస్తమానూ అమ్మ ఎలా చెప్తే అలా వింటారనే హేళన చూపానుగానీ, నా రక్తమే వాళ్ళలో ప్రవహిస్తూందని, వారూ నాలాటి వారేననే సమాన భావం

జ్ఞాపకం ఉంచుకోండి!

బజార్లో దొరికే మసాలా పొడులు కొనుక్కునేకంటే ఇంట్లో చేసుకోవడం ఉత్తమం. కారప్పొడి, పసుపుపొడి, ధనియాలపొడి మొదలైనవి మనం చేసుకుంటే శుభ్రంగా ఉంటాయి.

కోపంలోనూ, ఆకలిగా ఉన్నప్పుడూ బజారు కెళ్ల కూడదు. అనవసరమైనవన్నీ కొనడం జరుగుతుంది

కావలసిన సామాన్లు, ఎంతెంత కావలసిందీ కూడా ముందే లిస్టు రాసుకుని బజారుకి బయలు దేరాలి. లేకుంటే సగం టైము ఏం కావాలో తేల్చుకుందుకే అవుతుంది

ఉల్లిపాయ కంటనీరు పెట్టించి తీరుతుంది. కాని చిన్న డబ్బాల్లో పెట్టి ఫ్రిజిడంబర్‌లో పెట్టిన ఉల్లిపాయ హాయిగా తరుక్కోవచ్చు. (ఎటొచ్చీ విడిగా మూత పెట్టకపోతే అన్నిటికీ పట్టేస్తుంది ఉల్లిపాయవాసన.)

వంటింట్లో డబ్బాలూ అవీ వెతికందే ఎత్తులో అమర్చుకోవాలి. బరువైన పప్పుల డబ్బాలూ అవీ మరీ ఎత్తున పెడ్తే రోజూ అవస్థ.

సేమ్యా ఉడికించే నీళ్లలో వో చుక్క నెయ్యి వేస్తే అంటుకు పోకుండా విడివిడిగా చక్కగా ఉడుకుతాయి

వంటయిల్లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి వంట చేస్తూనే సిద్ధం చేసిప్పుడు ఎక్కడివక్కడ పెట్టేస్తే చివరికి పని పేరుకోకోదు

—కె. రా

అసలు వాళ్ళలా నేను ఉండను. ఉండలేను. ఒకళ్ళు చెప్పినట్లు నడుచుకోవటమంటే నాకు పరమ అసహ్యం. నాన్న కూడ నన్ను 'ఇలా చెయ్యమ్మా' అని ఆజ్ఞాపించలేదు. పైగా 'నీ ఇష్టమమ్మా. ప్రాజ్ఞురాలివి. నీకెలాతోస్తే అలా చెయ్యి. నీకు అడ్డుపడేవారు ఎవరూ లేరు' అని ఎప్పుడూ అంటూండటంతో నా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు నేనే గర్వపడ్డాను. ఫలితగాం ఆ గర్వం నాలో నరనరాన జీర్ణించుకు పోయింది. అందుకే నేను ఏ మాట మాట్లాడినా అందులో దర్పం, హేళన, మేళవించి ఉంటాయి.

ఎమ్మెస్సీ యూనివర్శిటీ ఫస్టున పాసయ్యాను.

పి. హెచ్‌డీకి సీటు కూడ వచ్చింది.


ఎంతో ఆనందంతో నా సామాన్లు, బట్టలు సర్దుకున్నాను. 'నేను కన్న కలలు త్వరలోనే తీరిపోతాయి ఫలాని తాసీల్దారు గారమ్మాయి ఎమ్మెస్సీ, పి హెచ్. డి ఫారిన్ రిటర్న్డు' అని అందరూ చెప్పుకుంటూంటే .. ఒబ్బ! ఆ సంతోషం మాటల్లో వివరించగలనా?

కానీ పెద్ద అవాంతరం నా కలల్ని కల్లలు చేసింది. నా ఆశల్ని అడియాసలు చేసింది. ఎల్లుండి ప్రయాణం అనగా నాన్న హార్ట్‌ఫెయిల్యూర్ అయి మరణించారు. అది నేను అనుకోని, కలనైనా తల్చుకోని అవాంతరం.

ప్రాణం ఉసూరు మంది. 'ఇంత చదువూ నిరర్థకమేనా? ఎన్నెన్ని ఆశలు పెట్టుకున్నాను? ఎన్నెన్ని ఆశయాలు మదిలో నిల్పుకున్నాను? అవన్నీ కరిగిపోవల్సిందేనా?'

అమ్మ, వనజ, రామం, నాన్న శవం పైబడి నాన్నకోసం ఏడుస్తున్నారు. దూరంగా నిల్చుండి చూస్తున్న నాకు లోలోపల ఏడుపు వస్తూంది, కానీ నాన్న కోసం కాదు హారతి కర్పూరంలా కరిగిపోతూన్న నా కలల గూర్చి.

బలవంతాన నా మనసుని నా ధ్యేయం వైపు మళ్ళించాను. పి. హెచ్‌డీ. అవకాశాన్ని నా బాధ్యతల కోసం 'త్యాగం' చేశాను. నేను చదివిన కాలేజీలోనే ప్రిన్సిపాల్ అత్యంత ఆదరణతో లెక్చరర్ పోస్టు నిచ్చాడు.



ఆరోగ్యమును కావాలనుకొనే వారు వివా అంటే యిష్టపడతారు
ఆరోగ్య పానీయపు తయారులో ఒక మహత్తరమైన సాధన—వివా!
వివా ప్రతి చెంచాలోను ప్రోటీనుయొక్క ఆరోగ్యము, కార్బోహైడ్రేటుయొక్క శక్తి, పాలు మీగడ సారము మరియు మాల్టుయొక్క మంచి గుణము యిమిడి ఉన్నాయి.
వివా, ఆరోగ్యకరమైన తేలికగా జీర్ణమయే పోషణకు
వివా పగలంతా ఎంతో శక్తిని, రాత్రంతా సుఖమైన విశ్రాంతిని యిస్తుంది. త్వరగా కరిగే కార్బోహైడ్రేట్లు సులభముగా జీర్ణమయే ప్రోటీన్లుగల వివా రోగులకు, రోగమునుండి కోలుకొంటున్న వారికి దివ్యమైన పుష్టికరమగు ఆహారము. మీ డాక్టరును అడగండి, ఆయన అదే సలహా యిస్తారు.
వివా
రెండు విధములుగా ఆరోగ్యమును కలిగించే పానీయము
ViVA
The Double Action Health Drink
FORTIFIES YOU FOR THE DAY.
RELAXES YOU FOR THE NIGHT
"వివా, మొట్టమొదటి గొప్ప రుచిగల ఆరోగ్య పానీయము."
Shilpi JI 21 C/71 TEL

త్యాగం

"పి. యు. సి లో జాయిన్ అయిన వనజని మెడిసిన్‌లో చేర్పించాలి. బి. ఎ చదువుతున్న రామం ఎమ్మే పాసై, రీసెర్చి చేసి నా కలలు సఫలం చేయాలి' ఇదీ నా ఆశయం.

ఇన్నాళ్ళూ నా పెళ్ళికోసం కలవరించిన అమ్మ ఇప్పుడు ఆ మాట ఎత్తటానికి సాహసించటం లేదు. మొదటి నుండి నాతో ముభావంగా మసలుకునే అమ్మ ఇప్పుడు పలకరిస్తే తప్ప మాట్లాడటం లేదు వనజ, రామం సరేసరి. నా ఉనికి అంటేనే వాళ్ళకి భయం. వాళ్ళలో వాళ్ళు ఎంత మాట్లాడుకున్నా నా దగ్గరికి వచ్చేసరికి టీచర్ దగ్గర స్టూడెంట్స్ విధేయత కనబర్చినట్లు ప్రవర్తిస్తారు. అలా వాళ్లు ప్రవర్తిస్తూంటే నా మనసుకి చెప్పలేనంత హాయి—గర్వమూను. వాళ్ళు నా చెప్పు చేతల్లో ఉన్నారు. నా ఆర్థిక సంపాదన లేకపోతే వాళ్ళు నిలువలేరు. వాళ్లని నేను పోషిస్తున్నందుకు వారు ఆ మాత్రంగా నా పట్ల గౌరవం చూపాల్సిందే! అలా అని నేనమకుంటూ ఉంటే నేనేదో గొప్పదాన్ని అయిపోయినట్లు పొంగిపోతాను మనసులో.

రోజూ వాళ్ళు పాఠాలు చదువుకునే వేళ దగ్గరకు చేరి నేను ఎంత త్యాగం చేసి, ఎంత కష్టపడి డబ్బు సంపాదించి వాళ్ళను చదువు చెప్పిస్తున్నదీ వివరించి వాళ్ళు ఎంత కష్టపడి చదవాల్సిందీ — పాసవాల్సిందీ చెప్పేదాన్ని. ఒక విధంగా అది నా దినచర్యలో ఒక భాగం అయిపోయింది. నా త్యాగాన్ని—కష్టాన్ని వాళ్ళు గుర్తించాలి. మంచి మార్కులు సంపాదించి పాస వ్వాలి. ఫలాని లెక్చరర్ తన అవకాశాల నన్నింటిని వదలుకొని, స్వయం కృషితో వాళ్ళని పైకి తీసుకొచ్చిన విషయం నలుగురూ చెప్పుకోవాలి. అప్పుడే నా మనసుకి తృప్తి, ఆనందమూను. అందుకే ఇంకా ఇంకా కష్టపడసాగాను. లెక్చరర్ పోస్ట్‌కి వచ్చేనెల జీతం కాకుండా, కొన్ని ట్యూషన్లు ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా సంవత్సరానికి రెండువేలు సంపాదిస్తున్నాను.

ఉదయం ఎనిమిది గంటలకనగా భోజనం చేసి కాలేజీకి వెళ్తే సాయంత్రం ఇంటికి వచ్చేసరికి రంగున అయిదు కొట్టుంది స్నానపానాదులు ముగించుకునే సరికి ట్యూషన్ స్టూడెంట్స్ రెడీగా ఉంటారు. వారిని వదిలించుకునే సరికి ఎంత లేదన్నా ఎనిమిది అవుతుంది. వెంటనే భోజనం చేసేసి, పుస్తకాలు ముందేసుకొని కూర్చున్న వనజకి, రామానికి నేను 'చెప్పాల్సిన మాటలు' చెప్పి ఒక్కసారి వారి చదువుని పరామర్శించి, మేడ మీది నా గది లోకివచ్చి, మరుసటిరోజుకి నాలెసన్ ప్రిపేర్ చేసుకుంటాను

ఈ నాదినచర్యలో నాతో క్లోజుగా మూవ్ అయేవారు ఎవరూలేరు. కాలేజీ కొలీగ్స్‌తో పరిచయం తప్ప, స్నేహం ఏర్పరచుకోను. అక్కడున్న స్టాఫ్ మొత్తంలోకి 'యూనివర్శిటీ ఫస్ట్'న పాసయింది నేను ఒక్కదాన్నే. స్టూడెంట్స్‌తో ఎంతవరకు ఉండాలో, అంతవరకే ఉంటాను. నా డిగ్నిటీ మెయిన్‌టెయిన్ చేసికోవటం కోసం. లెసన్ సీరియస్‌గా చెప్పటం తప్పితే, ఏనాడూ సరదాగా చెప్పటానికి ఒప్పుకోను సరదాగానూ, నవ్వుతూనూ చెప్తే వాళ్ళు అలుసు తీసుకుని క్లాసులో అల్లరి చేస్తారని నా అభిప్రాయం. నా క్లాసులో ఏస్టూడెంట్ ఏమాత్రం కేర్‌లెస్‌గా ప్రవర్తించినా తగిన పనిష్మెంట్ ఇచ్చి సత్కరిస్తాను. అందుకే నేనంటే నా స్టూడెంట్స్‌కి భయం.

కొంతమంది కొలీగ్స్‌కూడ నాముఖం లోకి చూసి మాట్లాడటానికి భయపడ్తారెందుకో? నాముఖం చూడగానే వారికే మన్పిస్తుందో? నేను సహజ సౌందర్యవతిని. కానీ నేను కన్పరుస్తున్న అతి గాంభీర్యం నాముఖానికి వికారాన్ని పులుముతూందేమో? ఏదో పెద్ద ఘనకార్యాలని నేరవేరుస్తున్న దానిలా నామనుకి నాకే తోస్తూంటుంది. ఆ భావం నాముఖంలో ప్రస్ఫుట మౌతుం దేమో? అయినా తప్పేమీ లేదే? నేను తలపెట్టింది ఘనకార్యమే నిజానికి. పి. యు సి ఫెయిల్‌అయిన వనజను మళ్ళా కాలేజీలో చేర్పించి, అన్ని సబ్జక్టులకు ట్యూషన్ పెట్టించాను. సెకండియర్ అత్తెసరు మార్కులతో పాసయిన రామానికీ అంతే. వాళ్ళు ఏవిధంగానైనా నా ఆశల్ని, ఆశయాల్ని నెరవేర్చాలి

ఇంతగా చెప్తున్నా, చేస్తున్నా మరి వనజ అర్థం చేసుకోదేమిటీ? ఆలోచనల నుండి తేరుకొని తేరిపార దాని ముఖం లోనికి చూశాను. అది నాకేసే చూడ టానికి 'ఇదివరకులా' భయపడటం లేదు.

'పెళ్ళా?' పి. యు. సి మాత్రమే వెలగబెట్టిన నీకు పెళ్ళేమిటే ?' వెక్కిరింపుగా అన్నాను, దానికేసి చూస్తూ.

రపీమని అడిగింది 'ఏం? పి. యు సి. వెలగబెట్టివాళ్ళు పెళ్లి చేసికోరా?'

దాని ధైర్యానికి మనసులోనే ఆశ్చర్యపోయి నాలో నేనే ప్రశ్నించుకున్నాను. పి. యు. సి. చదివినవాళ్లు పెళ్లి చేసికోరా? ఎందుకు చేసికోరు? చేసికుంటారు. అంతకంటే తక్కువ చదువుకున్నవారు పెళ్లిచేసుకుంటారు. అసలు చదువుకోని వాళ్లు పెళ్లి చేసికుంటారు కానీ బాగా చదువుకుని పెళ్లిచేసుకున్నవారికి, చదువుకోకుండా పెళ్లి చేసికున్నవారికి తేడా లేదూ?

'నువ్వెలాగూ పెళ్లి చేసికోకుండా ఉండిపోయావ్. దాన్నికూడా నీలా ఉండమంటావేమిటి? ఈడొచ్చినపిల్ల కోరుకొనది ఒడిగ నప్పుడైనా...'

'అమ్మా' పెద్దగా అరచాను, అమ్మని మాట్లాడ నివ్వకుండా. 'అప్పుడే దానికి పెళ్ళేమిటమ్మా? అది చదివిన చదువుకు ఏ ఆఫీసర్ వస్తాడనుకుంటున్నావేమిటి? అసలు కుదురుగా కూర్చుండి చదువుకోవాల్సిన వయసులో పెళ్లి ఆలోచనలు ఏమిటమ్మా?' నా ఆశయాన్ని అవకాశం ఉండికూడ, వనజ నెరవేర్చకుండా పెళ్లి చేసికుంటాననటం నాకు సహింపరానిదిగా తోచింది.

'నాకు నీలా పెద్ద పెద్ద చదువులు చదివి ఏవేవో ఉద్ధరించాలని లేదు చక్కగా పెళ్ళిచేసుకుని సంసారం '. చేసుకోవాలని ఉంది' ఖచ్చితంగా, తన నిర్ణయానికి మరి తిరుగులేనంత ఘట్టిగా చెప్పింది అది అంత కుండ బద్దలు కొట్టినట్లుగా మాట్లాడుతుందని కలలోనైనా నేను ఊహించలేదు.

మరుక్షణం నాకళ్లు రెండూ అగ్ని గోళాల్లా మండిపడ్డాయి. 'హోర్మెస్ నేను చెప్పినట్లు వినాల్సిందే. నువ్వు ఎప్పటికి చదివితీరాలి' నా సంపాదనమీద బ్రతుకుతున్న అది నామాట ఎందుకు వినదు.

'క్షమించక్కా! నేను చదవలేను!' లేచిపోబోతున్న దాన్ని కుర్చీలోనుండి లేచి

భుజాలుపట్టుకు అడ్డుచేసి 'ఏటిదాకా చదవవు?' కళ్లలో కళ్లుగుచ్చి ప్రశ్నించాను.

'నాకు చదవాలన్న దృష్టి లేదు.'

'అదే ఎందుకులేదు అని అడుగుతున్నాను' నామాటలు నాకే కర్కశంగా ఉన్నాయి.

భుజాలమీదనుండి నాచేతులు తొలగించి 'అదోలా' నావైపు చూసి 'అదేమో నాకు తెలియదు. నీలా వో త్యాగి ననుకుంటూ... వో బైరాగిలా నేను బ్రతకలేను. నాకూ కొన్ని కోరికలున్నాయి' దులపరించుకొని విసవిసా లోపలికి వెళ్ళిపోయింది.

వో త్యాగి ననుకుంటూ... బైరాగిలా...

తల కొట్టేసినంత పనైంది వనజ మాటలకు.

'వేడి వేడి శనక్కాయల్— బటానీల్. అమ్మా ఏమైనా కావాలా?' వేరుశనగ కాయలు అమ్మేవాడి కేకలతో నా ఆలోచనలకు స్వస్తి చెప్పాను లేచి నిల్చుని వాచీ చూసుకున్నాను. ఎనిమిది దాటింది. పార్కులో జనం చాలామటుకు తగ్గిపోయారు.

యాంత్రికంగా భోజనం ముగించి, నాగదిలో మంచంపై వాలేను. ఆరోజు ఏపనీ చెయ్యాలన్న ఉత్సాహం లేదు. అర్థం లేని ఆలోచనలతో మెదడు వేడెక్కిపోయింది

ఉండుండి వనజమాటలు గుండెల్ని కెలికేస్తున్నాయి.

వో త్యాగి ననుకుంటూ ... వో బైరాగిలా...అది ఎలా అనగలిగింది ఈమాటలు? నాలో ఆశయం అది అర్థం చేసుకుందా? ఎవరికోసం, ఎవరి బాగుకోసం నేను ఇంతగా శ్రమిస్తూంది?

నేను బైరాగినా? ఇంత త్యాగంచేసి కష్టపడుతున్న నేను బైరాగినా? నాకు మాత్రం కోరికలులేవూ? నేను మాత్రం పెళ్ళిచేసికోవాలని అనుకోనూ? కానీ నేను ఎందుకు ఆ ఆలోచన రానివ్వడం లేదో ఎప్పుడైనా అనుకుందా?

విరంధని కోసమూ కదూ నేను చదువూ .. పెళ్ళీ... ?

కు సం అమ్మైనా నన్ను అర్థం చేసుకుందా?

ఈ ఆలోచన తో ఎప్పుడు నిద్ర పోయానో నాకేతెలియదు.

తెల్లవారి లేచేసరికి వనజ కన్పించటం లేదని వార్త!

'నా కడుపున ఎటువంటి సంతానాన్ని ప్రసాదించేవురా భగవంతుడా!' నెత్తినోరూ కొట్టుకుంటూ అమ్మ ఏడుపు

'వాల్లే! అవు నీ ఏడుపులు ఈసగంతి ఊరంతా తెలియాలా?' అమ్మమీద కసురుకున్నాను. ఏడుపు ముఖంపెట్టి గోడవారగా నిలబడ్డాడు రామం.

నేను ఆలోచిస్తూ నిలబడ్డాను. 'అది ఎటు వెళ్ళిఉంటుంది? ఈ మహానగరంలో ఎక్కడని వెతకటం? ఎలా వెతకటం? పోలీస్ రిపోర్ట్ ఇస్తే...నలుగురిలో నగుబాటు అవుతుందేమో? కొంపదీసి నామీది కోపంతో ఆత్మహత్య చేసికోలేదుకదా! ఈ ఆలోచన రావటం ఆలస్యంగా గుండె దడదడ లాడింది.

ధైర్యం పుంజుకొని 'సైకిల్ మీద అలా చూసొస్తావేమిట్రా?' అన్నాను రామంతో బింకంగా.

వాడు నేల చూపులు చూడటం మొదలు పెట్టాడు మాట్లాడకుండా.

'ఏరా మాట్లాడవేం? నువ్వు వెళ్తావా? నేను బయల్దేరనా?' చిరాగ్గా అన్నాను.

'అది కాదక్కా! ప్లీడర్‌గారి అబ్బాయి విశ్వం, ఇదీ ప్రేమించుకున్నారే. బహుశా అతని...' గుటకలు మింగుతున్నాడు పూర్తిచేయటానికి.

అర్థం అయింది. ప్లీడర్‌గారబ్బాయా? వాడో తుంటరి వెధవ ఇది కాలేజీ మొహమైనా చూసింది వాడు ఎస్సెల్సీ పంచవర్ష ప్రణాళికలో పూర్తిచేసి ఏ ఊళ్ళోనో టైపిస్ట్ ఉద్యోగం వెలగబెడుతున్నాడని వినికిడి. వాడితో ఇది పోయిందా?

'ఈ విషయం నీకు ముందే తెల్సా?' కోపాన్ని నిగ్రహించుకుంటూ అడిగాను.


తెలుసునన్నట్లు తలూపాడు వాడు.

'మరి ఎందుకు చెప్పలేదు?' ఆవేశంతో కొట్టొచ్చేదానిలా వాడి దగ్గరకు విసురుగా వెళ్ళి, చొక్కాపుచ్చి మరీ ప్రశ్నించాను.

'అది ఎవరికీ ఈ విషయం చెప్పొద్దన్నది' కళ్ళలో నీరు గిర్రున తిరుగుతూండగా సమాధానం చెప్పాడు.

చొక్కా వదిలేసి ఇవతలకు వచ్చేశాను. మనసంతా ఏదోగా ఉంది. కాలేజీకి వెళ్ళాలన్పించలేదు. కానీ వెళ్ళక తప్పదు. ప్రాక్టికల్స్ క్లాసులో రికార్డ్స్, డిసెక్షన్ నాకోసం ఎదురుచూస్తూంటాయి. అందుకే వెళ్ళాను. ప్రతి ఒక్కరూ నాకేసి వేలు చూపించి 'అదుగో. ఆవిడే. వాళ్ల చెల్లెలే ప్లీడర్‌గారి అబ్బాయితో లేచిపోయింది.' అని చెప్పకొంటున్నట్లుగా ఎవరేం మాట్లాడుకుంటున్నా ఆ విషయం గురించేనేమో అని అనుమానం కల్గింది.

'అయినా దానికేం పాడుబుద్ధి? చక్కగా



త్యాగం

గ్రాడ్యుయేట్ అయిననాడు నాచేతులమీదుగా పెళ్ళిచేసేదాన్ని కాదూ! దానికింత తొందరేం? ఇంత త్యాగం చేసి కష్టపడు తున్నదాన్ని అమాత్రం చేయలేననుకుందా?'

'ఆ వెధవకేం ఉందని వాడితో పోయింది?'

'కొక్కిరాయిలాటి వాడి అందాన్ని చూశా?'

'జులాయి వెధవలా తిరిగినవాడి గుణాన్ని చూశా?'

'ముష్టి మాటయాళ్ళ రూపాయల జీతాన్ని చూశా?!'

'ఇందుకు తెగించే కాబోలు నిన్న అలా మాట్లాడింది.'

ఆలోచనలతో తల తిరిగిపోయింది. క్లాసులో పాఠం చెప్పటానికి ఏమాత్రం అనువుగా లేను. అవక తవకగా చెప్తే, స్టూడెంట్స్ దృష్టిలో చులకన అవుతానని స్లిప్ టెస్ట్ ఇచ్చి మౌనంగా కూర్చుండి పోయాను. రికార్డ్సు ప్రక్కకి నెట్టేసి, పూర్వం చేయించిన డిసెక్షన్ చేయించాను ప్రాక్టికల్స్ క్లాస్‌లో. సాయంత్రం వరకూ ఎలాగో ఉండి నాలుగు గంటలకు బయట పడ్డాను.

రిక్షా డబ్బులిచ్చి, ఇంటికేసి తిరిగిన నేను, ఇంటి గుమ్మానికి వేయబడిన తాళం వెక్కిరిస్తున్నట్లుగా ఫీలయ్యాను. క్షణ కాలం స్తబ్దుగా నిలబడిపోయిన నేను ప్రక్కంటి కుర్రాడి పలకరింపుతో ఈ లోకంలోనికి వచ్చాను. 'మీ అమ్మ, తమ్ముడు మధ్యాహ్నం ఊరికి వెళ్తూ ఈ తాళం చెవి మీ కివ్వమని చెప్పివెళ్ళారు.' అంటూ తాళం చెవి నా చేతిలో ఉంచాడు.

యాంత్రికంగా తాళంతీసి లోపలికి అడుగు పెట్టాను.

ఇల్లంతా కటిక చీకటిగా ఉంది. కిటికీ తలుపులు తీసి, ఫాన్ హైస్పీడ్‌కి ఆన్‌చేసి సోఫాలో కూలబడ్డాను నీర్సంగా. ఒళ్ళంతా నాకు తెలీకుండానే ఏదో అశక్తత ఆవరించింది ఒకటే ఆలోచన. వీళ్ళు ఎక్కడికి వెళ్ళారు? ఏ ఊరు వెళ్ళారు? ఎందుకు వెళ్ళారు? నాకు తెల్సినంత మటుకు మాకు దగ్గర బంధువులు ఎవరూ లేరు. నాకు చెప్పకుండా మరి ఎక్కడికి వెళ్ళినట్టు?

ఆలోచిస్తున్న నాకు ఎదురుగా ఎలక్ట్రిసిటీ బోర్డు చక్కాలమధ్యని తెల్లకాగితం నాలుగు మడలతో ఆకర్షించింది, నన్ను. ఒక్క ఉదుటున లేచి దాన్నందుకుని తిరిగి సోఫాలో కూలబడి ఆత్రంగా విప్పి చదవ నారంభించాను.

'అక్కయ్యా! నమస్కారం.

ఈ లెటర్ ఎలా ప్రారంభించాలి? ఏ ఏ విషయాలు నీకు తెలియజేయాలి అన్నదీ నాకు తోచటం లేదు ఏదో రాస్తున్నాను. అర్థం చేసికోగలవని ఆశిస్తున్నాను. అమ్మ ప్రేమ తప్పితే మేము ఏనాడూ నీ అభిమానాన్నిగానీ, నాన్న వాత్సల్యాన్నిగానీ ఎరగం. నాన్న నిన్ను అభిమానించి నంతగా మమ్మల్ని అభిమానించ లేదు. బహుశా నీ తెలివితేటలు, చదువు సంధ్యలే అందుకు కారణం అనుకుంటాను,

అందంలో లక్ష్మీదేవివి.

చదువులో సరస్వతివి.

తెలివితేటల్లో బృహస్పతివి.

ఇన్ని మంచిగుణాల నిచ్చిన భగవంతుడు నీకింత అహంకారాన్ని, గర్వాన్ని ఎందుకిచ్చాడక్కా? అభిమానంగా ఏద్నైనా పలకరింపబోతే పురుగును దులపరించినట్లుగా ప్రవర్తించే దానివి అందరు అక్కలూ తమ తోబుట్టువులతో ఇలాగే మెలుగుతారా అక్కా!

నాన్న చనిపోయాక నువ్వు మరీ మారిపోయావు. మా బరువు బాధ్యతలు నీమీద పడటమే అందుకు కారణం అనుకుంటాను.

ఆ మధ్య ఫ్రెండ్సుతో సినిమాకు వెళ్ళొస్తానని, ఫ్రెండ్స్ అందరిముందు ఎలా తిట్టావో గుర్తుందా అక్కా? వయసులో ఉన్న ఏ మగవాడూ అటువంటి మాటలు పడి జీవించలేడు. కానీ నేను ఉన్నాను మర్యాదు. నా ఫ్రెండ్స్ ఎంత గేలిచేశారో తెల్సా అక్కా! కాలేజీ లైఫ్‌లో ఫ్రెండ్స్, సినిమాలు, పార్టీలు అనేవి సరదాలు. ఆ లైఫ్‌లో యోగిలా నువ్వు కాబట్టి ఉండకల్గావు కాని మరెవరూ ఉండరక్కా! అందులో ఉండే మధురిమ అందుకే నీకు అర్థంకాదు స్నేహితులంటే కేవలం మనల్ని పాడు చేసే వారని నీ అభిప్రాయం కాని అది తప్పక్కా! మంచి సాంగత్యం ఉన్న ఏ వ్యక్తి చెడిపోడు. నీకున్న అభిప్రాయంతో నువ్వేనాడూ నాకు

వాకెవరూ ఇవ్వలేరు. ఫ్రెండ్స్‌తో సినిమాలకు తిరిగిన నేను, మళ్లీ వారిని ఆవిధంగా త్రిప్పకపోతే బావుంటుందా? రెండు మూడుసార్లు నిన్ను అడగబోయి, నీముఖం చూసి సాహసింప లేకపోయాను. ఉదయం పూట కాస్త చిన్న ఉద్యోగం ఏదైనాచేసి నాకవసరమైన డబ్బుని సంపాదించుకుందామని ఆరాటపడ్డాను. ఈ విషయం నీకు తెలియకుండా ఉండాలనిఎంతప్రయత్నించినా, అది వృధాయే అయింది ఆ రోజంతా నన్ను సాధించావు. నేను స్వంతంగా డబ్బు సంపాదించుకోవటం నీవు సహించలేకపోయావు. నేను పూర్తిగా నీమీదే ఆధారపడాలి నువ్వు చెప్పినట్లు వినాలి. అది నీ సిద్ధాంతం.

ఒకొక్కరోజు కళ్లలో నీరు తిరిగినంత పనై ఎప్పుడెప్పుడీ చదువైపోతుంతా? ఎప్పుడెప్పుడు నీ చెరనుండి బయటపడతానా అనుకునేవాణ్ణి. అందుకు త్వరగా అవకాశాలు కల్గించమని దేవుడికి నమస్కారాలు చేసుకునేవాణ్ణి.

పుస్తకం ముందేసుకు కూర్చుంటేనే త్యాగాన్నీ, కష్టాన్నీ వల్లెవేస్తూండే దానివి. నిజానికి నువ్వు మాకోసం చెప్పలేని త్యాగాన్నే చేశావు. మాకోసం ఎంతో కష్టపడ్డావు. కానీ రోజూ చెప్పిందే చెప్పటంతో మొదట కల్గిన జాలి కరిగిపోయి, ఆ స్థానంలో ఏహ్యభావం కలగటం మొదలుపెట్టింది. నీవు చేసే హితబోధతో తల మొద్దుబారిపోయింది. నీవు చేసిన త్యాగం వెనుక స్వార్థం ఉన్నది. మంచి మనసుతో త్యాగం చేసిన ఏ వ్యక్తి, తన త్యాగాన్ని, ఇన్నిసార్లు వల్లెవేసికోదు రోజూ నీ పాఠం వినాలంటే చెప్పలేనంత తలనొప్పి. అయినా నీ అధీనంలో ఉన్నందుకు భరింపక తప్పలేదు.

కాలేజీ అయిపోగానే ట్యూషన్లు. గంటల కొద్దీ కాలేజీలో కూర్చొని తిరిగి ఇంటికి వచ్చేసరికి— అన్ని సబ్జక్టులకు అవసరం ఉన్నవి లేనివి అన్న తేడా లేకుండా ట్యూషన్లు పెట్టించావు, బలవంతంగా. దానితో కాలేజీలో వినొచ్చు అని ట్యూషన్‌లో మానా, ట్యూషన్‌లో వినొచ్చు అని కాలేజీలోను మొత్తానికి వినాలనే ఇంట్రస్ట్ చచ్చిపోయింది. బొమ్మల్లా క్లాసుల్లో కూర్చోటం తప్పితే వాళ్లేం చెబుతున్నారో, మేమేం అర్థం చేసికుంటున్నామో, ఇంటిదగ్గర ఏం చేస్తున్నామో, పరీక్షల్లో ఏం రాస్తున్నామో మాకే తెలియని విషయం.

అంతకంటే నువ్వు ఆదరణతో, ప్రేమతో, ఆప్యాయతతో మమ్మల్ని ట్రీట్ చేసిఉంటే మాలో మార్పు ఉండి కొంతవరకైనా నీ ఆశయాన్ని నెరవేర్చగలిగే వారము.

ఎంతమంది అక్కలు తండ్రులు చనిపోతే కుటుంబ భారాన్ని నెత్తిన వేసికోవటంలేదు? అందరూ నీలాగే ఉన్నారా? వారందరూ నీలాగే పాఠాలు వల్లెవేస్తున్నారా?

నీలో జీర్ణించుకుపోయిన అహంకారం నిన్ను మంచి చెడులను గుర్తించనీయడం లేదు

నీలో నిలిచిపోయిన గర్వం నిన్నెలా మాట్లాడనివ్వాలో తెలియపరచడంలేదు.

నీ దృష్టిలో నీవు త్యాగివి.


నీవు తనకు ఇప్పట్లో పెళ్లిచెయ్యవని తెలిసి. వనజ తనదారి తను చూచుకుంది.

ఇంతవరకూ నీవు మాకు చేసిన సహాయానికి కృతజ్ఞులం. నీలో ఉన్నగర్వం మమ్మల్ని మరక్కడ నిలవనీయడంలేదని తెలియజేయటానికి విచారిస్తున్నాను.

ఇన్నాళ్ళూ ఎలా ఉన్నాను అంటే కేవలం నా స్వార్థంకోసం. గ్రాడ్యుయేట్‌ని అవుతేనే గాని హోపాటి ఉద్యోగస్తుణ్ణి కాలేను అన్న విషయం తెల్సి, నా స్వార్థంకోసం నువ్వు ఎన్ని అన్నా పడిఉన్నాను. మిగిలిపోయిన పార్టుని ఏదో ఉద్యోగం చేస్తూ పూర్తి చేసికోలేకపోను. విజయవాడలో హోపాటి ఉద్యోగం వచ్చింది. ఎల్లుండి చేరమని ఈరోజు లెటర్ వచ్చింది. అందుకే వెళ్లిపోవటానికి నిశ్చయించుకున్నాను. అమ్మ నీదగ్గర ఉండటానికి ఇష్టపడటంలేదు. అందుకే ఇద్దరం వెళ్లిపోతున్నాం.

ఇట్లు,
నీ తమ్ముడిని అన్పించుకోవటానికి
అర్హతలేని
రామం!

కసిగా ఉత్తరాన్ని నలిపి ఉండచేసి తిట్టుకున్నాను. 'కృతఘ్నులు. ఇంత త్యాగం చేసి...ఇంత కష్టపడి...' ●



సీరియల్



పిల్లలతో ప్రేమయాత్ర

పరిమళా సోమేశ్వర్

జరిగిన కథ

కాంతారావు పెళ్ళయిన దగ్గర్నుంచి హనీమూన్‌కి వెళ్ళాలనుకుంటున్నాడు ఇద్దరు పిల్లలు కలిగినా అతని ఆశ తీరలేదు. అనుకోకుండా వచ్చిన డబ్బుతో పిల్లలతోసహా ప్రేమయాత్రకి బయల్దేరి తీరాలి అనుకున్నాడు. అతని కోరిక కళ్యాణిని మొదట్లో ఆశ్చర్యపరిచినా — ఆ ప్రయాణం ఆమెకీ ఆనందమే. బయల్దేరదామంటే బయల్దేరదామనుకున్నారు. వారి మొదటి మజిలీ తిరుపతి దైవదర్శనం అయ్యాక కాళహస్తి వెళ్ళారు. ఆ తర్వాతి ప్రయాణం కంచికి. మొత్తం మీద, కంచి చేరుకునే వరకు వారి యాత్ర ఆనంద భరితంగానే వుంది, కంచిలోవున్న దేవాలయాలన్నింటినీ సందర్శించారు.

10

రిక్షావాడిని చూడగానే కంచిపట్టు చీర గుర్తుకు వచ్చి కళ్యాణి గబగబ నడచి వెళ్ళి రిక్షాలో కూర్చుంది. భర్త కూడా కూర్చున్న తరువాత 'ఇంకా చూడవలసిన వేమి ఉన్నాయ్?' అనడిగింది

'మనం వెళ్ళే తోవలోనే బట్టల దుకాణాలున్నాయిండీ. అక్కడ మీరు చీర కొనుక్కున్న తరువాత కంచి కామకోటి శంకరాచార్యుల వారి మఠం దగ్గరకు తీసుకుపోతాను' అన్నాడతను.

బట్టల దకాణాల దగ్గరకు వచ్చేక రిక్షా ఆగింది. వాళ్ళు దుకాణంలోకి ప్రవేశించగానే దుకాణం యజమాని, 'రండి. రండి. కూర్చోండి' అంటూ మర్యాదగా వ్వచ్ఛమైన తెలుగులో స్వాగతం పలికేడు.

కళ్యాణి, కాంతారావు కూర్చున్నదే తడవుగా పిల్లలిద్దరూ వాళ్ళ చేతుల్లో నుండి తప్పించుకుని వెళ్ళి ఆ దుకాణంలోని బట్టలన్నీ సర్దసాగేరు చీరల బేరం కొచ్చిన వాళ్ళ పిల్లలను యేమీ అనకూడదు కనుక మంచి మాటలతో వాళ్ళకు నచ్చచెప్పటానికి విఫల ప్రయత్నాలు చేసేడు షాపులో పనిచేసే కుర్రవాడు. కళ్యాణి ముందు చీరలు కుప్పగా పోసి వో కంట పిల్లల వైపు కోరచూపులు విసురూ్త రెండో వైపు కళ్యాణితో పళ్ళికిలించి మాట్లాడుతున్నాడు దుకాణం యజమాని.

కళ్యాణి చీరలన్నీ చూసి చివరకు జరీ అంచుగల ఎర్ర చీరను ఎన్నుకుంది. 'దీని ఖరీదెంత?' అనడిగేడు కాంతారావు.

'ఎనభై రెండు రూపాయల తొంభై తొమ్మిది పైసలు.' అన్నాడు షాపు యజమాని.

'ఇంకా ఆ ఒక్క పైసాకూడా తక్కువ ఎందుకు పెట్టేడు? ఎనభై మూడే అనవచ్చుకదా' అనుకుంది కళ్యాణి మనసులో

ఐతే లౌక్యం తెలిసిన కాంతారావు మాత్రం 'వెధవ. చూడు...తొంభై తొమ్మిది పైసలు పెట్టినా రూపాయలు ఎనభై రెండే అనుకుంటారు కాని, కస్టమర్సు ఎవరూ ఎనభై మూడు రూపాయలు అనుకోరు. ఇదంతా బిజినెస్ టాక్టిక్స్' అనుకున్నాడు కసిగా.

'ఇచ్చే బేరం చెప్పండి.' అంది కళ్యాణి ఆరిందాలా.

'మనదేవూరండీ?' అనడిగేడు. దుకాణం అతను.

'హైదరాబాదు' అని సమాధాన మిచ్చేడు కాంతారావు.

'హైదరాబాదులో యీ చీరను నూట ముప్ఫై ఐదు రూపాయలకు తక్కువ ఎవరైనా మీకిస్తే నేను నా చెవికోసిస్తాను మీకు, ఇక్కడ మేము స్వయంగా నేస్తాం కనుక, సరసమైన ధరలకు అమ్ముకుంటున్నాం. మా దగ్గర హోల్‌సేల్‌గా కొని రెట్టింపు లాభం పొందుతారు మిగతావాళ్ళు' అంటూ యీ భారతదేశంలో తనంత నిజాయితీపరుడైన బట్టల వ్యాపారస్తుడు మరొకడు లేడు అన్న అర్థం స్ఫురించేట్టుగా ఒక అరగంట మాట్లాడి, చివరకు బేరం చేయిటం అయినాక డెభై ఏడు రూపాయల తొంభై నాలుగు పైసలకు ఆ చీరను కళ్యాణికిచ్చేడు.

'మరో చీర కొనరూ?' అన్నాడు వాళ్ళు లేస్తుంటే.

'అబ్బే! ఇప్పటికిది చాలులెండి...' అంటూ నసిగేడు కాంతారావు.

దుకాణం అతను వెంటనే లందుకుని 'నాకు తెలుసండీ! మీరు యాత్రలో ఉన్నారు. తగినంత డబ్బు మీ దగ్గర ఉండకపోవచ్చు. అందుకే మీ వంటి యాత్రికుల కోసం ఒక చక్కని మార్గాన్ని కనిపెట్టేం మేము, మీరు కనుక పది రూపాయలు ఎడ్వాన్సుగా యిచ్చి మీ అడ్రెస్ వ్రాసిచ్చేరంటే మీ యింటికి రిజిస్టర్ పార్సెలు చేసి పంపిస్తాం చీరల్ని' అన్నాడు.

కళ్యాణి, కాంతారావు ఒకరి మొహం

ఒకరు చూసుకొన్నారు. 'వీళ్ళు ఇంత నిజాయితీగల వ్యాపారస్థులు కూడా ఉంటారా!' అన్నట్టు.

కాంతారావు మాత్రం 'వద్దులెండి. అంత అవసరమైతే మీకు ఉత్తరం వ్రాసి తెప్పించుకుంటాంలెండి యింటికి వెళ్ళిన తరువాత' అన్నాడు.

వాళ్ళు బయటకు వచ్చేక రిక్షా అతను దుకాణదారునికి నవ్వుతూ నమస్కారం చేసి, రిక్షా వైపుకు నడిచేడు. మళ్ళీ రిక్షా కదిలింది.

ఎక్కడా ఆగకుండా సరాసరి శంకరాచార్యుల వారి మఠం దగ్గరకు వెళ్ళి ఆగింది. ఆ సమయంలో శంకరాచార్యుల వారు 'టూర్'లో ఉండటం వల్ల ఆయనను సందర్శించే అవకాశం లభించలేదు వాళ్ళకు. ఆయన శిష్యగణాలలో ఒకరిద్దరిని చూసి, "వీళ్ళు మామూలు మనుషుల కంటె, భిన్నంగా ఏమీ కనపడటం లేదే!' అనుకుంది కళ్యాణి.

ఆ తరువాత తాము బసచేసిన హోటలుకు తీసుకు వెళ్ళింది రిక్షా.

రిక్షా దిగేక కాంతారావు రిక్షా అతని చేతిలో పదిరూపాయల నోటు పెట్టేడు.

'అయ్యో! అంతేనాసార్! ఊరంతా చూపించేను. ఇంతకష్టపడితే మీరు యిచ్చేది పదిరూపాయలా?' అన్నాడు. కాంతారావుకు దిక్కు తోచలేదు. ఎంత చూపినా రిక్షాకు పదిరూపాయల కంటె ఎక్కువ యివ్వవలసిన అవసరం ఏమాత్రం కనపడలేదు అతనికి. ఐనా అలా అనటానికి 'డిగ్నిటీ' అడ్డురావటం వల్ల మారు మాట్లాడకుండా మరో ఐదురూపాయలు తీసి అతనికిచ్చేడు.

రిక్షావాడు ఆ పదిహేనురూపాయలూ అందుకుని నమస్కారం పెట్టి వెళ్ళిపోయేడు.

వాళ్ళు కాళ్ళీడ్చుకుంటూ రూములోకి వెళ్ళి, బట్టలు మార్చుకుని, భోజనంచేసి, కాసేపు విశ్రమించి మళ్ళీ ఆ సాయంత్రానికి గది ఖాళీచేసి బస్సులో మద్రాసు ప్రయాణమయ్యారు.

* * *

వాళ్ళు మద్రాసు చేరుకునేసరికి రాత్రి ఎనిమిది గంటలు కావస్తోంది. ఆ పగలంతా కంచిలో తిరిగి, వెంటనే ప్రయాణం చెయ్యటంవల్ల అందరూ ఆపాటికి అలసిపోయేరు.

సిటీలో బస్టాపుకు దగ్గర్లో ఉన్న హోటల్లో దిగి స్నానాలుకూడా చెయ్యకుండానే భోజనాలు ముగించేరు. ఆ వెంటనే పిల్లలు నిద్రమత్తుతో ప్రక్కమీద వాలిపోయేను.

'నాకైతే వళ్ళంతా చీదరగా ఉంది. స్నానం చెయ్యందే నిద్రపట్టదు' అన్నది కళ్యాణి.

'ఐతే త్వరగా చేసిరా!' అన్నాడు కాంతారావు ఆవలిస్తూ.

'అబ్బో. నన్ను చెయ్యమని మీరు తప్పించుకుందా మనుకుంటున్నారేమో!'



ఆ ఆటులేం సాగవు. వెళ్ళి ముందు మీరు స్నానంచేసి రండి. మీ వళ్ళంతా దుమ్ము కొట్టుకుని ఉంది.' అన్నది కళ్యాణి.

గత్యంతరం లేక కాంతారావు బాత్ రూములోకి వెళ్ళి ఐదునిమిషాల్లో స్నానం ముగించుకుని, ఇస్త్రీలుంగీ కట్టుకుని వచ్చేడు.

'అతను రాగానే కళ్యాణి బాత్ రూములోకి వెళ్ళింది. ఆమె వెళ్ళగానే కాంతారావు పెద్దలైటుతీసి బెడ్ లైట్ వేసి, అలసటగ పక్కమీద వాలేడు.

అతని కనురెప్పలు బరువుగా వాలిపోతుంటే బద్ధకంగా పక్కకు ఒత్తిగిలి చిన్నకునుకు తీసేడు.

అలా ఏన్ని నిమిషాలు గడచిందీ అతనికి తెలియకముందే ఎందుకో హఠాత్తుగా కళ్ళు తెరచి చూసేసరికి కళ్యాణి అప్పుడే స్నానం చేసి, వంటికి ముదురు నీలంరంగు టర్కీ టవలు చుట్టుకుని వచ్చింది,

ఆమె శరీరంనుండి వస్తున్న పియర్సు సోపు వాసన అతని నిద్రమత్తును కాస్తా చెదరగొట్టేసింది.

'ఏమిటలా చూస్తారు ? అప్పుడే నిద్ర వచ్చేసిందేమిటి ? ఏదీ మీరు కొంచెం అవతలకు జరగండి. అక్కడున్న చీరా, జాకెట్టూ తీసుకోవాలి' అంటూ అతని మీదుగా వంగి సూట్ కేసుమీద చెయ్యి వేసింది కళ్యాణి.

ఆ భంగిమలో కళ్యాణిరూపం పిచ్చెత్తించింది కాంతారావుని—ఆమె తప్పించుకోవడానికి అవకాశం లేకపోయింది.

కళ్యాణి కళ్ళుతెరచి చూసేసరికి తెల్లవారు ఝామున నాలుగు గంటలు కావస్తోంది. అనాచ్ఛాదంగా ఉన్న తన శరీరాన్ని చూసి సిగ్గుపడి, లేచి కూర్చుంది. వెంటనే పక్కనే ఉన్న కాంతారావు నుదుటిమీద చిన్నగా ముద్దు పెట్టుకుని లేచింది.

కొన్ని గంటల క్రితం అనుభవించిన మధురావేశం తాలూకూ ఛాయలింకా ఆమె శరీరాన్నావరించి ఉండటంవల్ల ఆమె కేదో మత్తుగా, నిస్సత్తువగా ఉన్నట్టయి అరమోడ్పు కండ్లతో తూలుతూ మంచం దగ్గరకు వచ్చి భర్త పక్కనే కూర్చుంది మంచంమీద.'

అప్పుడే కళ్ళుతెరచి చూసేడు కాంతా

పిల్లలతో ప్రేమయాత్ర

రావు. ఎదురుగా పల్చని నైలాన్ చీర మడతలమధ్య పొంగి పొరలుతున్న యౌవనంలో మత్తుగా, కూర్చున్న కళ్యాణిని చూస్తుంటే అతని శరీరంలోని రక్తం మళ్ళీ వేడెక్కింది 'కళ్యాణి ! ఏమిటివాళ యింత అందంగా ఉన్నావు? నువ్వు నా కళ్యాణివేనా ? లేదా యీ భూలోకంలోకి నాకోసం వచ్చిన అప్సరసవా ?' అంటూ ఆమెను తనమీదకు లాక్కున్నాడు నిద్రమత్తులో. కళ్యాణి నరాలు పశంతప్పి, అతనిని లతలా అల్లుకుపోయింది. 'కళ్యాణి ! మనం యీ ప్రయాణం చేయటం ఎంత మంచిదయిందో తెలుసా ? నీలో రోజా కొక్క కొత్త అందాన్ని చూస్తున్నాను... నిన్నే భంగిమలో చూసినా సమ్మోహితుడినై పోతున్నాను. మనపెళ్ళి కాకముందు కూడా నేను నిన్నింతగా ప్రేమించలేదేమో! మానసికంగా, శారీరకంగాకూడా నీమీద నాకు క్షణక్షణానికీ కోరిక పెరుగుతోంది.' అంటూ ఉద్రేకంగా యేమేమో మాట్లాడుతుంటే ఏదో కలలోలా ఆ అనుభవాన్ని ఆనందించి, సొమ్మసిల్లి, మరల నిద్రలోకి ఒరిగిపోయింది కళ్యాణి.

మళ్ళీ యిద్దరికీ మెలకువ వచ్చేసరికి బాగా తెల్లవారిపోయింది.

రాత్రి కలిగిన మధురానుభవాల తీవ్రత, యింకా వారి శరీరాలను విడవనంటుంటే ఒకరినొకరు హత్తుకుని, ఒకరిలో ఒకరు ఒదిగిపోతూ పడుకున్నారు కాసేపు. విడి వడిన

ఇందిరా! జయేందిరా!

మందస్మిత రుచిరానన!
ఖండిత శత్రువితానా!
అభినందన లందుకొనుమ
ఇందిరా! జయేందిరా!—

ధైర్యమ్మున, స్థైర్యమ్మున
శౌర్యమ్మున చతురతలో
రాణవహించిన భారత
రమణీ! ప్రియ దర్శినీ!

—తుల్లాది రామచంద్రశాస్త్రి

తన వేళ్ళతో ముంగురులను సవరిస్తున్న అతని చేతి వేళ్ల స్పర్శలోని ఆనందాన్ని అనుభవిస్తూ 'ఏమిటి, మీరు రోజు రోజుకీ మరీ కుర్రవాడిలా తయారవుతున్నారు? రాత్రి మీ ప్రవర్తన గుర్తుకొస్తే మీ ముఖం చూట్టానికే నాకు సిగ్గువేస్తోంది.' అంటూ తన ముఖాన్ని అతని గుండెలో దాచేసుకుంది కళ్యాణి.

'ఈక్షణాలు కదలకుండా శాశ్వతంగా యిలాగే ఉండిపోతే, ఎంత బాగుండును కళ్యాణీ!' అన్నాడు కాంతారావు. మరి కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా మత్తుగా కదలినయ్, హఠాత్తుగా కెవ్వుమన్న పాప ఏడుపు విని భర్త కౌగిలినుండి యివతలకు వచ్చింది కళ్యాణి. పాప ఏడుపుకు బాబిగాడుకూడా లేచి, 'అమ్మా' అంటూ పిలిచేడు. తమ మధురక్షణాలకు భంగం కలిగించిన ఆ యిద్దరూ తమ కడుపున పుట్టిన పిల్లలుకాబట్టి సరిపోయింది కాని మరెవరయినా అయినట్లయితే నిలువునా చంపేసేవాడు కాంతారావు.

కళ్యాణి పిల్లలను ఎత్తుకుని లేచి, కాలకృత్యాలన్నీ ముగించేసింది. అందరూ తయారై ఎనిమిది గంటలకల్లా ఫలహారం ముగించి, టాక్సీలో మద్రాసు నగరాన్నంతటినీ ఓసారి కలియజూసేరు మ్యూజియం జూ, పార్కులన్నీ చూసేరు మధ్యాహ్నం వరకు. మ్యూజియం, జూ రెండుకూడా హైదాబాద్ లోని సాలర్ జంగ్ మ్యూజియం జూలాజికల్ పార్కులకంటే యేమంత గొప్పగా లేవని భార్యాభర్తలిద్దరూ ఏకగ్రీవంగా తీర్మానించేరు. మ్యూజియంలో కొన్ని పెయింటింగ్సు మాత్రం బాగున్నాయంది కళ్యాణి. అక్కడి మెట్లన్నీ ఎక్కి దిగి వచ్చేసరికి కళ్యాణి కాళ్ళు పీకుతున్నాయంటూ గోలపెట్టింది.

'మనం పొందిన ఆనందాన్ని గుర్తుకు తెచ్చుకుని, ఈకాళ్ళ నొప్పులు మర్చిపోవటానికి ప్రయత్నించు' అంటూ భర్త ఓదార్చేడు.

అప్పటికి భోజనం టైము అవటం వల్ల అక్కడేఉన్న టూరిస్టు బస్సు గైడును దగ్గరలో మంచి హోటలేముంది? అని అడిగేడు కాంతారావు.

'అశోకాహోటల్' అని సమాధాన మిచ్చేడు గైడు. పదినిమిషాల్లో కరవర

పిల్లలతో ప్రేమయాత్ర

లాజే కడుపులతో హోటల్లోకి వెళ్ళి కూల బడ్డారు. ఎయిర్ కండిషను రూములు, ఖరీదైన ఫర్నిచర్‌తో ఉన్న ఆ హోటల్లోకి ఎండకు మాడిపోయి, వాడిపోయిన వదనాలతో నీరసంగా ప్రవేశించి భోజనానికి ఆర్డరిచ్చేరు.

హోటలునిండా జనం అందరూ ఆవురావురు మంటూ అన్నం తింటున్నారు జనం ఎక్కువగా ఉండటంవల్ల సర్వర్ భోజనాలు తెచ్చేసరికి పదిహేను నిమిషాలు పదిహేను యుగాలుగా గడుపుతూ అన్నం కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు కళ్యాణీ, కాంతారావు.

తీరా భోజనం పళ్ళెంలో ముందు పెట్టు కొని, తినబోయేసరికి పాప చెడ్డీ కాస్తా పాడుచేసుకుంది. 'అమ్మా...జీ...'అంటూ కళ్యాణి పై ప్రాణాలు పైనే పోయినయ్. అక్కడున్న వాళ్ళంతా బాగా నాగరికంగా, ఫాషనబుల్‌గా ఉన్నారు. దానికి తగ్గట్టు వాళ్ళు ఆ సమయంలో భోజనం చేస్తు న్నారు. ఇలాటప్పుడే ఉన్నట్టుండి మరెక్కడా చోటు దొరకనట్టు ఈ పిల్లయీ పని చెయ్యాలా?

పాప నీడ్చుకుంటూ బాత్‌రూములోకి తీసుకువెళ్ళి దానిని, చెడ్డీని కడిగి, లోలోపల పళ్ళు నూరుకుంటూ వచ్చింది పది నిమిషాల తరువాత కళ్యాణి.

ఆ హడావిడిలో ఆమెకు ఆకలికూడా చచ్చిపోయింది. పాప యేదో చేయరాని మహాపరాధం చేసినట్టు చింతగానో ఆగ్రహం తెచ్చుకుంది కళ్యాణి. ఆ సమయంలో పాప పసిపిల్ల అనీ, దానికలాటి ఉచితానుచితాలు, సమయాసమయాలు తెలియవనీ ఆమెకు తోచనేలేదు. ఎంతసేపూ అది చేసిన పనిని చుట్టూ ఉన్న వాళ్ళలో ఎవరైనా చూసేరేమో, చూసి తమని అసహ్యించుకుంటున్నారేమో—అదే ఆమె బాధ!

ఇక బాబిగాడు కూడా తిన్నంత అన్నం తిని తరువాత గాజుగ్లాసులతో, ప్లేట్లతో బల్లను కొడుతూ ఆ ధ్వనికి పరవశించి పోతున్నాడు. ఇంకా ఆ హోటల్లో ఉన్న కొలదీ తమ పరువు పోతుందన్న విషయం గ్రహించి, గబగబ నాలుగు మెతుకులు కతికి బయటపడ్డారు.

బయటకు రాగానే ఆటోరిక్షా పిలిచి, సరాసరి తాము బసఉన్న హోటలుకే పోయేరు. గదిలోకి వెళ్తూనే ఇంక కళ్యాణి తిట్లు మొదలెట్టింది. 'ఛీ ఛీ! ఏం పిల్లలు వీళ్ళు! ఇంత ఇండీసెంటు పిల్లల్ని నేను ప్రపంచంలో చూడలేదు' అంది.

'పిల్లలంటేనే 'యిండీసెన్సీ'కి మారు పేరు కళ్యాణి! ప్రత్యేకించి మన పిల్లలనే అనుకోవటమెందుకు?' అన్నాడు బట్టలు మార్చుకుంటూ కాంతారావు.

'అయ్యో రాత! అంత పెద్ద హోటల్లో అందరిముందు 'అలాటి'పని ఏ పిల్లలైనా చేస్తారా అసలు?' భర్తని నిలదీసి అడిగింది కళ్యాణి.

'నా పాతికేళ్ళ జీవితంలోనూ, అఫ్ కోర్స్, యిలాటి సంఘటన నెప్పుడూ నే నెదుర్కోలేదనుకో. ఐనా అవకాశం వస్తే కాని ఏదీ అనుభవంలోకి రాదు కదా!' అంటూ పక్కమీద వాలేడు.

కళ్యాణికూడా కోపంలో ఉండటంవల్ల పిల్లలతోపాటు తానుకూడా పడుకుంది యిక సాయంత్రంవరకు ఎక్కడకూ వెళ్ళకూడదని.

సాయంత్రం నిద్రలేచి ఫలహారాలు ముగించేక ఎక్కడకు వెళ్ళాలన్న ప్రశ్న వచ్చింది.

'బీచ్‌కి వెళ్దాం' అంది కళ్యాణి.


'సినిమా చూసి చాలారోజులయిందోయ్! ఇవ్వాళ్టికో యింగ్లీషు పిక్చర్ చూద్దాం. రేపు సాయంత్రం బీచ్‌కి పోదాంలే! రేపు కూడా యిక్కడే ఉండదల్చుకున్నాం కదా!' అన్నాడు కాంతారావు.

కళ్యాణికి కూడా ఆ సూచన నచ్చటంవల్ల వాగ్వివాదాలేమీ జరగకుండానే సినిమా హాలుకు వెళ్ళేరు.

అది ఇంగ్లీషు పిక్చరవటంవల్ల అక్కడకు వచ్చినవాళ్ళంతా చాలామంది అల్ట్రా మోడర్న్ వేషధారణలో ఉన్నారు. బాబ్‌డ్ హైర్లు, పెదవులకు లిప్‌స్టిక్కులు, శరీరంలో సగభాగాన్ని చూపే బట్టలు అన్నీ చూసేక వాళ్ళందరిముందూ తానెంతో అనాగరికంగా ఉన్నట్టు ఫీలయ్యి, కించపడింది కళ్యాణి.

'ఛ, ఛ! ఈ పిల్లలమూలంగా నేను మరీ రోజురోజుకీ అమ్మమ్మలా తయారవుతున్నాను. కాస్త బయట ప్రపంచంలోకి వచ్చినప్పుడన్నా 'ట్రిమ్'గా ఉండటం అలవాటు చేసుకోవాలి' అనుకుంది.

అక్కడకు వచ్చినవాళ్ళలో ఎక్కువమంది ఆడవాళ్ళే ఉన్నట్టు కనపడుతున్నారు. ఆ ఆడ వాళ్ళల్లో ఒంటరిగా వచ్చిన పడుచుపిల్లలు, జంటగా వచ్చిన — యువతులు మాత్రమే కాక మగతోడు లేకుండా వచ్చిన ప్రౌఢలుకూడా తక్కువ మందేమీ లేరు.



"వీళ్లందరికీ పెళ్లిళ్లు కాలేదా ? తమలా వీళ్లకు పిల్లలు పుట్టరా ? పుడితే వాళ్లను వదిలేసి యిలా స్వేచ్ఛగా సినిమాలకు ఎలా రాగలుగుతున్నారు ? కొందరు పెళ్లయి, జీవితాన్ని అనుభవించిన వాళ్లలా కనపడుతున్నా, భర్తలు వెంటలేకుండానే ఒంటరిగా ఎలా వస్తున్నారు ?' మొదలైన ప్రశ్నలన్నీ కళ్యాణి బుర్రలోదూరి వేధించసాగినయ్

ఐతే తనను వేధించే ప్రతి సమస్యనూ అది ఎంత చిన్నదైనా సరే — భర్తకు కూడా చెప్పి వేధించటం ఆమెకు అలవాటు అందువల్ల తన మనసులో అనుకుంటున్నదంతా అడిగేసింది భర్తని హాల్లోకి వెళ్లి కూర్చున్నాక.

వాటన్నిటికీ వోపికగా యిలా సమాధానం చెప్పేడు కాంతారావు 'వాళ్ళు నీలాగా చీరా జాకెట్టూ తొడుక్కుని, నుదుట కుంకం బొట్టు పెట్టుకోక పోయినా, యింటి దగ్గర వాళ్ళూ ఆడవాళ్లలానే ఉంటారు వాళ్ళూ నీలాగానే పెళ్లిచేసుకుని, పిల్లల్ని కంటారు కాని 'యిందాక హోటల్లో పాస చేసిన 'ఇండీసెంట్ పని'ని చూసి నువ్వు కోపం తెచ్చుకున్నావు చూసేవ్ ? అలాటి ఇండీసెంటు పనులను వాళ్ల పిల్లయికూడా అంతకంటె ఎక్కువగానే చేస్తారు అందుకే వాళ్లను బయటకు తీసుకురారు తల్లిదండ్రులు తాము మాత్రం 'డీసెంటు'గా అలంకరించుకుని బయటకు వస్తారు ఇకపోతే పెళ్లయి కూడా భర్తలేకుండా ఒంటరిగా సినిమాలకు వచ్చే స్త్రీలను గురించంటావా, అది యీనాటి ఫ్యాషన్ ! ఇరవై, ముప్పై సంవత్సరాల క్రితం భర్త పక్కనె నడుస్తూ 'అతనితో కలిసి సినిమాలకు షికార్లకు వెళ్లటమే నాగరికత అనీ, స్వేచ్ఛ అని భావించేది భారతస్త్రీ కాని యిప్పుడు భారతస్త్రీకి భర్తతోకలిసి సినిమాలకు, హోటళ్లకు వెళ్లటం నామోషిగా అనిపించి, అన్నిటికి ఒంటరిగానే వెళ్లటం మొదలెడ్తోంది భర్త ఆఫీసునుండి సరాసరి ఏ క్లబ్బుకో, బార్‌కో పోతే భార్యామణి సాయంత్రపు చల్లగాలిలో షాపింగుకు, సినిమాలకు బయల్దేరుతుంది మళ్లీ యిద్దరు యించుమించు ఒకగంట అటూ యిటుగా ఏ అర్ధరాత్రికో యింటికి చేరు

పిల్లలతో ప్రేమయాత్ర

కుంటారు నాగరికత పెరుగుతున్నకొలదీ వివాహ వ్యవస్థ ఒక 'కో ఆపరేటివ్ సంస్థ'లా మారిపోతోందే తప్ప హృదయ గతమైన అనుబంధాలకు, సున్నితమైన సహజీవనానికి యేమాత్రం చోటులేకుండా పోతోంది' అన్నాడు.

ఆ మాటలు వింటుంటే కళ్యాణికి ఆ క్షణంలో తాను చాలామంది స్త్రీలకంటె ఎంతో అదృష్టవంతురాలి ననిపించింది ఎన్ని అవమానాలు, పరువు తక్కువపనులు చేసినా, యీ పిల్లలను వదిలి తాను స్వేచ్ఛగా తిరిగి, ఆనందించగలదా? భర్త వెంటలేకుండా ఒకసినిమాని కాని, పార్కులోని ప్రశాంతతను కాని షికారులోని హాయిని కాని పొందగలదా? వద్దు వద్దు తానిలాగే ఉండాలి తానూ, భర్తా, తన పిల్లలూ, అనురాగలతలతో బంధింపబడి ఎల్లప్పుడూ, ఒకేచోట ఉండాలి సుఖమో దుఃఖమో అందరూకలసే అనుభవించాలి పిల్లలను, భర్తను మానసికంగా తనకి దూరంచేసే స్వేచ్ఛ తనకి అవసరంలేదు' అనుకుంది కళ్యాణి దృఢంగా

ఆ సమయంలో తన పక్కన, తన ముందూ, వెనుకా ఒంటరిగా 7 జు బొమ్మల్లా రంగురంగుల దుస్తులు ధరించి కూర్చున్న ఆ ఆడవాళ్లందరినీ చూస్తే వెగటనిపించింది ఆమెకు అంతే కాక యిద్దరు పసిపిల్లలను వెంటపెట్టుకుని యింగ్లీషు సినిమా చూట్టానికి వచ్చిన యీ అనాగరికులు ఎవరా? అన్నట్లు ఆశ్చర్యం, నిరసన కూడిన దృష్టులను తమపై వోరగా ప్రసరించుతున్న కొందరు స్త్రీలనుకూడా ఆమె చూడకపోలేదు వాళ్లు అలా తనని చూస్తే కళ్యాణికి అవమానం కలగలేదు సరికదా పైగా తనలోతానే నవ్వుకుంది

అసలు సినిమా మొదలయ్యే ముందు ముప్పావు గంటసేపు రాబోయే సినిమాల లోని కొన్ని సీన్సు చకచక చూపిస్తుంటే పిల్లలిద్దరూ ఆ వేగాన్ని, రంగులను నోళ్లు తెరచుకుని చూస్తూ కూర్చు న్నారు అంతసేపూనూ కాని తీరా సినిమా ప్రారంభమయ్యేసరికి వాళ్లకు నడుం నొప్పి పుట్టి 'ఇక యింటికి పోదాం!' అన్న అర్థం వచ్చేలా మారాం చెయ్యటం. మొద లెట్టేరు కాంతారావు బయటకు వెళ్లి ఒక బిస్కట్టు పాకెట్టు కొనుక్కుని వచ్చేడు. అంతవరకు కళ్యాణి పిల్లలిద్దరి తోనూ కుస్తీపడుతూ తనముందు కూర్చున్న వాళ్లు ఉరుమురిమి వెనక్కి చూస్తుంటే తనుకూడా వాళ్లవంక తీక్షణంగా చూడ సాగింది

బిస్కట్లు తినటంలో మునిగిపోయిన పిల్లలు పదిహేను నిమిషాలపాటు ప్రశాం తంగా ఉన్నారు అవి తినటం పూర్తయి నాక మంచినీళ్లు కావలసి వచ్చి 'బా,బా!' అంటూ వాళ్ల 'కోడ్'భాషలో అరవసాగేరు. ఇక గత్యంతరం లేక కాంతారావు పిల్ల లిద్దరినీ బయటకు తీసుకువెళ్లి మంచి నీళ్లిప్పించి తీసుకు వచ్చేడు వాళ్లు కాస్త కుదురుగా కూర్చునేసరికి ఇంటర్వెల్ అయింది ఆ సమయంలో అటుగా వచ్చిన చిప్సు కుర్రవాడిని చూస్తూనే వాడివైపు చూపి, కొనమని తండ్రి నడిగేడు బాబిగాడు

వాళ్లకు, తమకీ అందరికీ కలిపి నాలుగు ప్యాకెట్లు కొన్నాడు కాంతారావు. ఇంతలోకే లైట్లారిపోయినయ్ పిల్లలు చిప్సు తింటూ, ఎదురుగ తెరపై ఆడు తున్న బొమ్మలను చూస్తూ, ల ఆనం దంలో పరవశించిపోయి తల్లిదండ్రుల వొళ్లో విలాసంగా చేరగిలబడి కాళ్లను ముందు సీట్లమీద నిగడదన్ని కూర్చు న్నారు దాంతో ముందు కూర్చున్నవాళ్లు అదిరిపడి వెనక్కిచూసి యింగ్లీషులో 'కీచు కీచు' మంటూ అరచేసరికి, ఆ అరపులకు సినిమాలో లీనమైపోయిన కళ్యాణి కాంతారావులు కూడా అదిరిపడి యీ లోకంలోకి వచ్చి ఆ విచిత్ర ధ్వనులు చేసింది ఎవరా అన్నట్లు చూసేరు కొద్ది క్షణాలలోనే పరిస్థితులను అర్థం చేసు కుని, వాళ్లకు క్షమాపణ చెప్పుకుని, పిల్లల కాళ్లను బలవంతాన యివతలకు లాగేరు ఆ దంపతులు

తల్లిదండ్రులు తమ స్వేచ్ఛకు సంకెళ్లు వేసినందుకు తీవ్రంగా నిరసిస్తూ పిల్లలిద్దరూ పెద్దపెట్టున ఏడవసాగేరు. దాంతో యిక లాభంలేదనుకుని కాంతారావు, కళ్యాణి పిల్లలిద్దరిని ఎత్తుకుని బయటకు వచ్చేరు. కాసేపు వాళ్లను చల్లగాలిలో

తిప్పేసరికి నిద్రపోయేరు. వాళ్ళు తిరిగి హాల్లోకి వచ్చి కూర్చున్న ఐదునిమిషాల్లోనే సినిమాకూడా పూర్తయింది. అయితే పిల్లల గొడవలో పడిపోయిన కళ్యాణి, కాంతారావులకు అసలు సినిమా కథేమిటో అంతే పట్టలేదు. ఎంతసేపు పిస్టళ్ళు 'ఢాం ఢాం' అంటూ పేలటం, అమ్మాయిలు అబ్బాయిలు గాఢాలింగనంలో ఉండి ముద్దులు పెట్టుకోవటం మాత్రం చూసేరు తప్ప అవన్నీ ఎందుకు జరుగుతున్నదీ అర్థమే కాలేదు

ఎలాగైతేనేం సినిమా చూసేం అనిపించేరు 'జాతీయగీతం' తరువాత లైట్లు వెలగగానే అందరూ తమవంకే చూస్తూ నడవటం గమనించిన కళ్యాణికి వళ్ళు మండిపోయింది 'ఏమిటలా చూస్తారు? వాళ్ళకు పిల్లలులేరా? వాళ్ళ పిల్లలను సినిమాకి తీసుకువస్తే వాళ్ళమాత్రం అల్లరి చెయ్యరా?' అనుకుంది.

చివరకు రూముకి వెళ్ళగానే తన కోపాన్నంతటినీ భర్తమీద కక్కేసింది 'అసలు దీనికంతటికీ కారకులు మీరు తప్పంతా మీది నేను బీచ్‌కి పోదామంటే సినిమాకు వెళ్దామని, తీసుకువెళ్ళి, నలుగురిలోనూ నవ్వులపాలు చేయించింది మీరు' అంటూ.

చిరాగ్గా భోజనాలు చేసి పిల్లలకు పాలు త్రాగించి పడుకున్నారు సినిమాలో జరిగిన సంఘటనలవల్ల మనసంతా చికాగ్గా ఉన్నా, ఆ సినిమాలో సెక్స్ అప్పీలు మరీ మోతాదును మించి ఉండటంవల్ల పక్కమీద వాలగానే ఆ యువదంపతులకు ఉద్రేకంతో ఊపిరి సలపనేలేదు.

* * *

మర్నాడు ఉదయం టిఫిను తీసుకోవటం అయినాక చక్కగా అలంకరించుకుని, అజంతాస్టైల్లో కొప్పు పెట్టుకుని వయ్యారంగా నడిచివస్తున్న భార్యను చూస్తూనే కన్నుగీటి 'ఏమిటి కథ?' అంటూ అడిగేడు కాంతారావు.

'ఇదో యిటుచూడండి! రాత్రి సినిమాకు వచ్చిన ఆడవాళ్ళందరినీ చూస్తుంటే నా అవతారం నాకే సిగ్గనిపించింది ఇన్నాళ్ళా మనం తీర్థయాత్రలో ఉన్నాం కనుక ఎలా అలంకరించుకున్నా సరిపోయింది. ఇప్పుడు మనం మద్రాసు మహానగరంలో ఉన్నాం. మన ప్రేమయాత్ర అసలు ప్రారంభమయ్యేది యిక్కడనుండే! సో... మనం కాస్త స్టైలిష్‌గా ఉండటం ప్రారంభిస్తాం యికనుండి' అంటూ హేండ్‌బాగ్‌లో నుండిగాగుల్సుతీసి కళ్ళకు తగిలించుకుంది.

'రైటోపద ఇక మన కెమేరాకి చూడు కావలసినంతపని' అన్నాడు హుషారుగా కాంతారావు

కళ్యాణి నవ్వుతూ కాంతారావు ముక్కుపట్టుకుని లాగి ఆ చేతిని తన పెదవులకానించుకుని ముద్దుపెట్టుకుంది చక్రాల్లాంటి కళ్ళను మరింత పెద్దవిచేసి అమ్మా నాన్నలను మార్చి మార్చి అనుమానంగా చూస్తున్న ఆ బుడతలముందు అంతకంటే శృతిమించి ప్రవర్తించే ధైర్యం లేకపోయింది వాళ్ళకు. ఆ పిల్లలు పేరుకు పిల్లలేకాని అమ్మానాన్న దగ్గరగా వస్తే చాలు, ఆరిందాల్లా వాళ్ళు ఏదో చెయ్యరానిపని చేస్తున్నట్లు అతీంద్రియ జ్ఞానంతో తాము గ్రహించినట్లు, వాళ్ళవంకే అదోరకంగా చూస్తారు. అందువల్ల కళ్యాణి కాంతారావు పిల్లలున్నప్పుడు చాలా జాగ్రత్తగా ప్రవర్తిస్తుంటారు. టాక్సీలో సరాసరి 'బర్మాబజారు'కు పోయేరు కనీసం ఏభైరూపాయలదాకా అన్నా తనవంతుకు యివ్వాలని భర్తకు ముందేచెప్పి ఉంచింది కళ్యాణి, అక్కడ చైనాబజారులో దొరకని వస్తువంటూ లేదు వాళ్ళు అమ్మే వస్తువులకు స్థిరమైనవెల అంటూఉన్నట్లు కనపడదు ఇరవైమూడు రూపాయలు చెప్పిన వస్తువును పందొమ్మిదికి ఒక్కపైసా తక్కువైనా యివ్వనని ఖచ్చితంగా చెప్పి, తరువాత పదిహేను రూపాయలకే దుకాణదారులు యిచ్చేస్తుంటే 'అసలు ఆ వస్తువు ఖరీదు ఏ ఐదురూపాయలో మించదు' అనిపించక మానదు కొనేవాళ్ళకు ఇతర ప్రాంతాలనుండి వచ్చివాళ్ళను వాళ్ళు బాగా మోసం చేస్తారు. ఎలాగైతేనేం చైనా బజారును చూస్తేనే కళ్యాణికి, కాంతారావుకి చాలా కాలంగా తాము కొనదలుచుకున్న వస్తువులన్నీ ఒక్కసారిగా జ్ఞాపకం వచ్చినయ్ కళ్యాణి 'ఏమండోయ్ సుబ్బలక్ష్మి అని పియూసీలో మా క్లాస్‌మేట్ లేదూ, ఆవిడ హస్బెండ్ మొన్నీమధ్య అమెరికా వెళ్ళివచ్చేడని కూడా చెప్పేనూ—తను చెప్పింది—బర్మాబజారులో యార్డ్లీ పౌడరు తొమ్మిదిరూపాయలకే దొరుకుతుందిట కొనండి కాస్త హైద్రాబాద్‌లో పదహారు రూపాయలు పెట్టినా ఆ పౌడరు దొరకటం గగనమై పోతోంది' అంటూ గారాబంగా అడిగింది భర్తను.

యార్డ్లీపౌడరు మొదట యిరవై రూపాయలుచెప్పి చివరకు పదిన్నరకు యిచ్చేడు దుకాణం అతను. తరువాత కళ్యాణి లిప్‌స్టిక్కు నాలుగు రంగులలో తీసుకుంటుంటే కాంతారావు ఆమెవంక వింతగా చూసేడు. కళ్యాణి అతని ముఖంలోని ఆశ్చర్యాన్ని చూసి ముసిముసిగా నవ్వుకుంది కళ్ళను, కనుబొమలను దిద్దుకుంటానికి ఒక పెన్సిలు, తలలోకి ఒక అందమైన ప్లాస్టిక్ పువ్వు, ఖరీదైన ఫేస్ లోషన్ అన్నీ కొన్నది.

ఇంతలో కాంతారావుకి తనకు కావలసిన సిల్వర్ గిల్లెట్ బ్లేడ్లు గుర్తుకొచ్చి, హైద్రాబాద్‌లో వాటికోసం తాను పడుతున్న నానా అవస్థలు కూడా గుర్తుకొచ్చి రెండు డజన్ల బ్లేళ్ళు కొన్నాడు. కళ్యాణి అతనిని బలవంతపెట్టి కరెంట్‌తో పనిచేసే రేజరును జపాన్ పైలట్ పెన్నును, ఒక చైనా పెన్నును కూడా అతనిచేత కొనిపించింది. పిల్లలిద్దరికీ బెంగుళూరు, ఊటీకు వెళ్ళినప్పుడు చలిగా ఉంటుందని వాళ్ళకి ఉలెన్ డ్రెస్సు తానొక శాలువ కొన్నది చివరకు షాపింగు ముగించుకుని బయటకు వచ్చేసరికి ఏభైరూపాయలకు బదులు తాము నూటయాభైరూపాయలు ఖర్చుపెట్టినట్లు తేలింది. కాంతారావు ఆముదం తాగిన ముఖం పెట్టేసరికి కళ్యాణి అతనిని ఓదార్చింది 'ఎందుకండీ అలా బాధపడతారు? మనం యిలా బయటకు వచ్చింది సర్దాగా ఖర్చుపెట్టుకుని తిరుగుదామనే కదా!' అంది ముద్దుగా.

'ఔను. మరే మనం వచ్చింది ఖర్చుపెట్టటానికేగా' అన్నాడు కాంతారావు కూడా పళ్ళు బయటపెట్టి. అప్పటికే టైముకూడా పన్నెండు కావస్తోంది. అందువల్ల దగ్గర్లోఉన్న హోటలుకువెళ్ళి భోజనంచేసి వెంటనే తమ రూముకువెళ్ళి కాసేపు విశ్రమించేరు ఆ సాయంత్రం అనుకున్నట్లుగానే 'బీచ్'కి వెళ్ళేరు

(ఇంకా ఉంది)



పట్టాలు తప్పని రైళ్ళు

శ్రీమణి

గ్రీష్మం కన్నెర్ర చేసేరిది. ఆ కళ్ళ లోంచి వచ్చిన సెగలు పొంగలై భుగ భుగమంటూంటే ప్రకృతి భయపడి పోయింది. పచ్చనిచెట్లు ఎండి మోడులై పోయాయి; చెరువులన్నీ ఎండిపోయి బీటలు తీసేయి; బావుల్లో మట్టి బయటపడింది. మార్తాండ ప్రతాపానికి జోహార్లర్పిస్తూ మానవకోటి అంతా ఆపసోపాలు పడుతున్న వేళ శాస్త్రిగారింట్లో మనుష్యులు మాత్రం ఈ ఎండని లెక్కచెయ్యనంత తొందరలో వున్నారు. ఆరోజు వారింటిముందు రెండెడ్ల బండీ, బండిలో ప్రయాణానికి కావలసిన సామానూ, బండిని తోలడానికి సిద్ధంగా వున్న పెద్దపాలేరు వెంకన్నా—ఎద్దుల మెడలోవున్న గంటల్ని చేతితో ఒకసారి కదిలించి యింట్లోవున్న వారిని రమ్మని హెచ్చరించేడు వెంకన్న. లోపల 'అమ్మాయ్ తొందరగా కానివ్వమ్మా! వర్జ్యం వస్తుంది' అంటూ యింటిపెద్ద హెచ్చరించేరు లోపలికి చూస్తూ.

'వెళ్ళొస్తానత్తయ్యా!' అత్తగారి పాదాలకు నమస్కారం చేసింది చిన్నకోడలు జానకి కన్నీళ్ళతో.

'పిచ్చిపిల్లా! కన్నీళ్ళెందుకే? ధైర్యంగా వుండాలి మరి. ఇంకా చిన్నపిల్లవావమ్మా!' అంటూ కోడలి కన్నీళ్ళు తుడిచి తన కళ్ళొత్తుకుంది పార్వతమ్మ.

'వెళ్ళొస్తానక్కా!' పక్కనేవున్న తోటి కోడలికి నమస్కరించింది.

'వెళ్ళిరా చెల్లీ! ఇన్నాళ్ళూ కలలుకనీ కనీ ఇప్పుడీ కన్నీళ్ళేమిటి జానకీ నువ్వు చాల అదృష్టవంతురాలివి. పండిన ఈ అదృష్టాన్ని కలకాలం నిలుపుకో అమ్మా! అనురాగవతివై అనుకూలంగా మసలుకో!' అని చంటివాణ్ని అందించింది పెద్దకోడలు. మామగారికికూడ నమస్కారంచేసి ముక్కాలి పీట సాయంతో బండెక్కింది జానకి.

పిల్లవాణ్ని జానకికిచ్చి ముందువచ్చి కూర్చున్నారు శాస్త్రిగారు. టాక్సీ తెప్పిస్తానంటే వద్దన్న తండ్రిమీద విసుక్కుంటూ బండి చివరన ఎగిరి కూర్చున్నాడు చిన్నబ్బాయి రఘుపాంటు నలిగిపోతోందన్న బాధతో. బయటికివచ్చిన అత్తగారికీ, తోటికోడలికీ చేతితోనే సంజ్ఞచేసింది కళ్ళూ, గొంతూ నిండిపోయిన జానకి. గంటలు గణగణలాడుతూ ఎద్దులు కదిలే

తొలకి 'అమ్మాయిగారూ! చిన్నమ్మాయి గారూ!' అంటూ బండికెదురుగా పరుగెత్తు కొచ్చేడు వెంకన్న కొడుకు కిష్టిగాడు చేతిలో తాటాకులో కట్టిన ముంజె లున్నాయి.

'అమ్మాయిగోరికి ముంజె లిట్టమని కొట్టుకొచ్చేనండి, బండిలో తింటార రనండి' అంటూ నసిగేడు భయంగా. 'సరే ఇచ్చిపో!' అన్న శాస్త్రిగారి ఆమోదం పొందగానే తిరిగొచ్చి 'తీసుకోండమ్మాయి గోరూ!' అని జానకికి ఇవ్వబోయాడు. 'ఛ! వెధవా! బట్టలు పాడైపోతాయిరా!' రఘు మందలించగానే చేయి వెనక్కి తీసు కున్నాడు బిక్కమొహంతో వాడు. 'ఫరవా లేదురా! ఇటియ్యి' అభయహస్తం ఇస్తు న్నట్టు చెయ్యిచాపి తీసుకుంది జానకి ఆ ముంజెల్ని ఎండలో పరుగెత్తుకొచ్చిన శ్రమంతా మర్చిపోయాడు ఆ మాటతో. 'మళ్లా ఎప్పు డొత్తారమ్మాయిగోరూ! తొందరగా వచ్చెయ్యండి' బొంగురుపోయిన కంఠంతో అన్నాడు కిష్టిగాడు. 'అల్లాగే వస్తాలేరా! నేనిచ్చిన పుస్తకాలన్నీ చదు వుతూ వుండు. తెలియకపోతే అక్కానడుగు వెళ్ళు' అంది ఆప్యాయంగా వాడిని చూస్తూ జానకి. బండి కదులుతూంటే రెండుచేతులూ జోడించి వెనక్కి తిరిగేడు భారంగా గేటు కిరుప్రక్కలా తలలువాల్చి వున్న పూలచెట్లని ఆప్యాయంగా తాకేడు. ఇతరులకి తెలియచెప్పలేని ఆ పూల మొక్కల మూగ వేదనను కిష్టిగాడి మూగమనసు అర్థం చేసుకుంది.

*   *

ప్లాట్‌ఫారంమీద కదలడానికి శక్తి లేనట్టు నిండుచూలాలులా నెమ్మదిగా ఎడుస్తూన్న రైలుతోపాటే నడుస్తూ కోడ లికి జాగ్రత్తలు చెపుతూ ప్లాట్‌ఫారం చివరిదాక నడిచి ఆగిపోయారు శాస్త్రి గారూ పాలేరు వెంకన్నా రైలుతో వేగం అందుకోలేక

'ఛ! పాతకాలం మనుష్యులు' కను మరుగైన మనుష్యులని కిటికీలోంచి చూస్తోన్న జానకి వులికిపడి తల లోపలికి తీసుకుని లాపీగా కూర్చుని 'ఎవరూ' అంది

'ఎవరో అయితే నాకేంబాధ? వాళ్లతో పాటు నువ్వూ, నీ వేషమూ', పైనించి పాదాలవరకూ చూశాడు రఘు రుసరుస లాడుతూ. బిగించివేసిన బారెడు జడ, జడలో గంపెడు కనకాంబరాల చెండూ, మోచేతులవరకూ జాకెట్టూ, ఎర్రటి జరీచీర, చీర కుచ్చెళ్ల క్రిందుగా నిండుగా పసుపు రాసుకున్న పాదాలూ

'ఎలా వున్నావో చెప్పనా? వక్కవల్లె టూరి మొద్దమ్మాయిలా'......

'కాదు ఉత్త తెలుగు ఆడపడుచులా వున్నాను నాకేం బావా! ప్చ్! పాపం! నీకు నచ్చకపోతే ముందే అత్తయ్యతో చెప్పి నన్ను చేసుకోకుండా తప్పించుకోవలసింది ఏం చేస్తాం మరి...నువ్వు చాలా మారి పోయావు బావా! అయినా నీ ముక్కు మీద కోపం మాత్రం అలాగే వుంది' అసలే ఎరుపెక్కిన రఘు ముక్కు పట్టు కుని వూపింది జానకి

'చాల్లే సరసం! వూరుచేసేనీ. నీపని చెప్తా! అన్నాడు కోపంగా జానకి నెత్తి మీద ఒక్కటి కొట్టి.

'ఏంచేస్తావేమిటి?' మరింత రెచ్చ గొట్టింది జానకి.

'ఏంచేసినా నిన్ను సమర్ధించడానికి అత్తయ్యానన్ను దండించటానికి మావయ్యా అక్కడలేరులే!' వుడికించేడు రఘు ఆ మాటతో ఎదలోదాగిన బాల్య స్మృతులన్నీ తలపుకొచ్చేయి జానకికి. రఘుకి జానకి మేనమామ కూతరే జానకి గర్భంలో వుండగానే తండ్రిపోయేడు జానకిని ప్రస వించి తల్లి చనిపోయింది చనిపోయే ముందు రఘు తల్లిని పిలిపించి పసి పిల్లనూ వున్న ఆస్తినీ అప్పగించి 'దాన్ని దిక్కుమాలిన దాన్ని చెయ్యవద్దనీ కడు పులో పెట్టుకోమనీ ప్రార్థించి మాట తీసుకుని మరీ కన్నుమూసింది ఆనెల గుడ్డును తీసుకొచ్చి కంటికి రెప్పలా సాకింది పార్వతమ్మగారు. తన యిద్దరు కొడుకులకంటె కూడ ప్రేమగా చూసే వారు శాస్త్రిగారుకూడ. ఆడపిల్లలు లేని ఆ దంపతులు కలిసివచ్చిన ఆ పిల్లకి జానకి అని పేరు పెట్టుకున్నారు. ఆయింట ఆట పాటలతో అందరి వాత్సల్యాదరణతో మురి పెంగా, ముద్దబంతిపూవులా పెరిగిన ఆ అమాయకురాలిని చిన్నవాడైన రఘుకిచేసి ఆ యింట శాశ్వతస్థానాన్నిచ్చేరు ఆ దంప తులు. జానకి చదివింది ఆ వూరి ప్రాథ మిక పాఠాల చదివేవే అయినా సెలవులకి యింటికివచ్చిన బావలిద్దరూ పుస్తకాలు తెచ్చి చదివించి మెట్రిక్ ప్యాస్ చేయిం చేరు. మెల్లిగా హిందీ పరీక్షలకి కూడా చదివి విశారదవరకూ పాసయింది. ఆ యింట్లో వ్యక్తుల మనస్తత్వాలనుబట్టీ, వాతావరణాన్నిబట్టీ బావలు తెచ్చిచ్చిన పుస్తకాల విజ్ఞానాన్నిబట్టీ జానకికి చదువు కంటె రెట్టింపు సంస్కారం అబ్బింది. పెళ్ళయిన సంవత్సరానికే జానకి గర్భవతి అయింది. ఆ ఆనందం వారిని ఆకాశాని కెత్తితే-ఏదో ఇంటర్వ్యూకని బెంగళూరు వెళ్లితె రఘు రాసిన ఉత్తరం వారిని పాతాళానికి కృంగదీసింది. తను సైన్యంలో చేర డానికి సెలక్టయానని ఈ చిన్న ఉద్యోగా లతో తనకి తృప్తిలేదనీ సైన్యంలో చేరడమంటే చచ్చిపోవడమేనన్న దురభి ప్రాయం మార్చుకోమని చచ్చినా బ్రతికినా దేశంకోసమేనన్న తృప్తీ, పేరూ, ప్రతిభ వుంటుందనీ త్వైవింగవగా నే మళ్లీ వస్తాననీ బెంగపెట్టుకోవద్దనీ రాసేడు రఘు పిడుగుపాటులాటి ఆ వుత్తరంచూసి అదిరిపోయారా దంపతులు. ఇంతవరకూ తన జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దిన విధి ఇప్పుడు వక్రబుద్ధితో చూస్తున్నదేమిటా అని వాపోయింది జానకి. జరగవలసిన వేడు కలూ తీరవలసిన ముచ్చట్లూ లేకుండా వెన్నెలరాత్రులూ, మల్లెల సాయంత్రాలూ జానకి వేడి నిట్టూర్పుతో కరిగిపోయిన జ్ఞాపకాల వలయంలో నవమాసాలూ తిరిగి పోయి నో శుభ ముహూర్తాన పండంటి కొడుకుని ప్రసవించింది జానకి. నిండులేని రెండు సంవత్సరాలు గడిచిపోయిన జానకి జీవితంలో మళ్లీ వసంతం చిగురించింది. రఘు రెండు నెలల సెలవుమీద ఆఫీసర్ హోదాలోవచ్చి ఇంటిల్లిపాదికీ దీపావళి పండుగచేసేడు సెలవు అయిపోగానే జానకినీ బాబునీ ప్రయాణంచేసి తీసుకుని పోతు న్నాడు. లోకమాత సీతాదేవిలాకాక తన జీవితంలో నందన వనాలూ వెన్నెల వసంతాలూ ఎదురు చూస్తున్నాయన్న తృప్తితో నిద్రపోతున్న భర్తనీ, బాబునీ చూసుకుని నవ్వుకుంది జానకి.

*   *   *

'జాన్! వో జాన్! టైమయింది తయా రయావా లేదా?' హడావిడిగావచ్చిన రఘుని

సమ్మంలోనే అద్దుకుంది జానకి.

'ఆ పిలుపేమిటి? లక్షణంగా అత్తయ్య మావయ్య జానకి అని పేరుపెట్టేరు సరదా పడుతున్నావని 'జానీ' అని పిలిపించుకున్నాను. ఇప్పుడా 'ఈ' కారాన్ని కూడ కట్‌చేసేవు జాన్ అటజాన్. ఇంగ్లీషు వాళ్ళ పేర్లలాగా పేరు పిలవడానిక్కూడ అంత బద్దకం ఏమిటి బావా!' మూతి విరిచింది.

'అయిందా వుపన్యాసం! నాకు బద్ధకమా! అయితే ఈ వుద్యోగం చేసినట్టే. మిలిటరీ డిసిప్లిన్ అంటే ఏమిటను కున్నావో? సరేగాని ఆసలీవేళ పార్టీకి వెళ్ళాలని గుర్తుందా? టైము ప్రకారం తప్పనిసరిగా వెళ్ళాలిక్కడ. నీ శ్రావణ మాసం పేరంటంకాదు త్వరగాకానీ!'

'ఇదిగో నాదంతా అయిపోయింది బావా! బాబుని ముస్తాబుచేస్తే...'

'బాబుసంగతి ఫ్యాన్ చూసుకుంటాడులే నువ్వుపద...

'అదేమిటి? బాబుని తీసుకు వెళ్ళక పోతే ఎలా? వాడు ఏడుస్తాడు బావా!'

'ఫరవాలేదు, ఏడ్చి వాడే వూరుకుంటాడు లే. ఇక్కడి కెవరూ పిల్లల్ని తీసుకురారు నడు జానీ!' జానకికి అడుగు పడలేదు. ఇంతవరకూ బాబెప్పుడూ తనని విడిచి క్షణం వుండలేదు.

'ఇక్కడ వీడు ఏడుస్తూ వుంటే అక్కడ పార్టీ ఎంజాయ్ చెయ్యగలనా బావా? ఎంత టైము పడుతుందో ఏమో?' అంది జానకి.

'అదంతే జానీ! అలవాటు చేసుకోవాలి, నువ్వు చాలా మారాలి తప్పదు' విసుక్కుంటూ స్కూటర్ స్టార్టు చేసేడు. అయిష్టంగానే తప్పనిసరిగా స్కూటర్ వెనక కూర్చుంది వెనక్కిచూస్తూ వెనక నించి బాబు ఏడుపు వినిపిస్తూ వుంటే మనసు విలవిల్లాడింది. ఏం చేస్తుంది? ఆడది.

* * *

నల్లని మేఘాలు ఆకాశమంతా పరుచుకున్నాయి ఏ క్షణంలోనయినా కుంభవృష్టి కురిపించడానికి సిద్ధంగా వుంది ఆకాశం. ఎండలు మండే ఈ వేసవిలో మేఘాలు చేస్తే హడావిడి అసహజంగా అనిపించింది. జానకికి. మనసంతా ఏదో అలజడిగా వుంది.

పట్టాలు తప్పని రైళ్ళు

బావ ఇంకా రాలేదు వర్షం వచ్చేస్తే... స్కూటరు శబ్దం విని బయటికి పరుగెత్తేడు బాబు 'నాన్న' అంటూ. బాబుని ఎత్తుకుని ముద్దుపెట్టుకుంటూ లోపలికి వచ్చి సోఫాలో కూర్చుని 'ఇదిగో చూడు జానీ! నీకోసం ఏం తెచ్చానో?' అన్నాడు చేతిలో పెద్దపాకెట్‌ని పట్టుకుని.

'ఏమిటో అంత పెద్ద బహుమానం!' అంటూ తాపీగా క్రింద కూచుని భర్త బూట్లు విప్పుతోంది. 'ఇస్సురంటూ హతాశుడై పోయాడు రఘు.'

'ఏం తెచ్చారని ఆతృతగా చేతిలో పాకెట్ అందుకుని చూసి మురిసిపోవాలి జానకి' అనుకుంటూ వచ్చేడు రఘు, కాని ఛీ! ఛీ! బొత్తిగా మురిపెం తెలియదు మొద్దుకి అనుకుని 'అసలు చూడూ' అంటూ తానే పాకెట్ విప్పి తను తెచ్చినవన్నీ టేబిలుమీద పెట్టేడు.

'అబ్బ! ఎలా కట్టుకునేది బావా? ఈ బట్టలు నాకలవాటు లేదే!'

అంది వుల్లిపొరల్లా వున్న జపాను సిల్కు చీరల్ని స్లీవ్‌లెస్ బ్లవుజుల్ని చూసి గతుక్కుమంది జానకి.

'అలవాటు చేసుకోవాలి జానీ! నేను ముందే చెప్పాను నువ్వు చాల మారాలని. యింతో అంతో చదువుకున్నదానివయినా వల్లె పల్లెటూరిమనిషిలా మాట్లాడతావేమిటి?' మొహం చిట్లించుకున్నాడు రఘు.

'పొరపాటు బావా! వేషభాషల్లో మన పల్లెటూళ్ళేం తీసిపోవు బావా! చదువు సంస్కారాల్లో భేదంవున్నా వేషభాషల్లో పల్లె, పట్నాల భేదం ఏమీలేదు. నాకివన్నీ తెలియక కాదు కాని నామనసుకి నచ్చలేదు అంతే!'

'పోనీ నాకు నచ్చింది. నాకు నచ్చినట్టు నువ్వు ప్రవర్తించడంలో తప్పులేదుగా?'

'అంటే? ఒకవిధంగా భర్త హోదాలో వన్నాజ్ఞాపిస్తున్నావా? ఎంతయినా నువ్వు బయట ఆఫీసర్‌వేగాని నాకు మాత్రం...'

'నీకుమాత్రం ఇదివరకటి బావ ననుకుంటున్నావా? కాదు...నువ్వన్నట్టు భర్త హోదాతోనే ఆజ్ఞాపిస్తున్నాను. ఈడ్రస్ వేసుకుని ఈరోజు నాతో సినిమాకిరావాలి' అన్నాడు గట్టిగా. ఈసారి జానకి హతాశయింది.

'సారీ! ఆ అలంకరణంతా చేసుకుంటానుగానీ అలాగే బయటికి మాత్రం రమ్మనకు బావా నీకు పుణ్యంవుటుంది' అంది సగం రాజీకొచ్చి

'అహా నీల్లేదు. ఈవేళ నువ్వు బయటికి రావాలి తప్పదు, అందరూ ఆడవాళ్ళని చూస్తున్నావు కదా! వాళ్ళంతా అతి సామాన్యంగా తీసుకునే విషయానికి నువ్వు ఇంత పట్టుదల పడతావెందుకు జానీ!

'పట్టుదలకాదు బావా! ఇక్కడ అందరూ అంటే వారివారి ప్రాంతీయ సాంప్రదాయానికి అనువైన అలంకరణ చేసుకుంటారు. మనం తెలుగువాళ్ళం మన సాంప్రదాయాన్ని మనం గౌరవించుకుని నడుచు

ఓం నమః శివాయ

కం. లలిత సంగీత తెలుసునన్న
లాలించి మన్నించరు వినరు నా
పాటలున్
లింగా నీ వొక్కడివే
లీలాయుత గానమాధురి గ్రహిం
చిన చాలున్.

కం. లుందురు, రసహ్యించుకొందురు
లూహించరు, గుర్తింపరు, గుప్త
గుణాగ్రగణ్యుల్
లృపాలుడు, కృపాలుడు
లౄ, వృథాయాస మనోవిచారకు
లోన్తే.

కం. లెక్కకు నేనొక్కతేనన్న
లేరు, ననుబోలువరులు సాహసికులు
సిద్ధులన్
లైతే నేనందుకు దుఃఖింప
లొక్కరి మెప్పు నాకొద్దు, నీమెప్పు
ముఖ్యం నాకన్న.

కం. లోతుగోతులు నెరుగన్
లౌక్యరీతిననుసరించిఆహ్లాదించెదన్
లంతంత బిరుదులొద్దన్న
లఃహరుడు హసన్ముఖుడై హాయిగా
విందుడయ్యా.

—రచయిత్రి : శ్రీమతి సరస్వతిగిరి



అవును, యిది నిజం!
డస్ట్ టీలలోకెల్లా త్వరితంగా ప్రగతి చెందేలా
రూబీ డస్ట్‌ను
తయారుచేసింది వీరే
రూబీ డస్ట్: విలువయిన రుచి, యింపైన రంగు, వెనువెంటనే యిచ్చే ఆహ్లాదము; ఇతర డస్ట్ టీలలోకల్లా ఎన్నో ఎక్కువ కప్పుల టీ.
ఇండియాలో త్వరితంగా ప్రగతి సాధిస్తున్న డస్ట్ టీ
RUBY DUST
SELECTED FOR STRENGTH AND FLAVOUR
లిప్టన్ అంటే మంచి టీ
LIPTON
ప్యాకెట్లలోవున్న టీ మాత్రమే తాజాతనమూ, సువాసన నిలిచివుండును
LRDC-6/72 TEL

కోవాలి, ఒకర్ని అనుకరించటానికి నన్ను బలి వంతం చేయడం ఏం న్యాయం బావా?'

'న్యాయమో! అన్యాయమో నాకు తెలి యదు జానీ! నాముచ్చటకోసం నిన్నలా వుండమన్నాను. నాకోరిక తీరితే సంతో షిస్తాను లేదా నీయిష్టం' నిష్టూరంగా అని మొహం తిప్పుకున్నాడు రఘు. జీవి తంలో మొట్టమొదటిసారిగా భయపడింది జానకి భర్త ప్రవర్తనని చూసి. మొన్న వెళ్ళిన పార్టీలోకూడ అంతే టేబిలుమీద పెట్టిన పదార్థాలలో తనకి ఒక్కటీ నచ్చలేదు. తను ఏదీ నోట పెట్టలేక పోయింది. రెండుమూడు రకాల డ్రింక్స్ కూడ పెట్టేరు. తను మర్యాదగానే వాటిని తిరస్కరించింది. తన పద్ధతి రఘుకి చిన్నతనమనిపించిందట. అందరూ తననేచూసి హేళనగ నవ్వినట్టు ఫీలయ్యా రుట. యింటికొచ్చి పెద్దవాదన వేసు క్కూచున్నాడా రోజు. అసలే బాబు ఏడు స్తున్నాడన్న చిరాకుపైగా. ఆరోజు మన సంతా పాడయింది.

ఎందుకో తను ఈ సొసైటీలో కలవ లేక పోతోంది. పోనీ తన బావకోసం తను ఏదైనా చెయ్యగలదు కాని అందరికోసం నువ్విలా వుండు అలా వుండు అని ఆజ్ఞా పించడం తనకి నచ్చడంలేదు. అందరి కోసం తన కిష్టంలేని పనులుచేసి ఆత్మని కించపరుచుకోవాలా?... తామిద్దరూ ఒకరి నొకరు అర్థం చేసుకుని నడుచుకున్ననాడే కదా మనసులు కలుసుకున్న విందుసంసారం అయ్యేది. పోనీ తనే సరిపెట్టుకుని బావ కనుగుణంగా నడుచుకుంటే...అలా నడుచు కోవాలంటే తనూ భర్తతోపాటు తాగాలి, అర్ధనగ్నంగా బట్టలు వేసుకోవాలి క్లబ్బు లకి వెళ్లి డాన్స్ చెయ్యాలి. అందరి చూపులూ తన శరీరాన్ని తూట్లు చేస్తూంటే...అబ్బ! వళ్లు జలదరించింది జానకికి. అలాటి జీవితం రఘుకి చాలా యిష్టం. నలుగురిలోనూ తనకీ అంద మైన భార్య వుందని గర్వంగా తలెత్తు కుని తిరగ్గలడు. కాని—కానీ తనకి? తను పెరిగిన వాతావరణానికీ తను వూహించు కున్న జీవితానికీ ఇది పూర్తిగా విరుద్ధం. దీనికీ దానికీ పోలికే లేదు. తను మారా లంటాడు శారీరకంగా మారిపోవాలి. మన సుని చంపుకున్న బ్రతుకులో సంపూర్ణత ఎలా వుంటుంది?

*

మాణిక్యవీణా ముపలాలయంతీం!
మదాలసాం మంజుల వాగ్విలాసాం!
మహేంద్ర నీలద్యుతికోమలాంగీం!
మాతంగ కన్యాం మనసాస్మరామి!
చతుర్భుజే చంద్ర కళావతంసే!
కుచోన్నతే కుంకుమ రాగశోణే!
పుండ్రేక్షు పాశాంకుశ పుష్పబాణాం!
హస్తే నమస్తే జగదేకమాతః!

జానకి కంఠంలోంచి శ్రావ్యంగా విని పిస్తోంది దేవీ స్తుతి. బద్ధకంగా కళ్లు తెరిచి కప్పుకున్న రగ్గుతీసి పారేసి 'జానీ! టీ' అరిచేడు లేవకుండానే రఘు. జానకి కంఠంలోంచి స్తుతి చటుక్కున ఆగి పోయింది. 'వెయిట్ ఎ మినిట్' అని విని పించింది. 'పూర్తిగా లేవకుండానే ఏమిటి బావా! నీ టీ కోసం పూజ మధ్యలో లేచి వచ్చేను.' అంది ట్రే టీపాయ్‌మీద పెట్టి.

'హోహో! పూజ చేస్తున్నారా? రేడి యోలో భక్తిగీతాలేమో అనుకున్నానులే. అయినా నీకు ముందు ఈ దైవం తర్వాతే దైవపూజలూను. ఆమాత్రం తెలియదూ ఈ సతీమణికి?' టీ కలుపుకుంటూ జానకివంక చూసేడు. పచ్చని పట్టు చీరతో తడిజుట్టు జారుముడి వేసుకుని నయాపైసంత బొట్టుతో వున్న జానకిని చూస్తే తన తల్లి జ్ఞాపకం వచ్చింది రఘుకి. తన తల్లివయసులో చెయ్యవలసిన పూజలు ఈవిడగారి కెందుకో చిరాకెత్తింది రఘుకి. 'అవుననుకో! ఈవేళ శుక్రవారం ఏదో దేవీపూజ చేసుకుందామని' నసిగింది. ఈమధ్య భర్తఅంటే భయపడటం అల వాటయింది జానకికి. కోపంగా చూసేడు జానకిని అత్యాధునికంగా ముస్తాబయి తన వెంట క్లబ్‌కివచ్చే జానకిని వూహించు కున్నాడు క్షణంసేపు. ఎంత అందంగా హుందాగా వుంటుందీ! ఒళ్ళు పులకరించే అందం జానకిది అసలు. ఛ! ఛ! నన్నర్థం చేసుకోదు కదా? నా కనీసపుకోరిక తీర్చని భార్య నాకెందుకు? ఛర్రున కోపంవచ్చింది రఘుకు. 'ఫో! నీపూజలూ నువ్వూ! వంటింట్లోనే ఏదు కూపస్థ మండూ కంలా. కుక్కని తీసుకొచ్చి సింహాసనం మీద కూర్చోబెట్టడం నాదే తప్పు' విసు రుగా లేచి ట్రేని ఒక్కతోపు తోసేడు టీపాయ్‌వెనక నిలబడివున్న జానకి కాళ్ల మీదపడి ముక్కలయింది టీ సెట్టంతా. 'అమ్మా' అంటూ పాదం పట్టుకుని కూర్చుండిపోయింది జానకి. అప్పటికి కాని తను ప్రవర్తించిన పద్ధతి తెలిసిరాలేదు రఘుకి. 'అరె! దెబ్బ తగిలిందా? చూడనీ' అంటూ తనూ కూర్చుని పాదం ముట్టుకుని చూడబోయాడు రఘు.

'వద్దు! వద్దులే బావా! ముట్టుకోకు. నేను కుక్కని. నన్నిలా విశ్వాసంతోనయినా పడివుండనీ సింహాసనంమీద కూర్చోబెట్ట వద్దులే బావా!' అంది నెత్తురుకారుతున్న పాదాన్ని అదిమిపెట్టి లేవబోతూ.

'ఉండు లేవకు దెబ్బ బాగా తగిలిందా జానీ!' జానకిని లేవనీయకుండా కూర్చో పెట్టేడు.


'లేదులే బావా! దెబ్బచిన్నదే గాభరా పడకు రేపటికి తగ్గిపోతుందిలే బావా!' విడిపించుకుని లేచి వెళ్లిపోయింది.

స్త్రీకి వ్యక్తిత్వం ఏనాడు నిలబడింది? కనీసం భావస్వాతంత్రం అసలే లేదు. ఆనాడు భర్తే దైవంగా ఎంచి భర్త సేవ లోనే పుణ్యం పురుషార్థం అనుకుని భర్త అడుగుజాడల్లోనే అడుగులువేసి కూపస్థ మండూకాల్లా బతికినస్త్రీని పతివ్రత అన్నారు ఆనాటి పెద్దలు. ఈనాడు భర్త ఆడమన్నట్టు ఆడి భర్త ఆదర్శాలే తన ఆదర్శాలనుకుని తన వ్యక్తిత్వాన్ని అణిచి పెట్టి భర్తవెంటనే తిరుగుతూ వీలయితే భర్తకి ఆర్థికంగా సహాయంచేస్తూ సంసారం కోసం, భర్త, పిల్లలకోసం తనకితను కరిగిపోతూ వాళ్ళ సరదాలు తనవిగానే భావించి సంసారానికి వెలుగునిస్తున్న నేటి స్త్రీని ఆదర్శగృహిణి అంటున్నారీ నాటి పెద్దలు. స్త్రీయొక్క వ్యక్తిగత స్వతంత్రం మాత్రం రాతియుగంనుంచి రాకెట్ యుగందాక ఒకేవిధంగా వుంది. అడుగుకూడా ముందుకి జరగలేదు. కాకపోతే కాస్త స్వేచ్ఛనిచ్చేరు అదయినా వారి స్వార్థమే. స్త్రీలకి కాస్త స్వేచ్ఛయిచ్చామని గొప్పలుచెప్తు వారు చేసిందేమిటంటే వాళ్ళకి మరింత బాధ్యత, బరువు నెత్తిన రుద్దడమే వాళ్ళుయిచ్చిన సమానహక్కుల ద్వారా వీళ్ళు సాధించిన సమానత ఏమిటంటే పురుషుల బరువు బాధ్యతల్ని సమానంగా పంచుకోవడం. అంతకంటె నేటి వనితల్లులు సాధించిన స్వతంత్రం మరేం లేదు ఈనాటి స్త్రీకంటె ఆనాటి స్త్రీలే కాస్త శాంతిగా వున్నారేమో? ఆనాటి తృప్తి శాంతి ఈనాడులేవు నుగవాళ్ళు చెప్పినట్లు ఆ కూపం వదిలి బయటి ప్రపంచంలో అడుగుపెట్టి స్వతంత్రంగా బతుకుతున్న స్త్రీని—ముందు ఆశలు కలిగించిన పురుషలోకమే అభాండాలువేసి కట్టు బాట్లలో పెట్టడానికి ప్రయత్నిస్తుంది. యిక ఆడదానికి విముక్తి అంటూ లేదు. కొవ్వొత్తిలా వెలుగునిస్తూ తను కరిగిపోవలసిందే. మొదటినించి ఆభావనే జీర్ణించుకు పోయివుంది ఆడదాని అంతరాంతరాల్లో. భగవాన్! మనసనేదే లేకపోతే ఆత్మగౌరవం ప్రసక్తే లేదుకదా? మరిసెందుకున్నట్టు?

చురుక్కుమని చేతిమీద గుచ్చుకున్నట్టయి కళ్ళు తెరిచింది జానకి.. చేతిలో పుల్లముక్కతో ఎదురుగా బాబు డాక్టరో పోజులో నిలబడి వున్నాడు. 'నొప్పయిందిగా అమ్మా! ఇంజక్షను చేసేనుగా. తగ్గిపోతుంది నొప్పి ఏడవకు' అంటూ ఇంజక్షను చేసినచోట చేతితోరాసేడు వాడి చెయ్యి పట్టుకుని అలాగే దగ్గిరికి తీసుకుంది జానకి 'కాలినొప్పి తగ్గిపోతుందిలే నాన్నా! ఏడవను' అంటూ కళ్ళు తుడుచుకుంది 'మనసుకయిన నొప్పి ఎలా తగ్గుతుంది నాన్నా!' అనుకుంది మనసులో. నీరసంగా లేచింది. వంట చెయ్యాలింకా. తన ఆలోచనల్లో పైమెంతయిందో, రఘు ఎప్పుడు వెళ్లేడో గ్రహించనేలేదు. వంట కూడ పనివాళ్లతో చేయించుకో మంటాడు రఘు. తన బావచెప్పినదీ, తను నిరాకరించినదీ యిది మరొకటి. సమానగీతల్లో ప్రయాణం చెయ్యవలసిన బతుకులు అడుగడుక్కీ కుంటుపడుతూంటే గమ్యం చేరుకునే దెప్పటికి? ఎవరికి చెప్పుకుంటుంది? ఎవరికి చెప్పుకున్నా తననే వోర్చుకోవా లంటారు. సహించాలంటారు. సహనం—అది ఆనాటినించీ ఈనాటివరకూ చిరంజీవిగా జీవం పోసుకుంది. అది ఆడదానికి భగవంతుడు ప్రసాదించిన శాపమో వరమో తెలియదుకాని అదే భారత స్త్రీకి విలువైన ఆభరణం.

* * *

వారం రోజుల్నించి భార్యాభర్తల మధ్య మాటల్లేవు. రఘు అవసరాలన్నీ నౌకర్ల ద్వారా జరిపిస్తోంది జానకి. ఎప్పుడూ నవ్వుతూ తిరుగుతూ ఎక్కువగా మాట్లాడే జానకి నిస్తబ్దత రఘుకి విపరీతంగ తోచింది. ఇంటికొస్తే ఈ వాతావరణం భయంగా అనిపింది ఎక్కువగా బయటే కాలం ఖర్చు చేస్తున్నాడు రఘు. ఎన్నోసార్లు మాట్లాడటానికి ప్రయత్నించినా జానకి అవకాశం ఇవ్వడం లేదు తనకి తానై మాట్లాడటానికి అహం అడ్డొచ్చింది. ఇక ఆరోజు తప్పనిసరై తనే మాట్లాడవలసి వచ్చింది, ఆరోజు జరుగుతున్న ఒక ముఖ్యమయిన పార్టీకి తను భార్యతో అటెండవాలి. విధిలేక భయపడుతూనే అడిగేడు జానకిని 'సారీ' బావా! రాలేను' ఘుక్తసరిగా జవాబిచ్చింది జానకి. 'ఈ ఒక్కసారీ రావాలి జానకీ ఇంక నిన్ను రమ్మని అడగను నలుగురిలోనూ నేను చిన్నతన పడాలి' ప్రాధేయపడుతూ అడిగేడు రఘు. 'క్షమించు బావా! ఇప్పుడు రాలేను, కొన్నాళ్ళు నీకూ నీ వాతావరణానికీ అలవాటుపడనీ, దయచేసి నన్ను బలవంతం చెయ్యకు' అంది. చేసేదిలేక గిరుక్కున తిరిగి వెళ్లిపోయాడు. పార్టీనించి తిరిగి వచ్చేటప్పటికి జానకి బట్టలూ అవీ పెట్టెలో సర్దుతూంది. 'అదేమిటి జానకీ' అన్నాడు రఘు బాధగా. ఈరోజు మొదటినించీ



పట్టాలు తప్పని రైళ్లు

'జానకీ' అని పిలుస్తున్నాడు రఘు. ఆ పిలుపులో తనకి బావ దూరం అయిపోతున్నట్టుగా బాధపడుతోంది జానకి, 'ఏం లేదు బావా ! మావయ్య వుత్తరం రాసేడు చూడు' అని రఘుకి తండ్రిరాసిన ఉత్తరం తీసుకొచ్చి యిచ్చింది. జానకి కోసం, బాబుకోసం తనతల్లి బెంగపెట్టుకుందనీ, వారంరోజుల్నించీ లేవటంలేదనీ, ఒక్కసారిగా ఇన్నాళ్ళు వదిలివుండటం కష్టం కనుక ఒక్కసారి జానకినీ బాబునీ పంపిస్తే మళ్లీ తొందరగా తిరిగి పంపుతాననీ రాసేడు.

ఉత్తరం చదివి ఇచ్చేస్తూ 'అయితే వెళ్లివస్తావా ?' అన్నాడు పొడిగా రఘు.

'మరి వెళ్లకపోతే అత్తయ్యకి తగ్గుతుందా బావా ? అన్నీ మావయ్య రాసేడు కదా ?'

'సరే అయితే బట్టలు సర్దుకో సాయంత్రం ట్రైనుకే పంపిస్తాను' అని బయటికి వెళ్లిపోయాడు.

జంక్షనువరకూ తనూ ప్రయాణంచేసి అక్కడ ఇంకో రైల్లో బాబునీ జానకినీ కూర్చోపెట్టి తను దిగిపోయాడు. తను మళ్లీ వెనక్కి వెళ్లిపోవడానికి రైలు సిద్ధంగా వుంది. కిటికీదగ్గరికి వచ్చి నిలుచున్నాడు రఘు ఇద్దరికీ నోట మాట రావడం లేదు. 'టాటా చెయ్యిపట్టుకుని 'బాబగా ! మళ్లీ తొందరగా వచ్చేస్తావా ?' అంటుంటే రఘు కళ్ళు చెమ్మగిల్లేయి. నాలుగు కళ్లలోంచి నాలుగు కన్నీటిచుక్కలు బాబు చేతిమీద పడ్డాయి. ఇద్దరూ తలలెత్తి ఒకరిముఖాలు ఒకరు చూసుకున్నారు. ఇరవై ఏళ్ళనించీ పెరుగుతూవచ్చిన మమతానుబంధం ఇటువంటి చిన్న కలతలతో తెగిపోతుందా? 'జానీ'!' అన్నాడు డగ్గుత్తికతో.

ఆ పిలుపే చాలు కోటివీణలు పలికినంత మధురంగావుంది జానకికి

'బావా !' పరవశించిపోతూ అంది

'మళ్లీ ఎప్పుడొస్తావు జానీ !' అన్నాడు నెమ్మదిగా.

'తొందరగా వచ్చేస్తా బావా !' జానకి కళ్లు దీపాల వెలుగులో మిలమిలా మెరిసేయి జానకి చేతితో కలిసివున్న బాబు చేతిని ముద్దాడి వదిలేసేడు రఘు. రైలు కదిలింది. 'నేను మళ్లీ వచ్చేటప్పటికి బావ మారతాడు' అనుకుంది ఆ రైల్లో కూచుని జానకి.

'మళ్లీ వచ్చేటప్పటికి జానకి తప్పక తనకనుకూలంగా మారుతుంది' అనుకున్నాడు రఘు ఆ రైల్లో కూచుని. వాళ్లభావాలతో నిమిత్తంలేకుండా రెండు రైళ్లూ పట్టాలు తప్పకుండా ప్రయాణం చేస్తున్నాయి. ●

'సుపుత్రుడు' తార లక్ష్మితో ఇంటర్వ్యూ

'సుపుత్రుడు' చిత్రంలో అక్కినేని ప్రక్కన కథానాయకిగా నటించి, సంచలనం కలిగించి, చక్కని నటిగా ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకొన్న లక్ష్మి—'ఈనాడు ఏ చిత్రంలోనూ కనిపించటం లేదేమిటీ?' అని అనేకమంది అడుగుతున్నారు.

ఇటీవల లక్ష్మి ఏ తెలుగు చిత్రంలోనూ కనిపించక పోవటానికి కారణం—మన నిర్మాతలు ఆమెను చిన్నచూపు చూడటమూ కాదు; ఆమెకు తెలుగు చిత్రాల్లో నటించే తీరిక లేక పోవటమూ కాదు. సుపుత్రుడు నిర్మాణం చివరిదశలో ఉన్నపుడు లక్ష్మి గర్భవతి అయింది. ఆ తర్వాత ఆడపిల్లను ప్రసవించింది. ఆ చిత్రం తర్వాత ఆమె మళ్లీ ఏ చిత్రంలోనూ కనిపించకుండా ఉండే వ్యవధి రావటానికి కారణం యిదే!

గత మూడు నాలుగు నెలలుగా లక్ష్మి మళ్లీ షూటింగుల్లో పాల్గొంటున్నది. ఇప్పుడామె పద్మశ్రీ ప్రొడక్షన్స్ వారు శ్రీ పి. పుల్లయ్య దర్శకత్వంలో నిర్మిస్తున్న రంగుల చిత్రంలో ఒక ముఖ్య భూమిక ధరిస్తున్నది.

* * *

లక్ష్మి—ఒకప్పటి పక్కనినటి శ్రీమతి రుక్మిణి కుమార్తె అన్న విషయం అందరికీ తెలిసినదే! మద్రాసులోనే పుట్టి పెరిగిన లక్ష్మి విద్యాభ్యాసం కాన్వెంట్ స్కూల్స్‌లో జరిగింది విద్యావంతుడయిన యువకుడు, భాస్కర్‌ను ప్రేమించి వివాహం చేసుకున్నదామె.

'మా వారికి యీ మధ్య ప్రమోషన్ వచ్చింది జూనియర్ ఆఫీసర్ నుంచి సీనియర్ ఆఫీసర్ అయ్యారు' అన్నది లక్ష్మి. ఆమెభర్త భాస్కర్ సౌత్ ఇండియా ఇన్స్యూరెన్స్‌లో పని చేస్తున్నారు.

'మా అమ్మాయికి 'శాంతమీరా' అని పేరు పెట్టాం!' అన్నది.

'రెండుపేర్లు కలిపి పెట్టినట్లుగా ఉందేమిటి ఆ పేరు?' అని అన్నపుడు లక్ష్మి నవ్వి 'ఒకటేపేరు అది. మా కుటుంబ స్నేహితురాలు ఒకామె ఉన్నారు. ఆమెపేరు అది! ఆమె అంటే మా యింట్లో అందరికీ ఎంతో యిష్టం. ఆమె యిపుడు అమెరికా వెళ్లిపోయారు. మా స్నేహానికి గుర్తుగా మా అమ్మాయికి ఆమెపేరు పెట్టాం!' అంటూ చెప్పింది.

లక్ష్మికి తమిళ మార్కెట్‌లో నటిగా చక్కని డిమాండ్ ఉన్నది. తమిళ చిత్రాల్లో ఆమె బరువైన పాత్రలు చాలా పోషించి మంచిపేరు సంపాయించు కున్నది. బిడ్డ పుట్టిన తర్వాత లక్ష్మిలో మరింత అందం వచ్చింది.

'తమిళ చిత్రాల్లో అంత చక్కటి పాత్రలు పోషిస్తూ మరి తెలుగులో అలాంటి పాత్రలేవీ ధరించరేం?' అని అడిగాను. అందుకామె సమాధానం చెబుతూ 'కేరెక్టర్లు బాగా చెయ్యగలిగే ఆర్టిస్టులు తెలుగులో చాలా మంది ఉన్నారు తమిళ చిత్రసీమలో అలా చేసే నటీమణులు తక్కువ. అందుకే నాకు తమిళంలో ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి' అన్నది.

'తెలుగు చిత్రాలు చూస్తుంటారా?'

'తరచు చూస్తుంటాను. ఎందుకంటే నేను ఎక్కువగా తమిళ చిత్రాల్లో నటిస్తుంటాను గనుక, ఆ చిత్రాల ధోరణి మాకు తెలుస్తుంది అందుచేత ఆ చిత్రాలకు బదులు, తెలుగు చిత్రాలు చూస్తుంటే ఏదో ఒక చక్కని అనుభూతి కలుగుతుంది. ఒకవిధమైన చక్కని 'రిలీఫ్' ఏర్పడుతుంది!'

ఇపుడు నటిస్తున్న పద్మశ్రీ వారి చిత్రంలోని తన పాత్రను గురించి ముచ్చటిస్తూ 'అల్లరిపిల్ల వేషం. జీవితంలో ప్రతిదాన్నీ తేలికగా తీసుకునే స్వభావం కలిగిన 'గే గర్ల్'. నేను పోషించే వేషాల్లో ఇదొక విభిన్నమయిన పాత్ర!' అన్నది లక్ష్మి 'వైవిధ్యంగల భూమికలూ, పాత్ర పోషణకు అవకాశం ఉండే వేషాలు నాకు యిష్టం'

లక్ష్మి నటించిన తొలి తెలుగు చిత్రం 'బాంధవ్యాలు' అయినా విడుదలయిన మొదటి చిత్రం 'చుట్టరికాలు' ఆ తర్వాత 'ఒకే కుటుంబం'లోను, 'నిండుదంపతులు'లోను ఎన్. టి ఆర్. పక్కన నాయికగా నటించింది. మహాబలుడు చిత్రంలో అతిథి నటిగా పాల్గొన్నది.

'షూటింగ్ లేనపుడు ఏం చేస్తూ ఉంటారు?'

'నిదపోతాను పాపతో ఆడుకుంటాను వంట చేస్తాను. ఫ్యాబ్రిక్ పెయింటింగ్ చేస్తాను. పిక్చర్లు చూస్తాను. ఆ మధ్య మూడు నెలలు ఖాళీ వచ్చినపుడు రోజూ సినిమాలు చూడటమే పని!'

'ఇపుడు మీ అమ్మగారు, మీరు కలిసే ఉంటున్నారా?' అని అడిగిన మరో ప్రశ్నకు లక్ష్మి సమాధానం చెబుతూ 'లేదు. నేను పెళ్లయిం దగ్గర్నుంచి మావారి యింట్లోనే ఉంటున్నాను తీరికగా ఉన్నపుడు మా అమ్మను చూసి వస్తుంటాను. మా అమ్మ కూడా మాయింటికి వచ్చి చూసి వెళ్తూ ఉంటుంది.' అన్నది.


'మీరు నాన్ వెజిటేరియనా?'

'కాదు...ప్యూర్లీ వెజిటేరియన్. సెక్సీ ఎగ్గేరియన్‌ని!' అంటూ నవ్వింది లక్ష్మి. వైవిధ్యం కలిగిన భూమికల్ని పోషించటానికి ఉత్సాహం కనపరిచే లక్ష్మివంటి తారల్ని ప్రోత్సహించటం తెలుగు నిర్మాతల కర్తవ్యం!

—మోహన్ కుమార్



లక్ష్మి



శ్రీ కృష్ణసత్యలో ఒక ద్రుశ్యం.

[illegible]

శ్రీ కృష్ణసత్య

లంకానగర రక్షణ బాధ్యత తీసుకొన్న మహిరావణుడు — సూర్యోదయానికి ముందుగానే రామలక్ష్మణులని తీసుకొచ్చి కాళికి బలియిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ఈ వార్త విన్న ఆంజనేయులు తన తోకను పెంచి, నిద్రిస్తున్న రామలక్ష్మణుల చుట్టూ కోటలా కట్టి కాపలా కాస్తుంటాడు. మహిరావణుడు తన మాయా జాలంతో విభీషణుడి రూపంతో వచ్చి రామలక్ష్మణులను బొమ్మలుగాచేసి తన



శ్రీకృష్ణ—బుర్జెస్ వల్ల విజయలలిత.

[illegible] తెలుసుకుని పాతాళలంకకు బయలుదేరుతాడు. మహిరావణుడిని సంహరింపబోయినా చావడు సరిగదా, అతని రక్తపుబొట్టు నేలను చిందినపుడల్లా మరొక మహిరావణుడు ఉద్భవిస్తుండటం గమనించి ఆంజనేయులు ఆశ్చర్యపోతాడు. నారదుడిద్వారా —మహిరావణుడి జీవరహస్యం అతనికే తెలుసని, అది తెలుసుకోగలది—చంద్రసేన ఒక్కతేనని తెలుసుకుంటాడు ఆంజనేయులు.

శ్రీరామచంద్రునికే తన మనసును, ఆత్మను అర్పణ చేసుకున్న చంద్రసేన—మహిరావణుడి మోహానికిగురై, అతనిచే ఆ పాతాళ లంకలోనే బంధింపబడివున్నది. ఆంజనేయులు ఆమెను కలుసుకొని మహిరావణుడి జీవరహస్యం తెలుసుకోమని కోరుతాడు. అందుకు ప్రతిఫలంగా నీ స్వామిని నా స్వామిగా చేస్తానని వాగ్దానం చెయ్యమంటుంది. ఆమాటలలోని అర్థం తెలుసుకోలేని ఆంజనేయులు వాగ్దానం చేస్తాడు. మహిరావణుడి జీవరహస్యం తెలుసుకుని ఆంజనేయులుకి చెబుతుంది—నాగకన్య చంద్రసేన. ఆ తర్వాత మహిరావణుడు వధింపబడతాడు. అటుపిమ్మట రామలక్ష్మణులను చంద్రసేనవద్దకు తీసుకు వస్తాడు ఆంజనేయులు. తను యిచ్చిన వాగ్దానం నిలబెట్టమని కోరుతాడు.

శ్రీరామచంద్రుడు చంద్రసేనకు—శ్రీ మహావిష్ణు రూపంలో కనిపించి ద్వాపర యుగంలో తను శ్రీకృష్ణావతారము ధరించినపుడు చంద్రసేన సత్యభామగా జన్మించి తనకు యిష్టసఖి అవుతుందని వరమిచ్చాడు. ఆ వరప్రభావమే శ్రీకృష్ణ—సత్యల ప్రణయ స్వరూపం.

ఇందుతోపాటు—శ్రీకృష్ణ తులాభారము, శ్రీకృష్ణ రాయబారము, గీతోపదేశము మున్నగు అంశాలనుకూడా జొప్పించి రసవత్తరంగా రంగులలో నిర్మించిన ఈ 'శ్రీ కృష్ణసత్య' చిత్రాన్ని శ్రీ నందమూరి జయకృష్ణ సమర్పించారు.

నటరత్న యన్. టి. రామారావు, జయలలిత యస్. వి. రంగారావు, కాంతారావు, పద్మనాభం, నాగయ్య, రాజనాల, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, రమణారెడ్డి, అర్జా జనార్దనరావు, దేవిక, బుచ్చెంద్రమణి, యస్. వరలక్ష్మి సంధ్యారాణిమున్నగు

వారు నటించిన ఈ చిత్రానికి శ్రీ కె. వి. రెడ్డి దర్శకత్వం వహించారు. శ్రీ యస్. త్రివిక్రమరావు నిర్మాత. రచన పింగళి, సంగీతం. పెండ్యాల, కళ: గోఖలే, కూర్పు జోషి, ఛాయాగ్రహణం మార్కస్‌బార్ట్లే.

విజయా పిక్చర్స్‌వారి ద్వారా ఈచిత్రం డిసెంబరు 24 న ఆంధ్ర అంతటా విడుదలయి విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నది.

బుల్లెమ్మ-బుల్లోడు

అల్సర్‌వ్యాధితో బాధపడుతున్న తల్లి—ఆపరేషన్ చెయ్యందే బ్రతకదని డాక్టరు ద్వారా తెలుసుకుని కంగారు పడతాడు గోపి. అతనికి వున్నదల్లా ఆ తల్లి – ఒక చెల్లెలూ. ఆస్థిపాస్తులు లేనివాడు. ఆపరేషన్ చెయ్యాలంటే మూడువేలు కావాలి!

తను అంతడబ్బు ఎక్కణ్ణించి తేగలడు? ఆడబ్బు యిస్తేగాని ఆపరేషన్ జరుగదు. తల్లి బ్రతుకదు! మాతృమూర్తిమీద ఉన్న ప్రేమ అతన్ని దొంగతనానికి పురికొల్పుతుంది ఒక ధనవంతులయింట జొరబడి అర్ధరాత్రివేళ యినప్పెట్టె తెరుస్తారు. అందులోంచి డబ్బు చేతిలోకి తీసుకుంటాడు. అతనిలో ఆత్మసంఘర్షణ చెలరేగి—తమ యింటా వంటాలేని ఈ దొంగబుద్ధిని తలచుకుని పశ్చాత్తాప పడుతాడు ఆడబ్బు తిరిగి అక్కడే పెట్టేస్తాడు. చీకట్లోవుండి గోపి చర్యనంతా గమనిస్తున్న ఆ యింటి నిజమైన యజమాని రమణ లైటు వేస్తాడు గోపీలోని నిజాయితీని మెచ్చుకుంటాడు రమణ అతనూ తన పోలికల్లోనే, సరిగ్గా తనలానే ఉండటం చూసి ఆశ్చర్యపోతాడు.

అమ్మకు ఆపరేషన్ చేయించమని రమణ—మూడువేల రూపాయలు గోపీకి ఉదారంగా యిస్తాడు. ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది. తల్లి బ్రతికింది.

ఒకరోజు గోపి—కృతజ్ఞతలు తెలుపటానికి రమణదగ్గరికి వస్తాడు అయినట తను పడుతున్న బాధలు గోపీకి వివరిస్తాడు రమణ.

అడుగడుగునా ఉత్సాహంగా సాగిపోయే ఈ చిత్రంలో గోపీ—రమణలుగా చలం ద్విపాత్రాభినయం చేశారు గోపీ ప్రియురాలు బుడిగిగా విజయలలిత, రమణ ప్రేయసిగా విజయనిర్మల (అతిథిగా) పాల్గొన్నారు. గోపీ తల్లిగా పండరీబాయి, చెల్లెలుగా రోజారమణి నటించారు సత్యనారాయణ, ధూళిపాళ, త్యాగరాజు, బాలకృష్ణ యితర ముఖ్యభూమికలు పోషించారు.

దాశరథి రచన, సత్యం సంగీతం, అంకిరెడ్డి కూర్పు, ఆర్. మధు ఛాయాగ్రహణం, సోమనాథ్ కళ — నిర్వహించిన ఈ చిత్రానికి శ్రీ పెండ్యాల నాగాంజనేయులు దర్శకత్వం వహించారు.

నటుడు శ్రీ చలం సమర్పించిన ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్ అంతటా శ్రీ ఫిలింస్ ద్వారా జనవరి 7 వ తేదీన విడుదలయింది

— మోహన్‌కుమార్



‘సీతి—నిజాయితీ’తో గుమ్మడి, కాంచన.



‘[illegible]’తో నాగేశ్వరరావు, [illegible].

సినిమా

దర్శకుడు అయిన ఛాయాగ్రాహకుడు

మనకున్న మంచి ఛాయాగ్రాహకుల్లో ఎస్. ఎస్. లాల్ ఒకరు. సిపాయి చిన్నయ్య చూస్తే లాల్ ప్రతిభ కనిపిస్తుంది. ఆయన్ని డైరెక్టరు కమ్మన్నారు ప్రముఖ క్యారెక్టరు నటుడు జగ్గయ్య.

సౌభాగ్య కళాచిత్ర ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న 'శభాష్ పాపన్న'కి షహీద్ లాల్ దర్శకుడు. ఎస్. ఎస్. లాల్ పేరిట ఛాయను ఆయనే నిర్వహిస్తున్నారు.

సురపురాని పాత్ర పోషణ

ఏ పాత్ర నయినా సునాయాసంగా, అవలీలగా పోషించగల దిట్ట జగ్గయ్య అని మీకు బాగా తెలుసు. 'శభాష్ పాపన్న'లో ద్విపాత్రాభినయం చేస్తున్నారు. 'పాపన్న'గా జగ్గయ్య నటన సురపురానిదిగా, మరువలేనిదిగా, కలకాలం జ్ఞాపకం వుండేదిగా అమరినట్లు రషస్ చూసిన వాళ్లందరూ ప్రశంసిస్తున్నారు. ఇంతవరకు జగ్గయ్య ధరించిన పాత్రలన్నీ ఒకవైపు; పాపన్న పాత్ర ఒకవైపు.

విభిన్న పాత్రలు

ప్రాచీనకాలపు సత్యవర్తనుడైన వీరుని పాత్ర: వర్తమానకాలపు శ్రీమంతుడైన పికెట్ ఇన్‌స్పెక్టర్ పాత్ర— ఈ రెండింటికి గల వ్యత్యాసాన్ని, వైవిధ్యాన్ని జగ్గయ్య అద్వితీయంగా కనబరిచారట. అడుగడుగునా ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తూ, ఉత్తేజపరుస్తూ, ఆశ్చర్యచకితుల్ని చేస్తూ, మానసోల్లాసాన్ని కలిగించే 'శభాష్ పాపన్న' తెలుగు చిత్రసీమలో నూతన అధ్యాయాన్ని సృష్టిస్తుంది. నేటి నవనాగరిక సమాజం యొక్క సమగ్ర స్వరూపాన్నేకాక సత్యకాలపు సత్సాంప్రదాయాలను గురించి కూడా తెలుసుకో గలుగుతారు చిత్రంలో. ఈ చిత్రానికి ఆరుద్ర రచయిత; కోదండపాణి, సంగీత దర్శకుడు.

రికార్డయిన అయిదు పాటల్లో, రెండు చిత్రీకరించబడ్డాయి. కున్నూరి మేష్టారి దళంవారి ఆసరాతో వల్లం నరసింహారావు ప్రధాన పాత్రధారిగా బుర్రకథ చిత్రీకరణ జరిగింది. ప్రతి చిన్న విషయాన్ని కూడా సునిశిత దృష్టితో పరిశీలించి కళాత్మక విలువకు ఏలోటూ కలగకుండా చూస్తున్నారు సాంకేతిక నిపుణులు. ఎడిటరు: మార్తాండ్; కళ: సూరన్న.

'శభాష్ పాపన్న'లో జగ్గయ్య, నాగయ్య, రాజబాబు, అల్లురామలింగయ్య, రమణారెడ్డి, కె. వి. చలం, జగ్గారావు, శ్రీధర్, విజయనిర్మల, సావిత్రి, విజయభాను, విజయలక్ష్మీకన్నారావు, బేబీపద్మ, సట్టాక్షి, అపర్ణ (కొత్త నటి) ముఖ్య తారాగణం.



'మొనగాడొస్తున్నాడు, జాగ్రత్త'లో జ్యోతిలక్ష్మి.

నీతి—నిజాయితీ

మన దేశంలో మైక్రోస్కోపు ద్వారా వెతికినా ఎక్కడో తప్ప కనిపించని రెండు విలువయిన పదార్థాలే ! 'నీతి—నిజాయితీ'లు. నాగరికత పెరిగేకొద్దీ, ఈ రెండూ మనకు దూరమవుతున్నాయా అనిపిస్తుంది. కొందరయినా నీతిగా, నిజాయితీగా వుండడం వల్లనే భూమి నిలిచివుంది.

నీతివంతుడు, నిజాయితీపరుడు నిస్వార్థ సేవతో దేశానికి, సంఘానికి, వ్యక్తులకు సహాయపడే నిజమైన పౌరుడు అనిపించుకుంటాడు. బూటకపు మాటలు నేర్చినవాడు తాత్కాలిక ఆనందాలకు అధినేత అయినా, చివరికి విధి వలయంలో బందీ అవుతాడు.

'నీతి—నిజాయితీ' చిత్రాన్ని శ్రీ నంది పిక్చర్స్ నిర్మిస్తున్నారు. 'సంస్కార్' (బంగారుపతకం వచ్చిన చిత్రం) చిత్రానికి ఎగ్జిక్యూటివ్ దర్శకుడిగా పనిచేసిన సింగీతం శ్రీనివాసరావు తన అనుభవ సారాన్నంతా 'నీతి—నిజాయితీ'పై వినియోగించి, చక్కటి చిత్రంగా రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి రాజేశ్వరరావు సంగీతాన్ని, కమల్ ఘోష్ ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు.

సినిమా డైరీ

● శశిచిత్ర వారి 'మొనగాడొస్తున్నాడు జాగ్రత్త' జనవరి 13న పూర్ణా ద్వారా విడుదలవుతుంది. కె.వి.ఎస్. కుటుంబరావు దర్శకుడు.

● ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి 'భార్యాబిడ్డలు' జనవరి 14న నవయుగా ద్వారా విడుదల అవుతుంది. తాతినేని రామారావు దర్శకుడు.

● శ్రీకాంత్ ప్రొడక్షన్స్‌వారి 'శభాష్—వదినా' జనవరి 26న విడుదలవుతుంది. ఎం. మల్లికార్జునరావు దర్శకుడు.

● ఉమాశ్రీ వారి 'మానవుడు—దానవుడు' జనవరి 2 నుండి 9 వరకు జరిగింది. ఇక అవుట్‌డోర్ మాత్రమే మిగిలివుంది. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

సౌభాగ్యకళాచిత్ర వారి 'శభాష్ పాపన్న' పన్నెండు రీళ్లు తయారైంది. జగ్గయ్య ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రానికి షహీద్‌లాల్ దర్శకుడు.



అత్తను దిద్దిన కోడలు
బి.యస్. నారాయణ
నిర్మాతలు: పోతిన రాములు, పి. వెంకటస్వామి, జి. కృష్ణమూర్తి
ఆంధ్ర: శ్రీలక్ష్మీనారాయణ పిక్చర్సు రిలీజ్. సీడెడ్: బలరాం పిక్చర్సు. నైజాం: పద్మా పిక్చర్సు.
మైసూర్: M.M. మూవీస్ తూర్పుగోదావరి జిల్లా: విజయశ్రీ పిక్చర్సు

సినివహా

కాంచనతో కొత్త నటుడు

నాయిక కాంచన; నాయకుడిగా సతీష్ అరోరా అనేది కొత్త నటుడు సమర్థవంతంగా నటిస్తున్నాడు. ముఖ్య పాత్రలను గుమ్మడి, నాగభూషణం, కృష్ణంరాజు పోషిస్తున్నారు. కొన్ని చిత్రాలకు కథను, మాటలను వ్రాసిన బి. ఎల్. ఎన్. ఆచార్య ఈ చిత్రంలో అత్యంత ప్రధానమైన భూమికను ధరిస్తున్నారు. అనేక వ్యాపారాల్లో అనుభవం వున్న వ్యక్తులు నిర్మాతలవటంవల్ల చిత్ర వ్యాపారంలో కూడా వారి అనుభవం పనిచేసి, మంచి లాభాలను గడిస్తుంది. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా శంకర రెడ్డి వ్యవహరించే ఈ చిత్రం నవయుగ ద్వారా విడుదలవుతుంది.

అదృష్టం వరించిన నటి

అదృష్టం ఎవర్ని, ఎప్పుడు, ఏ రూపంలో వరిస్తుందో చెప్పలేము. అదృష్టం ఆటాలున వస్తుంది. అది ఒక నటిని వరించింది. ఆమె పేరు లీలారాణి.

ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు నిర్మిస్తున్న రెండవ చిత్రంలో నాగేశ్వరరావుకు చెల్లెలిగా లీలారాణి నటిస్తోంది. చిత్రంలో కనిపించే ప్రధాన పాత్రల్లో లీలారాణిది ఒకటి. ఈ చిత్రంలో ఆమె బాగా నటించి, మెప్పించిందంటే, భవిష్యత్తు పుష్కలంగా వుంటుంది.

ప్రముఖ నవలా రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి విరచితమయిన 'విజేత' కి ఆచార్య ఆత్రేయ కలం ఏనుగంత బలం ఇవ్వడం ఖచితం. స్క్రీన్ ప్లే తయారు చెయ్యడంలో మధుసూదనరావు అందెవేసిన చేయి. ఈ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, సెల్వరాజా ఛాయాగ్రహణాన్ని, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని నిర్వహిస్తున్నారు. సహాయ దర్శకుడు కె. ఎస్. రామిరెడ్డి.

దర్శకుడు ఆదుర్తి సుబ్బారావును గురించి, ఆయన సాధించిన విజయాలను గురించి, ఆయన ప్రతిభను గురించి మీకు బాగా తెలుసు. అట్టి బహుముఖ ప్రజ్ఞావంతుడైన ఆదుర్తి అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ రెండవ చిత్రానికి దర్శకత్వం వహించడంవల్ల, రాబోయే రిజల్టు ఆశాజనకంగా వుంటుందని యిప్పుడే చెప్పవచ్చు.

ఈ చిత్రంలో నాగేశ్వరరావు, గుమ్మడి, పద్మనాభం, రాజబాబు, అల్లు రామలింగయ్య, వాణిశ్రీ, లీలారాణి, సూర్యకాంతం, రమాప్రభ, కై. విజయ, ఎస్వీరంగారావు (గెస్టు) ముఖ్య పాత్రధారులు. అన్నపూర్ణా విడుదల.



'కిల్లాడి బుల్లోడు'లో చంద్రకళ.

వంశోద్ధారకుడు

'పాండవ వనవాసము' లాంటి కళాత్మకమైన చిత్రాన్ని నిర్మించిన ఏ. ఎస్. ఆర్. ఆంజనేయులు మాధవి ఆర్ట్స్ ప్రొడక్షన్స్ పేరిట తయారు చేస్తున్న చిత్రానికి 'వంశోద్ధారకుడు' అని పేరు.

యవ్వనంలో అనాలోచితంగా చేసిన తప్పు పాపమై, జీవితానికి అభిశాపమై, బతుకు భారమైన యువతికి ఆకాశమంత హృదయంతో ఆసరా అయి, మోడువారి పోయిన జీవితంలో నవవసంతాన్ని చిగురింపచేసి తనదికాని గర్భస్థశిశువుకు తండ్రి అయి లోకాపవాదాన్ని కాపాడి తన విశాలహృదయ ఛాయలలో నీడయిచ్చి రక్షించిన మహోన్నతి వ్యక్తి హృద్యమైన గాథను రసవత్తరంగా తెరకెక్కిస్తున్న నిర్మాత ఏ. ఎస్. ఆర్. ఆంజనేయులు కృషిని ప్రేక్షకులు వృథాపోనీరు అనుకుంటూ.

'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రంలో భావగర్భితమైన మాటలను వ్రాసిన ఎస్. ఆర్. నంది 'వంశోద్ధారకుడు' చిత్రానికి



'శభాష్ వదినా'లో కె. ఆర్. విజయ, కృష్ణంరాజు.


తీసి కళంద్వారా జీవం పోసారని తెలుస్తూంది. 'అర్ధరాత్రి' ఫేమ్ పి. సాంబశివరావు దర్శకత్వం నెరపుతున్న యీ చిత్రానికి ఘంటసాల సంగీతాన్ని, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయను, మారన్న కళను, గోపాలరావు కూర్పును, జి. సి. శేఖర్ సహదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. నాయకుడు శోభన్‌బాబు; నాయిక కాంచన. ముఖ్యపాత్రలను ఎస్వీరంగారావు, రావికొండరావు, రావుగోపాలరావు, మాడా, ప్రసన్నరాణి, డాలీ, ఛాయాదేవి పోషిస్తున్నారు. అతిత్వరలో ఈ చిత్రం లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.

* * *

దేశరక్షణకై లక్ష్మీ ఫిలింస్, కంబైన్స్ అన్నపూర్ణా ఫిలింస్, పద్మనాభా ప్రింటింగు వర్క్స్, లక్ష్మీ ఎడ్వర్టైజర్స్, అన్నపూర్ణా ఎడ్వర్టైజర్స్, విజయా టాకీస్, వినోదా పిక్చర్ ప్యాలెస్ సంస్థల్లో పనిచేయు ఉద్యోగపు బృందం తమ దేశభక్తి చిహ్నంగా ఒకరోజు వేతనాన్ని జాతీయ రక్షణనిధికి పంపించారు.



'అమ్మమాట'లో ప్రభాకరరెడ్డి, సావిత్రి



'భార్యాబిడ్డలు'లో నాగేశ్వరరావు, జయలలిత.

చెంగల్పట్టులో మాయానగరం

మద్రాసుకు సమీపాన చెంగల్పట్టు అనే ఊరు వుంది. అక్కడికి రెండుమైళ్ళ దూరంలో ఒక మాయానగరం వెలసింది. ఆ నగరాన్ని చూసి విదేశీ యాత్రికులు 'డిస్నీలాండ్'తో పోల్చారు. చెంగల్పట్టు ప్రజలు ఆ వింత నగరాన్ని చూసి ముక్కు మీద వేలేసుకున్నారు. ఒక లారీ డ్రైవరు దారి తప్పి పోయాడు. అంతకీ అక్కడ హఠాత్తుగా నగరం ఎలా వెలసింది? ఎవరు నిర్మించారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలిగా.

రవిచిత్ర అధినేత వై. వి. రావ్ తమ కలర్ చిత్రం 'మొనగాడొస్తున్నాడు, జాగ్రత్త' కోసం ఒక మాయానగరాన్ని సృష్టించారు. 'సహజత్వం కోసం, ఎంతో ప్రయాసతో కొన్నివేలు ఖర్చుపెట్టి నిర్మించిన మాయానగరం చిత్రంలో ఒక ప్రధాన ఘట్టానికి అవసరం గావడం వల్ల, నిర్మించవలసి వచ్చింది' అన్నారు నిర్మాత వై. వి. రావ్.

రాజసులోచన సరికొత్త నటన

హాలీవుడ్ చిత్రాల స్థాయిలో నిర్మితమైన 'మొనగాడొస్తున్నాడు, జాగ్రత్త' చిత్రం ప్రేక్షకులను మరింతగా రంజింపచేస్తుందనటంలో అతిశయోక్తి లేదు. ఈ చిత్రానికి కె. వి. ఎస్. కుటుంబరావు దర్శకత్వాన్ని, దేవరాజ్ ఛాయను, సత్యం సంగీతాన్ని నిర్వహించారు. నాయకీనాయకులుగా జ్యోతిలక్ష్మి, కృష్ణ నటించారు. ప్రతినాయకుడు సత్యనారాయణ. వ్యాంపుగా రాజసులోచన సరికొత్త నటన్ను ప్రదర్శించిందట, పూర్ణా విడుదల.

వలచి వచ్చిన వనితకి శోభన్ స్వాగతం!

శారద శోభన్ను గాఢంగా ప్రేమించింది. కానీ ఆమె తండ్రి సత్యనారాయణకి శోభన్ పై పగ, ద్వేషం. ఈ పరిస్థితుల్లో శారద ఏం చేస్తుంది, పాపం!

ఇంటినీ, కన్న తండ్రిని ప్రియుని కోసం వదిలి వచ్చింది శారద. ఆమెను చిరునవ్వుతో ఆహ్వానించింది కృష్ణకుమారి. శారదను చూచి శోభన్ ఆశ్చర్యపడ్డాడు. వలచి వచ్చిన వనితకు స్వాగతం చెప్పి ఆదరించడం మగవాని లక్షణం అని శోభన్ కి నచ్చ చెప్పింది కృష్ణకుమారి. పాపం, అక్కమాట కాదనలేక, శారదను యింట్లోకి ఆహ్వానించాడు శోభన్‌బాబు. మానవత్వం వున్న మగవాడు అనిపించుకున్నాడు శోభన్. ఇంతకీ యీ వుదంతం ఎక్కడ జరిగిందో తెలియాలిగా. ఉషశ్రీ వారి 'మానవుడు—దానవుడు' చిత్రంలోనే.

స్త్రీలోని మమతలను, అనురాగాలను ప్రతిబింబించే యీ చిత్రం త్వర

కథను ఉషశ్రీ వ్రాయగా, మోదుకూరి జాన్సన్ మాటలకు కర్తృత్వం వహించారు. అభ్యుదయ భావాలు వున్న నిర్మాత చిన్నప రెడ్డి, అవే ఆశయాలు గొన్న దర్శకుడు పి చంద్రశేఖరరెడ్డి యీ చిత్రం ద్వారా తమ ప్రతిభా ప్రాభవాలను ఋజువు చేసుకుంటారు. ఈ చిత్రానికి అశ్వత్థామ సంగీతాన్ని, సుకదేవ్ ఛాయను, అంకిరెడ్డి కూర్పును, మోహన్‌గాంధి సహకార దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. నవయుగ విడుదల.

నటనని పరీక్షించే వైవిధ్యంకల పాత్రలు

శోభన్ నటన్ను పరీక్షించే పాత్రలు 'మానవుడు-దానవుడు' చిత్రంలో ఆయనకి దొరికాయి. తన శక్తిమేరకు ఆ ఆ పాత్రల వైవిధ్యాన్ని చూపెడుతున్నారట. శోభన్ నటనలో మెచ్యూరిటీ కనిపిస్తూ వుందని పెద్దనటులు చాలా మంది అంటున్నారు.

సినిమా

రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ కలర్ చిత్రం

మన పరిశ్రమకి కొత్త దర్శకులు చాలా మంది వస్తున్నారు. వస్తున్న వాళ్ళందరిలోకి చిన్నవాడు లెనిన్‌బాబు. వయస్సులో చిన్నవాడే అయినా, మేధస్సులో అనుభవజ్ఞుడు అని ఆయనతో పనిచేసే వాళ్ళద్వారా నేను తెలుసుకున్నాను తండ్రికి తోడుగా నిర్మాణ బాధ్యతను గమనిస్తూ, అన్ని శాఖల్లోనూ సముచిత పాండిత్యాన్ని సంపాదించిన లెనిన్‌బాబు మంచి దర్శకుడవడంలో సందేహమేముంటుంది?

'నటసామ్రాట్' నాగేశ్వరరావు నటిస్తున్న చిత్రాన్ని డైరెక్టు చేసే అవకాశం లెనిన్‌బాబుకి రావడం వల్ల, ఆయన ప్రతిభ మున్ముందు దేదీప్యమానంగా వెలుగొందడానికి దారి చూపింది అనే చెప్పాలి. ఈ చిత్రంలో నటించే వాణిశ్రీ, నాగభూషణం, రామక్రిష్ణ, పద్మనాభం, అల్లురామలింగయ్య, సత్యనారాయణ, శాంతకుమారి హేమాహేమీలవడం వల్ల, దర్శకుడు తనకు కావలసిన ఎఫెక్ట్సును సులభంగా రాబట్టుకునే అవకాశం వుంది.

తీసిన ప్రతిచిత్రం ప్రజలకు నచ్చినదిగా వుండి, రవీంద్రా ఆర్ట్‌పిక్చర్స్‌కి బ్యానర్ వేల్యూని తెచ్చిపెట్టింది వచ్చిన యశస్సు అయిదవ చిత్రంతో మరింత పెరుగుతుందనే భావం చిత్రం రషస్ చూసినవాళ్ళు వెలిబుచ్చారు. ఈ చిత్రంలో చలపతిరావు సంగీతం బాగా వుందని, పిసిశెట్టి కలం పదునుగా సాగిందని, వెంకటరత్నం ఛాయాగ్రహణం కనుల విందుగా ఉందని తెలుస్తోంది. తమ్మారెడ్డి కృష్ణమూర్తికి యీ చిత్రం ఆర్థిక విజయాన్ని, పేరు ప్రతిష్ఠలని తెచ్చిపెడుతుంది. యువకుడు లెనిన్‌బాబుకి ప్రజల ఆశీరాద్యం తప్పక లభిస్తుంది. ఈ చిత్రానికి లక్ష్మీఫిలింస్ పంపిణీదారులు.

* • *

రెండువారాల్రకితం సినిమా శీర్షికలో సురేష్ మూవీస్ 'విశాలనేత్రాలు' కథని చిత్రంగా నిర్మించగలరనే వార్త పొరపాటున వ్రాయబడింది. ఈ కథయొక్క హక్కులు మరొక ప్రముఖ దర్శక, నిర్మాత దగ్గర వున్నట్టు తెలుస్తోంది.

–శ్రీనివాస్ ●

మీకు తెలుసా?

క్యారెక్టరు నటుడు గుమ్మడి మొట్టమొదట ధరించినపాత్ర (నాటకాల్లో) దుర్యోధనుడు.

నటి జమున మంచి గాయకి; అంతకన్నా మంచి రచయిత్రి

సినిమా పరిశ్రమలో చాలమందికి శబరిమలై పోవడం అలవాటైంది.

నటి భారతి బెంగుళూరులో 10 వేలు జాతీయ రక్షణనిధికి వసూలు చేసింది.

హీరో శోభన్‌బాబు జాతీయరక్షణనిధికి 3 వేలు యిచ్చారట.

'ప్రేమనగర్' తమిళ చిత్రానికి విన్సెంట్ ఛాయాగ్రాహకుడు.

విధిని నమ్ముతారా....?

జమున

నమ్ముతాను. మనకు అతీతమైన శక్తి ఏదో ఉన్నది. దాన్నే దేవుడు అనీ, కర్మ అనీ, విధి అనీ రకరకాల పేర్లతో పిలవటం జరుగుతున్నది. చేతినిండా డబ్బు ఉంటుంది. ఏదైనా కొనాలని అనిపిస్తుంది. కొనాలనిపించినా కొనలేకపోతాం. మనచేతిలోవున్నా మనకు సాధ్యం కాకపోవటం ఏమిటి?— అదే 'విధి'.



శోభన్ బాబు



మానవకృషికి పరిస్థితుల ప్రభావం తోడవటాన్ని కొంతమంది విధి అంటే నాకు అభ్యంతరంలేదు. కాని, అదృష్టం ఒకటుందని, ఆ అదృష్టమే విధి అని నమ్మకం నాకు లేదు. 'సిన్సియారిటీ ఆఫ్ పర్పస్ ఎకాంప్లిష్డ్ బై ది కోపరేషన్ ఆఫ్ సర్ కమస్టెన్సెస్'—ఇది నా విశ్వాసం.

విజయనిర్మల

నమ్ముతాను. మన చిన్నతనంలోనే రాసిపెట్టి ఉంటుంది. దాని ప్రకారమే మన జీవితాలు ముందుకు సాగుతూవుంటాయని నేను అనుకుంటాను. మంచి అయినా, చెడు అయినా విధి ప్రభావంవల్లనే జరుగుతాయి ... పాకిస్తాన్ నియంతగా వెలిగిన యాహ్యాఖాన్ ఒక్కసారిగా పతనం అవటానికి కారణం ఏమిటి? — 'విధి!'



కాంతారావు



విధిని నమ్ముతాను. మనుషులలోని హెచ్చుతగ్గులకు, మానవ జీవితాలలో మార్పుచేర్పులకు విధే కారణం. మనకు అర్థంకాని అతీతమైన శక్తిని విధి అంటున్నాం. శాస్త్రవేత్తల విజ్ఞానం పరిమితం కావటానికి కారణం విధి! విధి బాగున్నంతవరకే — ప్రకృతితో పోరాడినా, మరేం చేసినా!

పద్మనాభం

నమ్ముతాను. మనంచేసే ప్రతి చర్యా విధిని అనుసరించే జరుగుతున్నదనినేను అనుకుంటాను. ప్రపంచంలోని ప్రతి ప్రాణి మనుగడమీదా విధి ప్రభావం ఉంది. మనకు తెలియని ఒక అపూర్వమైన శక్తితో పుట్టుబడ్డాం కాబట్టి విధి అంటున్నాం. విధిని నమ్ముతున్నాము.



జగ్గయ్య



నమ్ముతాను. విధి విధానంలో మనంపడుతున్నాగాని, ప్రతిదీ మనం విధిమీద వదలిపెట్టకూడదు. విధి రెండు ప్రత్యేకమైన, స్పష్టమైన మార్గాలు కలిగివున్నదని నా భావం. ఒకటి మనం మార్చుకోగలిగినటువంటిది. మరొకటి తప్పించుకోలేనిది. కనుక, మన కృషి చక్కగా కొనసాగినపుడు విధి ప్రభావం మనమీద ఏ కొద్దిగానో మాత్రమే ఉంటుంది.

లక్ష్మి

విధిని నేను ఎక్కువగా నమ్ముతాను. మనం చూస్తూనే వున్నాం. కష్టపడకుండా పైకివచ్చేవాళ్ళు ఎంతోమంది ఈ ఫీల్డులో ఉన్నారు. ఎంత కష్టపడ్డా పైకి రాలేనివాళ్ళూ ఉన్నారు. ఇదంతా ఏమిటి? — విధి! మన జీవితాలు విధికి అటాచ్ అయివున్నాయి. అంచేత మనం విధిని విధిగా నమ్మితీరాలి.



(వచ్చేవారం మరికొందరు)

—మోహన్ కుమార్

పుస్తకాలు

ఎకనామిక్ ఆస్పెక్ట్స్ ఆఫ్ ది ఇండియన్ ప్రెస్

రచన అశోక్ వి దేశాయ్, ప్రచురణ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, సప్రూహౌస్ ఎనెక్స్ బరఖంబారోడ్, న్యూఢిల్లీ—1 వెల రు 4

పత్రికల యాజమాన్యాన్ని వికేంద్రీకరింప జెయ్యాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన తరుణంలో 52 పుటలలో పత్రికలకు సంబంధించిన ఆర్థికాంశాలను సమీక్షించడం జరిగింది పత్రికలు విశేషించి భాషా పత్రికలు లాభాలను సంపాదించుతున్నవా? ఉత్పత్తి ఖర్చులు ఎంత పెరిగినవి? నిర్వహణ ఖర్చులు ఏదావాషిల్లో పెరిగినవి అమ్మకం యే పద్ధతిలో ఎంత పెరిగింది? వాణిజ్య ప్రకటనల వల్ల వచ్చే ఆదాయం యే నిష్పత్తిలో పెరిగింది! యీ అంశాలను సమగ్రంగా చర్చించి, కొన్ని కొత్త ఉపాయాలను రూపొందించడానికి ఈ సమీక్ష ప్రాతిపదిక పత్రంగా ఉపయోగపడుతుంది

'ఆఫ్ ది ఎలెవెన్ ఎస్టాబ్లిష్‌మెంట్ గ్రూప్స్, ఫోర్ ఆర్ ఇన్ టామిల్, టు ఇన్ మలయాళమ్, వన్ ఈచ్ ఇన్ తెలుగు అండ్ హిందీ అండ్ త్రీ ఇన్ ఇంగ్లీష్(31)'అని ఈ సంకలన కర్త అభిప్రాయపడుతున్నారు పత్రికల రిజిస్ట్రార్ ప్రకటించే వివరాలు ఈ సంకలనంలోని అభిప్రాయాలకు ప్రాతిపదికలు అయితే మరి ప్రభుత్వం సేకరించి ప్రకటించే అభిప్రాయాలు ఎంతవరకూ అధికారికమయినవి? ఎంతవరకూ నమ్మదగినవి?

పోతే మధ్య తరగతి పాఠకుల అభిరుచులను గురించి కొన్ని అభిప్రాయాలున్నవి ఈ సమీక్షలో వాటిని గురించి కూడా చాలా చర్చించవచ్చు

ఏమయినా, పత్రికల ఆర్థికాంశాలను చర్చించిన మొదటి సంకలన నివేదిక ఇదే ఈ యత్నం ప్రశంసనీయమయినదే మామూలు పాఠకుల కంటె పత్రికల యాజమానులకూ, ఈ పరిశ్రమకు సంబంధించిన అధికారులకూ ఎక్కువగా ఉపయోగపడే నివేదిక ఇది కేవలం తెలుగు పత్రికల ఆర్థికశాలను గురించిన నివేదిక కూడా వెలువడితే ఎంత బాగుంటుంది అటువంటి పత్రికా రచయిత లెవరయినా ప్రారంభిస్తారా?

—వి ఎస్ అవధాని ●

సర్వజాతివారినీ...

(15వ పేజీ తరువాయి)

ఈక్విటీ (నటీనటుల సంఘం) లో ఈ ప్రస్తావన తెచ్చి—బ్రిటిష్ చిత్రాలని దక్షిణాఫ్రికా టెలివిజన్‌ల మీద ప్రసారం చెయ్యకుండా నిషేధించే ప్రయత్నం చేస్తానని ఆమె చెప్పింది


క్లియోకి నృత్యమంటే ఇష్టం గుర్రపు స్వారీ చేస్తుంది వంట చేస్తుంది కుట్టుపని చూసుకుంటుంది భాషలు నేర్చుకోవడమంటే ఆమెకి సరదా చాలా ప్రదేశాలు తిరిగింది

ఇంకా పెళ్ళి చేసుకోలేదు ఆ ప్రయత్నంలో కూడా లేదు అమ్మగారితోపాటే లండన్‌లో వుంటున్నది ఆమె బెడ్‌రూం బొమ్మల్తో—ఒక బొమ్మల కొలువులా—బొమ్మరిల్లులా వుంటుంది.

ఆమెకి చాలామంది అభిమానులున్నారు స్వంతంగానే వాటికి జవాబు వ్రాస్తుంది అందుకు వారంలో ఒకరోజు కేటాయిస్తుంది

'అభిమానులకి నేను చాలా రుణపడి వున్నాను ఏ ఒక్కరూ తిడుతూ రాయరు ఎంతో అభిమానంతో ఆదరంతో రాస్తూ వుంటారు' అన్నదామె, అభిమానులే తన సర్వస్వమూ అన్నట్టుగా

మునోసాక జెంబె —(పో. వ. ఫి) ●



సూత్రధారి రిపర్టరీ హైదరాబాదువారు 18—12—71 మద్రాసు కళైవానర్ అరంగల్‌లో 'శ్రీ కృష్ణ తులాభారం' నాటక ప్రదర్శనం ఏర్పాటు చేశారు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి, తమిళనాడు సంగీత నాటక సంఘ అధ్యక్షులు శ్రీ గోకుల కృష్ణన్, సత్యభామ పాత్రధారిణి శ్రీమతి రంగపుష్పను గౌరవిస్తున్నప్పటి దృశ్యం.


శ్రీకృష్ణ తులాభారం నాటక ప్రదర్శనం

మద్రాసులోని శిల్డన్స్ థియేటరులో డిసెంబరు 18వ తేదీసాయంత్రం సూత్రధారి రిపర్టరీవారు 'శ్రీ కృష్ణతులాభారం' నాటకం రసవత్తరంగా ప్రదర్శించారు సంప్రదాయ సిద్ధమయిన ఈ నాటకంలో ఎక్కువ పద్యాలు, పాటలు వున్నాయి ప్రఖ్యాత రంగస్థల, సినీనటుడు కె రఘురామయ్య శ్రీకృష్ణుని పాత్రను, రంగపుష్ప సత్యభామ పాత్రను చక్కగా పోషించారు ఇతర పాత్రలలో రామకృష్ణశాస్త్రి (నారదుడు), శేషుకుమారి (రుక్మిణి), కరుణకుమారి (నళిని) అబ్బూరిసుబ్బారావు (వసంతకుడు) వున్నారు, శనగవరపు శ్రీ రామమూర్తి బృందం ఈ ప్రదర్శనకు సంగీతం సమకూర్చారు


కార్యక్రమానికి తమిళనాడు మురికిపేటల నిర్మూలన సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీ రామఅరంగనల్ అధ్యక్షత వహించి రిపర్టరీ సవనీర్‌ను ఆవిష్కరించారు నటీనటులకు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోకులకృష్ణన్ పూలమాలలు వేసి సత్కరించారు. ప్రసిద్ధ నాట్యాచార్యులు శ్రీ రామయ్యపిళ్ళై ప్రసంగించారు (ఒ వి)

Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3
Chief Editor: S. Sambhu Prasad.

ఎదగటానికి
టానిక్ నివ్వండి



ఆరోగ్యానికి
పోషక ఆహార
మివ్వండి



షార్కొఫెర్రాల్ నివ్వండి

అందులో రెండూ ఉన్నాయి ! విటమిన్లు, ఖనిజములు మరియు మాల్ట్‌ల పటిష్ఠమైన మిశ్రమం



షార్కొ_ఫెర్రాల్ టానిక్ మరియు పోషక ఆహారం కావటంచేత ఎదగటానికి మరియు ఆరోగ్యానికి చాలా శ్రేష్ఠమైనది. ప్రతి స్పూను షార్కొ_ఫెర్రాల్, ఏ ఇతర టానిక్ లేక పోషక ఆహారానికన్నా కూడా ఎక్కువగా విటమిన్స్ ఎ, డి మరియు అత్యావశ్యకమైన బి కాంప్లెక్స్ పదార్థములను ఇస్తుంది. ముఖ్యమైన_ఐరన్ మరియు కాల్షియమ్‌ల వంటి ఖనిజములను కూడా సమకూర్చుతుంది. 40 సంవత్సరాలుగా డాక్టర్లు షార్కొ_ఫెర్రాల్‌ను సిఫారసు చేయటంలో ఆశ్చర్యం లేదు. జలుబులు మరియు సూక్ష్మజీవులద్వారా సాధారణంగా సక్రమించే అస్వస్థతల నుండి కూడా కాపాడుతుంది.

1 కె జి. మరియు 450 గ్రాముల జార్‌లలో లభిస్తున్నది.

షార్కొ_ఫెర్రాల్
భారతదేశపు అత్యంత నమ్మకమైన అధికంగా అమ్ముడయ్యే మాల్ట్ కల్గిన టానిక్ !

Alembic

అలెంబిక్ కెమికల్ వర్క్స్ కొ. లి.
నాణ్యమైన మందులకు నమ్మకమైన పేరు.

everest/206/ACW TL

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

